ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

31-3-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 60 పేజీలు: 10+4 వెల: 8.00

జూనియర్ కాలేజీలకు నేటినుంచి వేసవి సెలవులు 3లో

కాలేజీ విద్యార్థికి రూ. 46 కోట్ల పన్ను నోటీసు 5లో


భుజంగరావు


తిరుపతన్న

భుజంగరావు, తిరుపతన్నపై

## సస్పెన్షన్ వేటు

### ఫోన్‌ట్యాపింగ్ కేసు విచారణ ముమ్మరం

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిందితులుగా తేలి అరెస్టయిన భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ భుజంగరావు, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ వింగ్ అదనపు డిసిపి తిరుపతన్నలపై వేటు పడింది. ఈ కేసులో వీరిద్దరు అరెస్టయి చంచల్‌గూడ జైలులో నింది తులుగా వుండడం తెలిసిందే. వీరిద్దరిని ప్రస్తుతం పశ్చిమ మండల పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తుండడం విదితమే. నిబంధనల ప్రకారం ప్రభుత్వ అధికారులు అరెస్టయి 24 గంటల పాటు జైల్లోవుంటే వారిని సస్పెండ్ చేయాల్సి వుంది. భుజంగరావు, తిరుపతన్నలు అరె >>2

# కొరత రానివ్వొద్దు



### విద్యుత్, మంచినీటి సరఫరాలో కోతలు వద్దు
### కరెంటు పోయిందనే ఫిర్యాదు వినిపించ కూడదు
### వేసవికి ప్రత్యేక ప్రణాళిక తయారుచేయండి
### అధికారులకు సిఎం రేవంత్ అత్యవసర ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి30:** రాష్ట్రంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, తాగునీటికి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. ఎండాకాలం కావటంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరిగిందని,అందుకు సరిపడే విద్యుత్‌ను అందించేందుకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. డిమాండ్‌కు సరిపడేంత విద్యుత్ అందుబాటులో ఉందని, కరెంట్ పోయిందనే ఫిర్యాదురాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. శనివారం మధ్యాహ్నం సచివాలయంలో విద్యుత్ శాఖ, వేసవిలో తాగునీటి అవసరాలపై సంబంధిత అధికారులతో సిఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ఎక్కడైనా సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించాలని సూచించారు. రోజురోజుకు ఎండలు మండుతుండటం విద్యుత్ డిమాండ్ పెరుగుతుండటంతో రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విద్యుత్ లభ్యత,తక్షణ అవసరాలపై ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చారు. గత ఏడాది కంటే రాష్ట్రంలో ఈ ఏడాది అత్యధికంగా విద్యుత్‌ను సరఫరా చేయటం కొత్త రికార్డును నమోదు చేసిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మార్చిలో డిమాండ్ గణనీయంగా పెరిగిందని,పీక్ డిమాండ్ ఉన్నప్పటికీ కోత లేకుండా విద్యుత్‌ను అందించటంలో డిస్కంలు సమర్థవంతమైన పాత్ర పోషించాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. డిప్యూటీ సిఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కని అభినందించారు. గత ఏడాదితో పోలిస్తే డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా గణనీయంగా పెరిగిందన్నారు. రాష్ట్రంలో సగటున 9712 మెగావాట్ల విద్యుత్ లోడ్ ఉంటుంది. గత రెండు వారాలుగా 14,000 మెగావాట్ల నుంచి 15,000 మెగావాట్ల పీక్ డిమాండ్ ఉంటోందని తెలిపారు. ఏప్రిల్ నెల రెండో వారం వరకు ఇంచుమించుగా >>2


మాజీ ప్రధాని పివి నరసింహారావుకు భారతరత్న పురస్కారాన్ని శనివారం న్యూఢిల్లీలో ఆయన కుమారుడు ప్రభాకర్‌రావుకు అందజేస్తున్న రాష్ట్రపతి ముర్ము

## పివికి 'భారతరత్న' ప్రదానం

### పురస్కారం స్వీకరించిన పివి తనయుడు ప్రభాకరరావు

### చరణ్‌సింగ్, కర్పూరి ఠాకూర్, స్వామినాథన్ తరఫున అవార్డు అందుకొన్న కుటుంబీకులు , నేడు అద్వానీకి ప్రదానం

**న్యూఢిల్లీ,మార్చి 30:** మాజీ ప్రధాని పివి నరసింహారావును కేంద్ర ప్రభుత్వం భారతరత్నతో సత్కరించిన సంగతి తెలిసిందే.ఆ అవార్డు నేడు కుటుంబ సభ్యులు స్వీకరించారు.దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' ప్రధానోత్సవం శనివారం నిర్వహిం >>2

# కాంగ్రెస్‌కు కార్యకర్తలే బలం

### • పదేళ్లు మోడీ, కెసిఆర్ అంతా మోసమే.. • రాహుల్ జోడో యాత్ర పేద ప్రజల కోసమే • హుజూర్‌నగర్ మట్టపల్లి ఎన్నికల సభలో దీపాదాస్ మున్షీ, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, తుమ్మల


శనివారం మట్టపల్లిలో జరిగిన బహిరంగ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

**హుజుర్‌నగర్ మార్చి 30 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని ఇక్కడ పార్టీ పటిష్టతకు కార్యకర్తలే కారణమని ఎఐసిసి రాష్ట్ర ఇన్‌చార్జీ దీపా దాస్ మున్షి పేర్కొన్నారు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని సూర్యాపేట జిల్లా హుజుర్‌నగర్ నియోజకవర్గంలోని మట్టపల్లిలో శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె ప్రసంగించారు.
పదేళ్ల కార్యకర్తల కష్టమే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. దేశంలో పదేళ్ల మోడి, రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో ప్రజలను అన్ని విధాల మోసం చేశారన్నారు. దేశంలో పేదలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీయేనని, పేద ప్రజలకు అండగా నిలబడేందుకే రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్ జోడో యాత్రను చేపట్టారని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు అందరు చేయిచేయి కలిపి కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యకర్తల రక్తం, చెమట, త్యాగాలతోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. కెసిఆర్ చేసిన మోసాలు, పాపాలతోనే రాష్ట్రంలో కరువు వచ్చిందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గెలుపు దేశంలోనే చరిత్ర సృష్టిస్తుందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మెదట హెలికాప్టర్‌లో ముగ్గురు మంత్రులు, దీప్ దాస్ మున్షితో కలిసి మట్టపల్లికి చేరుకున్నారు. సభకు ముందు మట్టపల్లి లక్ష్మి నర్సింహస్వామి దేవాలయంలో పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సభాస్థలికి 1.40 నిమిషాలకు చేరుకున్నారు. సుమారు రెండు గంటలు ఆలస్యమైనప్పటికి 7 నియోజకవర్గాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు ఓపికతో తమ ప్రియతమ నాయకుల కోసం ఎదురుచూశారు. పెద్ద >>2


శనివారం మేయర్ విజయలక్ష్మిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాంగ్రెస్ ఇన్‌ఛార్జి దీపాదాస్. చిత్రంలో సిఎం రేవంత్ తదితరులు.

## 'చేయి' కలిపిన మేయర్ విజయలక్ష్మి

### దీపాదాస్, సిఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

### మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కూడా..

**హైదరాబాద్,మార్చి 30,ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్‌లోకి భారత రాష్ట్రసమితి పార్టీ నుంచి నాయకులు వరుసబెట్టి వచ్చి చేరడం నానాటికి పెరిగిపోతున్నది,. బిఆర్ఎస్ పార్టీ అధినేత కుటుంబం ఇన్నాళ్లు నియంతలుగా వ్యవహరించడంతో మిన్నకుండిన వారంత స్వేచ్ఛవాయువులు పీల్చుకోవడానికి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. >>2

పార్టీ మారుతున్నానంటే బిఆర్ఎస్‌కు భయమెందుకో?: కడియం 3లో

## రేపటినుంచి వడగాడ్పులు

### మరింత పెరగనున్న ఉష్ణోగ్రతలు, 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో ప్రస్తుతం 40 డిగ్రీల నుండి 43 డిగ్రీల వరకూ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 1 నుండి తెలంగాణలో మరింత ఉష్ణోగ్రతలు పెరుగుతాయని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రంలో వడగాల్పుల హెచ్చరికలు జారీ చేసింది. ఏప్రిల్ 1, 2 తేదీల్లో పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను కూడా విడుదల చేసింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట్, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. కాగా గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నమోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే ఆదిలాబాద్‌లో కనిష్టంగా 26.5 డిగ్రీలు, గరిష్టంగా 41 డిగ్రీలు, భద్రాచలంలో 25.5 డిగ్రీల నుండి 39 డిగ్రీలు, హకీంపేట్‌లో 23.5 డిగ్రీల నుండి 38.8 డిగ్రీలు, దుండిగల్‌లో 24.3 డిడ్రీల నుండి 39.8 డిగ్రీలు, హన్మకొండలో 23 డిగ్రీల నుండి 37.5 డిగ్రీలు, హైదరాబాద్‌లో 26.2 డిగ్రీల నుండి 40.2 డిగ్రీలు, ఖమ్మంలో 24.8 డిగ్రీల నుండి 39.6 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 27.3 డిగ్రీల నుండి 40.5 డిగ్రీలు, మెదక్‌లో 23.3 డిగ్రీల నుండి 39.6 డిగ్రీలు, నల్లగొండలో 24.2 డిగ్రీల నుండి 39.8 డిగ్రీలు, నిజామాబాద్‌లో 27.4 డిగ్రీల నుండి 40.4 డిగ్రీలు ఉష్ణగ్రతలు రికార్డయ్యాయి.

# పేలుతున్న మాటల తూటాలు

## మంత్రి పదవి ఇస్తే పార్టీ మారతానన్న మహేశ్వర్ రెడ్డి

### నేను కాంగ్రెస్‌లో పుట్టా, కాంగ్రెస్‌లోనే పోతా!: మంత్రి కోమటి రెడ్డి

**హైదరాబాద్,మార్చి30,ప్రభాతవార్త:** కాంగ్రెస్‌లో పుట్టిన...కాంగ్రెస్ జెండాతోనే పోతా. కొమటిరెడ్డి అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే కొమటిరెడ్డి అని ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఒక పత్రికా ప్రకటనలో ఖరాఖండిగా చెప్పారు. బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నాడని తెలంగాణ రాజకీయాలలో ఆయన ఒక జోకర్ అని వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. నేను చెప్పని మాటలన్ని చెప్పినట్లు అబద్ధాలు చెప్పి నాపై తప్పుడు ఆరోపణలు చేయడం ఆయనకే చెల్లుతుందని ఎకసెక్కాలు చేశారు. మొన్నటిదాక అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీలో చేరుతా అన్నా సహాయం చేయమని నన్ను అడిగిన బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఇవ్వాల నాపై కామెంట్ చేస్తున్నాడని వెంకట్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్‌లకు వస్తే మంత్రి పదవి ఇప్పించాలే అన్నా అనికూడా ఆయన అడిగిండు మాకే సరిపడ >>7

## కోమటి రెడ్డి షిండే పాత్రకు సిద్ధం

### బిజెపి గేట్లు తెరిస్తే కాంగ్రెస్ సర్కార్ కుప్పకూలిపోతుంది: మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 30 ప్రభాతవార్త:** తమ ఎమ్మెల్యేలను ఒక్కరిని ముట్టుకున్న 48గంటల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని బిజెపి శాసనసభ పక్షనేత ఏలేటీ మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బిజెపి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో టచ్‌ల ఉన్నారంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని, అసలు మీ తమ్ముడు రాజగోపాల్‌రెడ్డి మీతో టచ్‌లో ఉన్నారో లేదో తెలుసుకోవాలని ప్రశ్నించారు. బిజెపి 48గంటల్లో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవ్వడం ఖాయమన్నారు. కోమటిరెడ్డితో పాటు ఐదుగురుమంత్రులు బిజెపిఅధిష్టానంతో టచ్‌లోఉన్నారని తెలిపారు. >>7



## కెసిఆర్ నేటి నుంచి ప్రజా 'క్షేత్రం'లోకి

### ఎండిన పంటల పరిశీలన

### సూర్యాపేట, జనగాం, నల్లగొండ జిల్లాల టూర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి30:** రాష్ట్రంలో సాగునీటి కొరత కారణంగా ఎండిపోయిన పంటలను పరిశీలించేందుకు బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మరోసారి ప్రజాక్షేత్రంలోకి వెళ్తున్నారు. పంట నష్టంపై రైతులతో చర్చించే వారికి ధైర్యం చెప్పనున్నారు. ఈ మేరకు ఆదివారం నుంచి కెసిఆర్ జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు. జిల్లాల టూర్‌లో భాగంగా కెసిఆర్ జనగాం, సూర్యపేట, నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు కెసిఆర్ జిల్లాల పర్యటన షెడ్యూల్‌ను శనివారం బిఆర్ఎస్ పార్టీ విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం ఉదయం 8-30 గంటలకు ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్ నుంచి బయలుదేరనున్న కెసిఆర్... 10-30 గంటలకు జనగాం జిల్లాలోని ధరావత్ తండాకు చేరుకుని అక్కడి పంట పొలాలను పరిశీలించనున్నారు. అనంతరం 11-30 గంటలకు తుంగతుర్తి, అర్వపల్లి, సూర్యపేట >>2

## భూత, పిశాచి తిట్లు 'క్రూరత్వం' కాదు..

### భార్యాభర్తల కేసులో పాట్నా హైకోర్టు తీర్పు

**పాట్నా, మార్చి 30:** భార్యాభర్తలమధ్య తరచూ తలెత్తే చిన్నపాటి వివాదాల్లో ఒకరినొకరు భూతం,పిశాచి అని తిట్టుకోవడం క్రూరత్వంతో సమానం కాదని పాట్నా హైకోర్టు స్పష్టం చేసింది. భర్తనుంచి విడాకులు తీసుకున్న మహిళ చేసిన ఫిర్యాదుపై కిందికోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో ఆమెభర్త సవాల్‌చేయగా పాట్నా హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. బీహార్‌లోని నవాడాకు చెందిన ఓ మహిళకు జార్ఖండ్‌లోని బొకారోకు చెందిన నరేశ్‌గుప్తా అనే వ్యక్తితో 1993లో పెళ్లిజరిగింది. అయితే వారి సంసారం మొదటినుంచి గొడవలు, వేధింపులతోనే సాగింది. దీనితో తనను అదనపు కట్నం తీసుకురావాలని తనభర్త నరేశ్‌గుప్తా మామ సహదేవ్ గుప్తాలు వేధిస్తున్నారని, పెళ్లయిన ఏడాదికే 1994లో వారిద్దరిపై ఈ మహిళ కేసుపెట్టింది. అదనపు కట్నం కింద కారుకొనివ్వాలని భర్త, మామ తనను చిత్రహింసలు పెడుతున్నారని ఆమె ఆరోపించింది. ఈకేసు స్థానిక కోర్టుకువెళ్లగా నరేశ్‌గుప్తా, సహదేవ్‌గుప్తాల కోరికమేరకు ఆకేసును నలందకు బదలీచేసారు. మహిళ పిటిషన్‌పై విచారణ >>2

## కెటిఆర్ పై క్రిమినల్ కేసు



### హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు బంజారా హిల్స్ పిఎస్‌కు బదలీ

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాత వార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిరాధారితమైన ఆరోపణలు చేసినందుకు మాజీమంత్రి,బిఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు కెటిఆర్‌పై క్రిమినల్ కేసు నమోదయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలువురు బిల్డర్ల వద్దా, కాంట్రాక్టర్ల వద్దా సుమారు రూ.2500 కోట్లు వసూలు చేసి కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నేతలకి పంచారని కెటిఆర్ ఆరోపించారు. ఈ ఆరోపణలపై సవాల్ చేస్తూ కెటిఆర్‌పై కాంగ్రెస్ నేత బత్తిన శ్రీనివాసరావు హనుమకొండ పిఎస్‌లో ఫిరియాదు చేశారు. కెటిఆర్ ఆరోపించిన దానిపై ఎటువంటి ఆధారాలూ లేవనీ, అవి తప్పుడు ఆరోపణలనీ, ఇటువంటి ఎత్తుగడలతో ముఖ్యమంత్రి ప్రతిష్టకు భంగం >>2



శనివారం భారతరత్న పురస్కార గ్రహీతలతో రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తదితరులు

# పివికి 'భారతరత్న' ప్రదానం

>> చారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ్ము వీటిని ప్రదానం చేశారు. దివంగత మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావు తరఫున ఆయన కుమారుడు ప్రభాకర్ రావు ఈ పురస్కారాన్ని స్వీకరించాడు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జై శంకర్, కిషన్ రెడ్డి, బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే తదితరులు హాజరయ్యారు. పలు రంగాల్లో దేశానికి సేవలందించిన ఐదుగురు ప్రముఖులకు ఈ ఏడాది మూడు విడతల్లో 'భారతరత్న' ప్రకటించిన సంగతి తెలిసిందే. బీహార్ మాజీ మంత్రి కర్పూరీ ఠాకూర్, బిజెపి అగ్రనేత ఎల్.కే.అద్వానీ, మాజీ ప్రధానులు పివి నరసింహారావు, చౌదరీ చరణ్ సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌ను ఈ అత్యున్నత పురస్కారంతో గౌరవించారు. ఇందులో నలుగురుకి మరణాంతరం ఈ అవార్డు లభించగా.. నేడు వారి కుటుంబ సభ్యులకు పురస్కారాన్ని ప్రదానం చేశారు. కర్పూరి ఠాకూర్ తరఫున ఆయన కుమారుడు రామ్‌నాథ్, చౌదరీ చరణ్ సింగ్ తరఫున ఆయన మనవడు జయంత్ సింగ్, స్వామినాథన్ తరఫున అవార్డును కుమార్తె నిత్యారావు స్వీకరించారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ్ము, ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం అద్వానీ ఇంటికెళ్లి 'భారతరత్న' ప్రదానం చేయనున్నారు.

# సస్పెన్షన్ వేటు

>> స్టయి వారం రోజులు దాటడం, దీనిపై భూపాలపల్లి జిల్లా ఎస్‌పి నుంచి, హైదరాబాద్ సిటీ పోలీసు ఉన్నతాధికారుల నుంచి అందిన నివేదిక ఆధారంగా ఇద్దరిని సస్పెండ్ చేస్తూ డిజిపి రవి గుప్తా శనివారం నాడు ఆదేశాలు జారీ చేశారు. కాగా ఈ కేసులో ఇప్పటికే రాజన్న సిరిసిల్లా డిఎస్‌పిగా పనిచేసిన దుగ్యాల ప్రణీత్‌రావు అలియాస్ ప్రణీత్‌కుమార్ సస్పెండ్ అవడం తెలిసిందే. ఫోన్ ట్యా పింగ్ ఉదంతం వెలుగు చూడగానే ఈ స్కాం జరిగేనాటికి ఎస్‌ఐబిలో డిఎస్‌పిగా వున్న ప్రణీత్‌రావును సస్పెండ్ చేశారు. దీని తరువాత ప్రణీత్‌రావును అరెస్టు చేశారు. ఇతన్ని విచారించగా వెలుగు చూసిన సమాచారం ఆధారంగా అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలను అరెస్టు చేశారు. వీరిద్దరిపై తాజాగా వేటు పడింది.

**మరో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, సిబ్బందిని విచారిస్తున్న పోలీసులు**

రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్‌ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పశ్చిమ మండల పోలీసుల విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో పోలీసు కస్టడీలో వున్న అదనపు ఎస్పిలు భుజంగరావు, తిరుపతన్నలను వరుసగా రెండవ రోజు కూడా పోలీసులు విచారించారు. ఈ ఇద్దరు అధికారులను బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో ఆరు గంటలకు పైగా విచారించిన పోలీసులు ఎస్‌ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసులో వీరికి వున్న సంబంధం, టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావుతో వున్న సంబంధాల గురించి విచారణాధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. రాధాకిషన్ రావును శుక్రవారం నాడు రిమాండుకు తరలించడం తెలిసిందే. ఆయన రిమాండు రిపోర్టులో పోలీసులు సంచలన విషయాలను వెల్లడించడం విదితమే. టాస్క్‌ఫోర్స్‌కు బాస్‌గా వున్న సమయంలో రాధాకిషన్ రావు ఒక ప్రధాన పార్టీకి అనుకూలంగా ఏకంగా పోలీసు వాహనాలలోనే డబ్బులను పంపిణీ చేసినట్లు రిమాండు రిపోర్టులో వుంది. రాధాకిషన్ రావు అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు, ఈ క్రమంలో ఆయన తన సిబ్బందిని సైతం ఇందులో భాగస్వాములను చేసినట్లు రిమాండు రిపోర్టులో వుంది. ఈ నేపథ్యంలోనే రాధాకిషన్ రావుతో భుజంగరావు, తిరుపతన్నలకు వున్న సాన్నిహిత్యంపై ఇద్దరు అధికారులను పోలీసులు రెండవ రోజు కస్టడీలో విచారించారు. కాగా పోలీసు కస్టడీలో వున్న భుజంగరావు, తిరుపతన్నలు పోలీసుల ప్రశ్నలకు నేరుగానే సమాధానాలు ఇచ్చారని తెలిసింది. తాము కేవలం అప్పట్లో తమకు బాస్‌గా వున్న ఎస్‌ఐబి ఐజి ప్రభాకర్‌రావు ఆదేశాలను మాత్రమే పాటించామని ఇందులో తమ పాత్ర పరిమితంగానే వుండేదని వారు వెల్లడించారని సమాచారం. ఫోన్ ట్యాపింగ్ బృందంలో రాధాకిషన్ రావు పాత్ర కూడా పరిమితంగానే వుండేదని ఇద్దరు అధికారులు వెల్లడించారని తెలిసింది. కాగా భుజంగరావు, తిరుపతన్నలను మరో మూడు రోజుల పాటు కస్టడీ విచారణ చేయాల్సి వుంది. వీరి విచారణ మంగళ వారం ముగియనుంది. మరోవైపు ఈ కేసులో మరింత సమాచారం కోసం గతంలో ఎస్‌ఐబి, టాస్క్‌ఫోర్స్ విభాగాల్లో పనిచేసిన ఇద్దరు ఇన్‌స్పెక్టర్లతో పాటు మరో నలు గురు సిబ్బందిని పోలీసులు శనివారం నాడు విచారణకు పిలిపించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎస్‌ఐబి అధికారుల పాత్ర రూఢీ అవగా దీని ఆధారంగా దాడులు నిర్వహించి పెద్ద ఎత్తున నగదును జప్తు చేయడంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులది కీలకపాత్రగా తేలడం గమనార్హం. ఇదే సమయంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు అప్పట్లో ఒక ప్రధాన పార్టీ అభ్యర్థులకు పోలీసు వాహనాలలో డబ్బులు తరలించినట్లు తేలడంతో ఆ సమయంలో ఈ విభాగంలో కీలకంగా వ్యవహరించిన వారిని పోలీసులు విచారిం చసాగారు. ఈ కేసులో శుక్రవారం నాడు ఓ విశ్రాంత ఐజితో పాటు మరో డిసిపిని సుధీర్ఘంగా విచారించి వారి నుంచి ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన సమాచారాన్ని రాబట్టారు. ఇందులో డిసిపిని అరెస్టు చేస్తారని వార్తలు వచ్చినా ఆయనను పంపించి వేశారు. ఈ కేసులో మరో రెండు రోజుల్లో మరికొందరిని అరెస్టు చేసే అవకాశాలు వున్నాయని తెలుస్తోంది.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:30/03/24

DAY - SINGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 156258
2nd Prize Rs.7000/- 59066
3rd Prize Rs.3500/-
02842 16410 21148 27278 41938
62750 78657 83841 85197 96175
4th Prize Rs.200/-
0536 1612 2588 3230 4422 5283 5416
5829 6922 8980
5th Prize Rs.100/-
2323 3069 3541 4593 5587 6502 6748
8334 8573 9207
6th Prize Rs.50/-
0114 1274 3454 4355 6187 7646 9368
0185 1543 3572 4553 6200 7664 9390
0200 1686 3706 4692 6259 7789 9604
0270 1984 3726 4822 6330 7833 9707
0278 2011 3761 4850 6478 7836 9741
0295 2013 3903 5127 6497 7957 9756
0335 2034 4071 5298 6567 8081 9765
0414 2393 4072 5303 6582 8404 9881
0589 2412 4090 5355 6750 8575 9916
0616 2420 4107 5663 6917 8613 9998
0682 2495 4127 5731 6985 8796
0803 2624 4246 5770 6988 8805
0822 2740 4261 6005 7129 8806
1092 2811 4270 6104 7376 8990
1269 2911 4303 6125 7587 9336

DAY - KUIL SERIES Dr No:232
1st Prize Rs.100000/- 356820
2nd Prize Rs.7000/- 79728
3rd Prize Rs.3500/-
03185 06935 07418 08867 50619
56590 65420 79093 79798 93661
4th Prize Rs.200/-
0233 1278 2698 3568 3859 5196 5467
6387 7092 7324
5th Prize Rs.100/-
0032 1841 2051 2096 3620 5397 7135
7775 8779 9429
6th Prize Rs.50/-
0037 1575 2934 4675 5985 7376 8801
0062 1630 3173 4830 6294 7454 9143
0113 1667 3204 4840 6405 7468 9174
0219 1671 3486 4921 6484 7785 9240
0412 1678 3786 5015 6488 7870 9242
0573 1805 3984 5061 6506 7958 9304
0667 1870 4146 5223 6900 8040 9547
0798 2173 4224 5328 6905 8076 9660
0935 2255 4247 5330 6906 8200 9775
0993 2269 4273 5455 6996 8263 9865
1012 2407 4283 5556 7165 8459
1065 2415 4385 5593 7176 8535
1134 2439 4396 5641 7181 8562
1228 2814 4461 5784 7193 8616
1318 2904 4593 5956 7287 8790

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:30/03/24

DAY - ROSA SERIES Dr No:232
1st Prize Rs.100000/- 549796
2nd Prize Rs.7000/- 09006
3rd Prize Rs.3500/-
03543 04710 06596 41788 48105
59927 61730 78722 81868 82544
4th Prize Rs.200/-
2148 2923 3323 3681 3758 5700 5736
7330 8151 9533
5th Prize Rs.100/-
1118 1913 2388 2504 3431 5297 6065
8195 8524 9488
6th Prize Rs.50/-
0067 1460 3609 4311 5664 7081 9359
0167 1490 3648 4322 5707 7268 9756
0173 1609 3735 4427 5837 7641 9789
0299 1762 3745 4428 5862 7735 9862
0437 2054 3787 4528 5984 7943 9901
0461 2309 3851 4533 6208 7955 9925
0473 2353 3869 4576 6250 8057 9979
0525 2536 3942 4664 6270 8356 9982
0673 2780 3962 4734 6539 8652 9994
0676 2908 3996 4997 6738 8811 9996
0747 3094 4006 5074 6746 9137
0772 3254 4016 5121 6790 9196
1072 3385 4026 5280 6979 9243
1336 3469 4094 5436 7005 9251
1340 3495 4161 5456 7067 9347

DAY - DEAR SERIES Dr No:232
1st Prize Rs.100000/- 336320
2nd Prize Rs.7000/- 26481
3rd Prize Rs.3500/-
21737 21764 32823 38363 45979
65100 68892 79379 84282 91856
4th Prize Rs.200/-
2115 3629 5034 5484 6056 6599 7208
7872 8694 8705
5th Prize Rs.100/-
0708 1227 2135 4867 6437 7200 8221
8979 9007 9074
6th Prize Rs.50/-
0105 2166 3247 4693 6117 7704 8992
0147 2204 3254 4998 6224 7706 9079
0298 2307 3401 5090 6491 7707 9165
0403 2399 3422 5181 6545 7744 9235
0567 2641 3582 5289 6552 7795 9330
0661 2709 3658 5519 6596 7830 9479
0827 2903 3902 5558 6754 8011 9595
0869 2953 3922 5604 6837 8069 9598
1134 3017 3932 5668 7055 8117 9855
1297 3025 3958 5682 7249 8227 9952
1494 3026 3990 5820 7271 8323
1612 3087 4040 5900 7313 8613
1665 3130 4224 5954 7360 8863
1878 3163 4504 6005 7409 8896
1903 3241 4648 6096 7453 8937

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:30/03/24

DAY - THANGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 425709
2nd Prize Rs.7000/- 08994
3rd Prize Rs.3500/-
01353 07704 24791 27327 38828
40554 53026 60160 64876 69746
4th Prize Rs.200/-
1020 3378 4729 5954 6230 7109 8213
8344 8538 9956
5th Prize Rs.100/-
1693 2550 2762 3071 4434 4519 6006
6757 6878 8278
6th Prize Rs.50/-
0013 0869 2694 3832 5390 7094 8746
0047 0930 2806 3892 5431 7163 9249
0099 1055 2933 4138 5689 7355 9558
0266 1066 3034 4209 5850 7465 9573
0274 1280 3157 4259 5856 7626 9589
0306 1478 3337 4369 5963 7685 9614
0353 1697 3440 4709 5965 7922 9624
0374 1988 3520 4854 5967 8097 9677
0392 2004 3532 4906 6003 8144 9718
0401 2112 3548 4965 6095 8216 9880
0501 2238 3647 5159 6235 8282
0663 2247 3657 5164 6353 8322
0679 2480 3782 5331 6477 8387
0783 2572 3791 5344 6537 8542
0790 2661 3797 5358 6778 8589

DAY - VAIRAM SERIES Dr No:91
1st Prize Rs.50000/- 237715
2nd Prize Rs.7000/- 67440
3rd Prize Rs.3500/-
06709 09647 12476 36619 62009
69146 92432 95777 97786 97792
4th Prize Rs.200/-
2570 4152 4184 4656 7310 8063 8216
9596 9627 9855
5th Prize Rs.100/-
3592 4096 4501 5310 6234 6609 6686
6884 8089 8557
6th Prize Rs.50/-
0022 1277 2411 4513 6184 7393 9363
0092 1331 2448 4582 6255 7707 9444
0141 1343 2501 4600 6381 7778 9489
0150 1410 2620 4642 6386 8254 9522
0461 1566 2630 4667 6532 8268 9570
0650 1585 2714 4674 6630 8325 9583
0666 1608 2761 4700 6669 8455 9600
0741 1614 2977 4832 6725 8595 9645
0821 1751 3165 4923 6947 8756 9761
0852 1817 3331 5141 6956 8909 9880
0900 1876 3886 5738 7064 8917
0965 2100 3984 5776 7134 8926
1140 2222 4332 5896 7194 9178
1165 2235 4347 5899 7250 9188
1251 2392 4354 6106 7268 9236

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:30/03/24

DAY - NALLANERAM SERIES Dr No:232
1st Prize Rs.50000/- 534194
2nd Prize Rs.7000/- 37748
3rd Prize Rs.3500/-
13993 22633 39387 51465 66158
71615 82175 84848 85847 86463
4th Prize Rs.200/-
1943 2266 4052 4374 4843 6071 6169
7228 8041 8504
5th Prize Rs.100/-
0633 1827 3873 5572 6019 6944 8279
8987 9370 9725
6th Prize Rs.50/-
0029 1576 3381 4591 5774 7883 9315
0117 2305 3407 4599 6029 7948 9363
0166 2591 3421 4806 6213 7988 9445
0183 2695 3517 4812 6268 8101 9491
0246 2715 3522 4842 6432 8185 9509
0271 2805 3530 4876 6485 8284 9517
0294 2807 3647 5017 6517 8397 9555
0335 2980 3786 5056 6731 8495 9620
0836 3044 3859 5335 6825 8551 9636
0863 3157 3897 5363 6993 8583 9889
1061 3206 4076 5449 7040 8625
1102 3282 4193 5570 7055 8630
1103 3340 4217 5608 7553 8764
1250 3346 4297 5631 7815 8921
1569 3375 4323 5635 7830 9231

DAY - MANI SERIES Dr No:91
1st Prize Rs.50000/- 948438
2nd Prize Rs.7000/- 45693
3rd Prize Rs.3500/-
06578 08951 14684 22309 35555
50189 58529 72987 78611 84172
4th Prize Rs.200/-
0926 1240 1571 1736 3101 3466 5109
5270 7947 8971
5th Prize Rs.100/-
1682 1842 2382 5452 5505 5847 7663
8261 8584 8743
6th Prize Rs.50/-
0037 1888 2911 4040 6218 7544 8833
0055 1988 3026 4069 6401 7546 8851
0172 1993 3033 4157 6430 7589 9089
0251 2004 3197 4202 6439 7648 9244
0500 2035 3398 4545 6452 7751 9400
0638 2214 3503 4974 6461 7815 9438
0834 2293 3517 5216 6518 8028 9473
0984 2326 3653 5458 6693 8084 9522
1235 2348 3704 5530 6832 8102 9573
1336 2361 3719 5566 7115 8141 9729
1428 2489 3742 5953 7236 8234
1478 2570 3852 5961 7308 8372
1622 2697 3917 6134 7343 8537
1648 2808 3929 6175 7346 8641
1758 2878 3937 6212 7464 8676

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:30/03/24

DAY - KUMARAN SERIES Dr No:232
1st Prize Rs.50000/- 945505
2nd Prize Rs.7000/- 66238
3rd Prize Rs.3500/-
02235 05176 29076 32335 39913
51287 65051 66041 77000 78775
4th Prize Rs.200/-
0549 1274 1846 3790 7112 7372 8048
8391 9030 9102
5th Prize Rs.100/-
0732 1230 2869 3281 4173 6778 7615
8624 8996 9965
6th Prize Rs.50/-
0000 1622 3713 5496 6684 7944 9326
0540 1707 3721 5558 6740 8219 9408
0683 1760 3866 5570 6793 8375 9529
0699 1796 3922 5587 7156 8483 9594
0795 1943 3950 5805 7167 8546 9595
0857 1965 4160 5918 7317 8619 9704
0909 2102 4232 5922 7340 8671 9905
0977 2323 4238 5987 7366 8716 9929
0992 2559 4319 6068 7374 8760 9971
1345 2633 4320 6114 7475 8803 9996
1372 2729 4615 6202 7542 8928
1396 2984 4669 6235 7577 9001
1445 3073 5073 6258 7724 9026
1472 3270 5086 6310 7730 9079
1565 3429 5092 6314 7789 9106

DAY - VISHNU SERIES Dr No:232
1st Prize Rs.50000/- 743302
2nd Prize Rs.7000/- 84867
3rd Prize Rs.3500/-
03490 06403 27691 43120 47238
51625 54182 55011 97443 99242
4th Prize Rs.200/-
1155 2094 3155 4544 5352 5836 7093
7293 7876 8680
5th Prize Rs.100/-
1613 2956 3126 3437 4316 5217 6296
9025 9718 9901
6th Prize Rs.50/-
0075 1573 2787 4273 5503 7404 8884
0103 1585 2793 4311 5727 7551 8920
0226 1661 2860 4341 5939 7638 8949
0329 1845 2912 4382 6074 7673 9342
0334 1916 3098 4564 6192 7723 9677
0349 2038 3223 4735 6218 7729 9692
0497 2148 3290 4745 6299 7852 9820
0516 2212 3303 4782 6405 7961 9867
1169 2214 3400 4798 6659 8033 9899
1170 2244 3560 4853 6811 8096 9999
1177 2427 3744 5014 6882 8114
1204 2545 3798 5061 6912 8123
1313 2557 4141 5242 7011 8346
1410 2569 4198 5266 7380 8478
1518 2695 4239 5282 7393 8648

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:30/03/24

SWARNALAXMI SERIES Dr No:232
1st Prize Rs.50000/- 262132
2nd Prize Rs.7000/- 73361
3rd Prize Rs.3500/-
16720 27706 38663 49393 51387
62967 73876 84232 84920 95138
4th Prize Rs.200/-
1504 2589 2806 3837 4435 6241 7173
7308 8591 9284
5th Prize Rs.100/-
1935 2696 4040 4414 4621 6913 8747
9085 9901 9992
6th Prize Rs.50/-
0052 1536 3008 4729 6351 7654 9211
0254 1840 3057 4839 6653 7709 9240
0281 2032 3085 5051 6714 7894 9283
0367 2054 3286 5074 6725 7973 9406
0389 2078 3461 5085 6958 8200 9614
0645 2079 3473 5221 7005 8217 9666
0738 2206 3591 5261 7026 8254 9793
0823 2257 3711 5282 7074 8489 9883
0828 2288 3748 5376 7178 8610 9914
0937 2292 3785 5454 7315 8742 9917
1000 2343 3874 5529 7376 8746
1017 2404 4066 5916 7385 8753
1099 2446 4075 5956 7399 8856
1115 2721 4246 6150 7491 8890
1241 2748 4391 6341 7549 9069

DAY - LION SERIES Dr No:91
1st Prize Rs.50000/- 237105
2nd Prize Rs.7000/- 59823
3rd Prize Rs.3500/-
15823 26961 37891 48406 48714
59416 61265 72171 83788 94852
4th Prize Rs.200/-
0187 1611 2069 3684 3966 4568 5561
6335 9106 9492
5th Prize Rs.100/-
0330 3220 3633 4437 5296 6188 6320
8676 9270 9847
6th Prize Rs.50/-
0030 1288 2852 4326 5604 7251 8861
0042 1470 2886 4356 5708 7294 8935
0161 1530 3070 4754 5762 7423 9146
0195 1597 3267 4901 5887 7559 9243
0253 1620 3411 4912 6036 7597 9394
0362 1651 3557 5144 6047 7913 9411
0587 1755 3617 5145 6343 7926 9500
0724 1849 3700 5151 6491 8006 9872
0784 2180 3863 5236 6509 8154 9940
0926 2242 3881 5259 6607 8291 9996
0945 2380 3928 5320 6624 8323
0971 2557 3986 5342 6892 8393
1138 2592 4183 5430 6928 8468
1179 2694 4277 5491 7150 8592
1200 2739 4297 5512 7219 8850

# ప్రజా 'క్షేత్రం'లోకి

>> రూరల్ మండలాల్లో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో భోజనం... అనంతరం 3 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నారు. ప్రెస్ కాన్ఫరెన్స్ అనంతరం సాయంత్రం 4-30 గంటలకు నల్లగొండ జిల్లాలోని నిడమనూరులో పంటను పరిశీలించి రైతులతో మాట్లాడనున్నారు.

నిడమనూరు నుండి తిరిగి సాయంత్రం 6 గంటలకు ఎర్రవెల్లి ఫామ్ హౌజ్‌కు రిటర్న్ కానున్నారు. కెసిఆర్ జిల్లాల పర్యటన నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల నేతలు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేశారు. చాలా రోజుల తర్వాత గులాబీ బాస్ ప్రజల్లోకి వస్తుండటంతో కెసిఆర్ జిల్లాల పర్యటనపై ఉత్కంఠ నెలకొంది.

# కార్యకర్తలే బలం

>> ఎత్తున తరలి వచ్చిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మీడియా, విఐపిలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు. దూర ప్రాంతం నుంచి వచ్చిన కార్యకర్తలకు సైతం ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ అందరికి అనేక వసతి గృహాలలో భోజన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. సభలో మంత్రులు, మాజి మంత్రులు, శాసనసభ్యులు ప్రసంగించారు.

కేంద్రంలోని మోడి పాలనపై, రాష్ట్రంలోని కెసిఆర్ పాలనపై నిప్పులు చెరిగారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో బిఆర్‌ఎస్ మనుగడ ఉండదని నాయకులు పేర్కొన్నారు. అసాంతం పార్టీ నాయకులు, కార్యకర్తలలో ఉత్సాహం నింపేవిధంగా చేసిన ప్రసంగాలు కార్యకర్తల్లో జోష్ నింపాయి. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతు అభ్యర్థి మెజార్టీ విషయంలో హుజుర్‌నగర్, నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎవరికి ఎక్కువ మెజార్టీ వస్తుందో చూస్తామన్నారు. మెజార్టీ విషయంలో తనకు ఉత్తమ్‌కే పోటి అని చెప్పటంతో వేదిక మీద ఉన్న మంత్రులందరు నవ్వుకోగా, కార్యకర్తల నుంచి పెద్ద ఎత్తున కేరింతలు చప్పట్లు వచ్చాయి. సభా ప్రాంగణంలో మండుటెండకు ఇబ్బంది పడ కుండా అందరికి ఎప్పటికప్పుడు తాగునీటిని వలంటీర్ల సహాయంతో అందించారు.

మొత్తానికి పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి మొట్టమొదటి సన్నాహక సమావేశం సక్సెస్ కావటంతో కాంగ్రెస్ పార్టీ నాయకల్లో, కార్తకర్తల్లో కొత్త జోష్ నింపిందనే విధంగా సభ సాగింది.

# 'క్రూరత్వం' కాదు..

>> జరిపిన నలందకోర్టు 2008లో తండ్రికుమారులు ఇద్దరికీ ఏడాది పాటు కఠిన కారా గారశిక్ష విధిస్తూతీర్పునిచ్చింది. ఆకోర్టు తీర్పును సవాల్‌చేస్తూవారిద్దరు అదనపు సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. దాన్ని మళ్లీ సవాల్ చేస్తూ పాట్నా హైకోర్టుకు వెళ్లారు ఆలోగానే నరేశ్‌గుప్తా ఆతనిభార్యకు జార్ఖండ్ హైకోర్టు విడాకులు మంజూరుచేసింది. ఇకమహిళపై నరేశ్ గుప్తా, సహదేవ్‌గుప్తా దాఖలుచేసిన పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ పాట్నాహైకోర్టులో మహిళతరపున న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ కాలంలోకూడా భార్యను అత్తింటి వారు భూతం, పిశాచి అంటూ తిట్టారని అది క్రూరత్వం కిందికే వస్తుందని లాయర్ వాదించారు. మహిళతరపు న్యాయవాది వాదనను పాట్నా హైకోర్టు తప్పుపట్టింది. భార్యాభర్తలు తిట్టుకో వడంలో భాగంగాభూతం పిశాచిఅనడం క్రూర త్వంకిందికిరాదని, జస్టిస్ బిబేక్‌చౌదరి స్పష్టంచేసారు. వైవాహిక జీవితంలో ఒకరినొకరు దూషించుకున్న సంద ర్భాలు చాలాఉంటాయని అలాంటివన్నీ క్రూరత్వం కిందకు రావని న్యాయమూర్తి పేర్కొన్నారు.



శనివారం జమ్ములో ఎంపి అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి ఊరేగింపుగా వెళ్తున్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

# కొరత రానివ్వొద్దు

>> ఇదే స్థాయిలో డిమాండ్ ఉంటుందని విద్యుత్ అధికారులు అంచనా వేశారని పేర్కొన్నారు. వేసవి అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేసే కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా పంటలు ఎండి పోకుండా పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని చెప్పారు.

గత ఏడాది(2023) జనవరి నుంచి మార్చి వరకు సగటున రోజుకు 239.19 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా అయిందని తెలిపారు. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలల్లో రోజుకు సగటున 251.59 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా జరిగిందని పేర్కొన్నారు. గత ఏడాది మార్చి 14న 297.89 మిలియన్ యూనిట్లు సరఫరా అత్యధిక రికార్డు కాగా, ఈ ఏడాది 308.54 మిలియన్ యూనిట్లతో కొత్త రికార్డు నమోదైందని ప్రకటించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ సరఫరా మెరుగుపడిందని వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏప్రిల్, మే, జూన్ వరకు స్థానికంగా ఉన్న నీటి వనరులను ఉపయోగించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బోర్‌వెల్స్, బావులన్నింటినీ తాగునీటి అవసరాలకు వాడుకోవాలని, సమీపంలో ఉన్న నీటి వనరులన్నింటినీ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకుండా జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రనాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. సమస్య ఉన్న చోట తక్షణ పరిష్కారాలను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ఒక సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని ఆదేశించారు. వేసవి కోసం ప్రత్యేకంగా గ్రామాల వారీగా డ్రింకింగ్ వాటర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని చెప్పారు. అవసరాన్ని బట్టి రాష్ట్ర స్థాయి నుంచి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని సూచించారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలలో తాగునీటి కొరతను అధిగమించేందుకు వాటర్ ట్యాంకులు అందు బాటులో ఉండేలా చూడాలన్నారు.

# నేడు సిఎం రేవంత్ ఢిల్లీకి

## మిగిలిన నలుగురు ఎంపి అభ్యర్థులపై తుది నిర్ణయం

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి30:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారంనాడు ఢిల్లీకి వెళ్లనున్నారు. ఆదివారం సాయంత్రం ఢిల్లీలో జరిగే కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు వీరిద్దరితో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, సిఇసి సభ్యుడు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎఐసిసి ఇన్‌చార్జ్ కార్యదర్శి రోహిత్ చౌదరిలు వెళ్తున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలలో ఇప్పటికే 13 నియోజకవర్గాకు అభ్యర్థుల ప్రకటన పూర్తి కాగా. మిగిలిన 4 పార్లమెంట్ స్థానాల అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం తీసుకునేందుకు స్క్రీనింగ్ కమిటీ రెండు రోజుల పాటు హైదరాబాద్‌లో సమావేశమై కసరత్తు చేసింది. ఆదివారం జరిగే సిఇసి సమావేశానికి స్క్రీనింగ్ కమిటీ నివేదికతో పాటు సునీల్ కనుగోలు నిర్వహించిన సర్వే నివేదికలు కూడా నివేదిస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈనెల 27న ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నేతృత్వంలో సమావేశమైన కాంగ్రెస్ సీఈసీ రాష్ట్రంలో నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఖమ్మం, కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ స్థానాలపై చిక్కుముడి పడినట్లు తెలుస్తోంది.

# మేయర్ విజయలక్ష్మి

>> జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి ఇదే బాటలో నడిచి శనివారం కాంగ్రెస్‌లో చేరినారు. గాంధీభవన్‌లో దీపాదాస్ మున్షి ఆమెకు కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ చేరిక కార్యక్రమంలో రోహిత్‌చౌదరీ, వర్కింగ్‌ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడన మంత్రి కొండాసురేఖ, డిసిసి అధ్యక్షుడు రోహిన్‌రెడ్డిలు పాల్గొన్నారు. దీనికి ముందు జిహెచ్‌ఎంసి మేయర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన పార్టీలో చేరడానికి అనుమతి ఇవ్వడంతో ఆమె చకచకా గాంధీభవన్ వచ్చారు. మరోవైపు మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కూడా బిఆర్‌ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి దీపాదాస్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

## వారం - వర్జ్యం

**తేది: 31-03-2024, ఆదివారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం,**
**శిశిర ఋతువు, బహుళ పక్షం**
షష్ఠి రా 9:32 , జ్యేష్ఠ రా 10:56,
వ,తె 03:51 -5:31,
దు:సా 04:46 - 05:35,
శుభసమయం ఉ.7:00-8:00,
రాహుకాలం - సా . 04:30-6:00 వరకు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 114

## మరో నలుగురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 114 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా నలుగురు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,34,136కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,99,792 మంది కోలుకోగా 797 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,547కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,044కి చేరగా, 80,27,241మంది వరకు కోలుకున్నారు. 1,48,590 మంది ప్రాణాలు కోల్పోయారు.

## వార్తాఫలం

**మేషం:** ఇతరుల నుండి సహాయం అందుకుంటారు. ముఖ్య విషయాలు గ్రహిస్తారు.

**వృషభ:** ధన, వస్తు లాభాలు అందుతాయి. కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**మిథునం:** సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. ధన లాభం.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. నూతన వస్తు, వస్త్ర కొనుగోలు చేస్తారు.

**సింహం:** ముఖ్యమైన వ్యవహారాల్లో ఎదురైనా ఆటంకాలు తొలగుతాయి. ధన లాభం.

**కన్య:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**తుల :** ఋణవత్తిడుల నుండి బయటపడతారు. స్వల్ప ధనలాభం పొందుతారు.

**వృశ్చికం:** క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. ఆరోగ్యం మందగిస్తుంది.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన విరోధాలు తొలగుతాయి. కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు.

**మకరం :** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం:** నూతన మిత్రుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. ధన లాభం.

**మీనం :** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. నూతన మిత్రుల పరిచయాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో౦, హైదరాబాద్

# కెటిఆర్ పై క్రిమినల్ కేసు

>> కలిగించే వ్యాఖ్యలు చేశారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు హనుమకొండ పోలీసులు కెటిఆర్‌పై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఆయన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంటున్నందువల్ల, అనంతరం కేసును అక్కడకు బదిలీ చేశారు. ఇందులో భాగంగా బంజారాహిల్స్ పోలీసులు ఇండియన్ పీనల్ కోడ్‌లో 504, 505(2) సెక్షన్ల కింద కెటిఆర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవలె మద్యం కేసులో ఎమ్మెల్సీ కవిత అరెస్టవ్వడంతో పాటూ, మరో బిఆర్‌ఎస్ నాయకుడు, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్‌పై అదే బంజారా హిల్స్ పిఎస్‌లో భూకబ్జా కేసు నమోదయిన విష్యం తెలిసిందే. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 14లో ఒక భూమిని కబ్జా చేసేందుకు సంతోష్ కుమార్ ప్రయత్నించారనీ, అందులో భాగంగా నకిలీ పత్రాలు సృష్టించారనీ నవయుగ కంపెనీ ప్రతినిధి చింతా మాధవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాని రాజకీయ దురుద్దేశంతోనూ, దుష్ప్రయోజనాలకొరకు మాత్రమే తనపై కేసు పెట్టారనీ సంతోష్ కుమార్ అన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా లేని న్యాయవివాదం ఉన్నట్టుండి ఎందుకు పుట్టుకురావాలంటూ ప్రశ్నించారు. ఎవరైనా ఫోర్జరీ చేసినా, కబ్జాకి పాల్పడినా ముందస్తు లీగల్ నోటీస్ ఇచ్చి ప్రశ్నించి వివరణ కోరతారనీ, ఇవి జరక్కుండా పోలీస్ స్టేషన్‌లో ఫోర్జరీ కేసు ఎలా నమోదు చేశారంటూ పోలీసులని అడిగారు. 2016లో తాను బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 14లో ఉన్న ఆభూమిని దాని ఓనరు శ్యామసుందర్ పుల్జాల్ వద్దే తాను కొన్నాననీ, తాను ఎటువంటి నకిలీ పత్రాలూ సృష్టించలేదనీ, ఈ లావాదేవీలో ఫోర్జరీ అనే మాటకు తావే లేదనీ స్పష్టం చేశారు. దీనిని ఎదుర్కోవడానికి తాను న్యాయపరంగా సిద్ధంగా ఉన్నట్లు సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ఎన్నికల వేళ ఇటువంటి సమయంలో ప్లేటు ఫిరాయించి ఇతర పార్టీల్లోకి బీఆర్‌ఎస్ నేతలు వలస పోవడం, మద్యం కేసులో కవిత అరెస్టవ్వడంతో పాటుగా కేసీఆర్‌పై క్రిమినల్ కేసులు వల్ల గులాబీ పార్టీ ప్రముఖ నేతలు సందిగ్ధంలో పడినట్లు తెలుస్తోంది.

# వాయనాడు బిజెపి అభ్యర్థిపై 242 కేసులు

## ఎర్నాకుళం బిజెపి అభ్యర్థిపైనా 211 కేసులున్నట్లు వెల్లడి



**తిరువనంతపురం, మార్చి 30:** వాయనాడులో ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీపై పోటీచేస్తున్న ఎన్డీయే అభ్యర్థి కేరళ బిజెపి చీఫ్ కె.సురేంద్రన్‌పై ఏకంగా 242 కేసులు నమోదయ్యాయి. చట్టపరంగా దాఖలు చేయాల్సిరావడంతో తనపై ఉన్న క్రిమినల్‌కేసుల వివరాలను మొత్తం మూడుపేజీల్లో సురేంద్రన్ వివరించారు. అలాగే ఎర్నాకుళం నియోజకవర్గంలో పోటీచేస్తున్న బిజెపి అభ్యర్థి కెఎస్ రాధాకృష్ణన్‌కూడా తనపై 211 క్రిమినల్‌కేసులున్నట్లుప్రకటించారు. కేసుల్లో అత్యధిక భాగం శబరిమల నిరసనలే ఉన్నాయి. 2018లో శబరిమలైలో ప్రవేశాలకు సంబంధించి తలెత్తిన వివాదాల్లో చేసిన నిరసనల సందర్భంగానే ఈకేసులునమోదుచేసారు. పార్టీ నాయకులు నిరసన, సమ్మెలకు పిలుపు ఇస్తేచాలు వారిపై కేసులునమోదుచేసారని పార్టీ ప్రధాన కార్యదర్శి జార్జి కురియన్ తెలిపారు. అభ్యర్థులు తమపై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలను కూడా తెలియజేయాలన్న చట్టం నిబంధనలమేరకు వీటిని అఫిడవిట్‌రూపంలో ఎన్నికల అధికారికి అందచేయాల్సి ఉంటుందని వివరించారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్ రాధాకృష్ణన్, సురేంద్రన్‌లపై నమోదయిన కేసుల వివరాలను ట్వీట్‌చేసారు. పార్టీ అలప్పూజ అభ్యర్థి శోభా సురేంద్రన్, వాటాకారా అభ్యర్థి ప్రఫుల్‌కృష్ణపై ఉన్న వివరాలను కూడా వివరించారు. ఇదిమాకు ఇక్కడ ప్రతినిత్యం పోరాటమే సాగుతున్నదని, అయితే పోరాడేందుకు వెనుకాడబోమని అన్నారు. మొత్తంకేసుల్లో 237 కేసులు శబరిమల నిరసనలేనని, మరో ఐదు కేసులు కేరళలో జరిగిన వివిధ ఆందోళనలకు సంబంధించినవని బిజెపి రాష్ట్ర నాయకుడు కురియన్ వివరించారు. 2018లోఒ కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టు ఉత్తర్వులనుఅమలుచేసేందుకుగాను మహిళలను శబరిమల దేవాలయంలోనికి ప్రవేశం కల్పించేందుకు చేపట్టిన కార్యాచరణను బిజెపి తీవ్రంగా వ్యతిరేకించింది. ఈనిరసనలకు సంబంధించినకేసులే అత్యధికంగా ఉన్నాయి. కేరళలో నామినేషన్ల దాఖలుకు ఏప్రిల్ 4వ తేదీ తుదిగడువుగా ఉంది. పరిశీలన ఏప్రిల్ ఐదో తేదీ జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ ఏప్రిల్ 8వతేదీ ఉంటుందని ఎన్నికల సంఘం తెలిపింది. ఇప్పటివరకూ ఎన్నికల అధికారులకు 18 నామినేషన్లు అందాయి. వామపక్ష అభ్యర్థి ఎం ముకేష్ కొల్లంనుంచి దాఖలుచేస్తే కాసర్‌గడ్‌నుంచి బిజెపి అభ్యర్థి దాఖలుచేసారు. అశ్విని ఎంఎల్ ఇక్కడినుంచి నామినేషన్ దాఖలుచేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# సిఎం ఇంటిముందు కాంగ్రెస్ నేత ఆత్మహత్యాయత్నం



ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న వ్యక్తిపై నీళ్లు చల్లుతున్న పోలీసులు

**హైదరాబాద్, మార్చి 30,ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటివద్ద శనివారం ఓ వ్యక్తి ఆత్మహత్యా యత్నానికి పాల్పడటం కలకలం రేపింది. భూపాలపల్లికి చెందిన కాంగ్రెస్ నేత కృష్ణసాగర్ జూబ్లీహిల్స్‌లోని రేవంత్‌నివాసం వద్దకు చేరుకుని ఒంటిపై డీజిల్ పోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ఈనేపథ్యంలో పోలీసులు అతన్ని పట్టుకుని ఒంటిపై నీటిని చల్లి స్టేషన్‌కు తీసుకెళ్లారు. కాంగ్రెస్‌పార్టీలో కొత్తగా వచ్చిన వారందరికీ ప్రధాన్యం ఇస్తున్నారని ..తనలాంటి కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీలో ప్రధాన్యత ఇవ్వడం లేదన్నారు. ముఖ్యమంత్రిని కలుద్దామన్నా తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని అందుకే ఈచర్యకు పాల్పడ్డట్లు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో నందమూరి సుహాసిని భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 30:** దివంగత నేత నందమూరి హరికృష్ణ కుమార్తె నంద మూరి సుహాసిని శనివారం సిఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. సుహాసిని ఏఐసిసి ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, మంత్రి కొండా సురేఖ,ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి సమక్షంలో సిఎం రేవంత్‌రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. 2018 ఎన్నికల్లో కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి సుహాసిని మహాకూటమిలో భాగంగా పోటీ చేసిన సంగితి తెలిసిందే. అనూహ్యంగా పార్లమెంట్ ఎన్నికల వేళ సిఎంతో ఆమె భేటీ ఆసక్తిగా మారింది.



# సాగును, రైతుబిడ్డను కాపాడుకుందాం

## రసాయనిక ఎరువులు తగ్గించి, సేంద్రియ ఎరువులు వాడాలి

## రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



శామీర్‌పేట సమీపంలోని జినోమ్ వ్యాలీలో ఎటిజిసి బయోటెక్ అగ్రిఇన్నోవేషన్ బ్లాక్ సి భవన ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, పాల్గొన్న ప్రొ.ఎ.రాంచంద్రరెడ్డి, పద్మశ్రీ వెంకట్‌రెడ్డి, తదితరులు

**శామీర్‌పేట, మార్చి 30, ప్రభాతవార్త:** ప్రపంచ దేశాలకు అన్నంపెట్టే దిశగా భారత దేశం వ్యవసాయంలో రాణిస్తూ మరింత అభివృద్ధి చెందుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని జీనోమ్ వ్యాలీ తుర్కపల్లి-కొల్తూర్ మధ్య గల ఎటిజిసి బయోటెక్ అగ్రిఇన్నోవేషన్ బ్లాక్ సి ఏర్పాటుకు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు హాజరై భూమి పూజచేసి శంకుస్థాపన చేశారు. ఆ తరువాత ఎటి జిసి బయోటెక్ సంస్థ సౌకర్యాలు, రీసెర్చ్ ల్యాబ్‌లు, ప్రొడక్షన్ యూనిట్లను, ఇన్నోవేషన్ సెంటర్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ వ్యవసాయ దేశంగా గుర్తింపు ఉన్నందున వ్యవసా యాన్ని, రైతులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కరోనా సమయంలో రైళ్లు, విమానాలు, బస్సులు అన్ని ఆగినా రైతు నాగలి, ట్రాక్టర్ మాత్రం ఆగలేదని, మన దేశ వ్యవసాయ ఔనత్యానికి ఉన్న నిదర్శనమని మంత్రి గుర్తు చేశారు. వ్యవసాయానికి సరికొత్త పరిజ్ఞానాన్ని ఎటిజిసి సంస్థ అందిస్తూ, ఎటువంటి క్రిమిసంహార మందులులేని పంటలకు హానిచేయని ఉత్పాదనలను తయారు చేస్తున్నామని ఎటిజిసి సంస్థ ప్రొఫెసర్ రాంచంద్రారెడ్డి పేర్కొనటం సంతోషంగా ఉందన్నారు. మట్టితోనే వ్యవసాయం నేర్పిన ఘనుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకట్‌రెడ్డి అని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కొనియాడారు. ఎటి జిసి ఫౌండేషన్ ప్రొఫెసర్ అర్జుల రాంచంద్రారెడ్డి, ఎటిజిసి బయోటెక్ సిఇఒ విబిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం ద్వారా వచ్చే క్రిమిసంహారక పురుగుమందుల ద్వారా వచ్చే వాతావరణ మార్పులు, పర్యావరణ విధ్వంసం లాంటి సమస్యలను ఆపడానికి నూతన ఆవిష్కరణలు ఈ ఫౌండేషన్ (ఆ సంస్థ) ద్వారా చేయ బోతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని వ్యవసాయ రంగాన్ని అగ్రగామిగా రాణించేందుకు శ్రమిస్తున్నామని వారు అన్నారు. కార్యక్రమంలో రామచంద్ర తేజావత్ ఐఎఎస్, ప్రొఫెసర్ అప్పారావు, ప్రముఖులు నీలిమ, మెరెడ్డి రాహుల్‌రెడ్డి, డాక్టర్ కెఆర్‌కె రెడ్డి, జివిరెడ్డి, రాజేశ్, ఎటిజిసి సంస్థ అధికారులు డాక్టర్ మార్కండేయ, డాక్టర్ విబి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సమక్షంలో ఎటిజిసి బయోటెక్ నూతన ఉత్పాదనల అయిల్ ఫామ్‌లో ఎదురయ్యే ముఖ్యకీటకాల సమస్య నుంచి కాపాడుకోవటానికి మంత్ర, ఆర్‌హెచ్‌వై, మంత్ర ఆర్‌పి డబ్ల్యు రెపోకొల్ టాబ్లెట్ ల్యూర్‌లను విడుదల చేశారు.

# నేటి నుంచి జూనియర్ కాలేజీలకు వేసవి సెలవులు

## జూన్ 1న తిరిగి ప్రారంబం

## 2024-25 విద్యా సంవత్సరంలో 227 పనిదినాలు

## మార్చి, 2025 మొదటి వారంలో ఇంటర్ వార్షిక పరీక్షలు

## 2024-25 అకడమిక్ క్యాలెండర్‌ను ప్రకటించిన ఇంటర్ బోర్డు

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని జూనియర్ కాలేజీలకు నేటి(ఆదివారం) నుంచి వేసవి సెలవులు ప్రకటించారు. మే 31 వరకు వేసవి సెలవులు కొనసాగనుండగా.. జూన్ 1 నుంచి 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభించనున్నారు. వచ్చే విద్యా సంవత్స రంలో 227 పనిదినాలు ఉండేలాగా ఇంటర్ బోర్డు అకడమిక్ క్యాలెండర్‌ను రూపొందించారు. 2024-25 విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్‌ను ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా విడుదల చేశారు. రాష్ట్రంలోని జూనియర్ కాలేజీలు జూన్ 1న పునః ప్రారంభం కానున్నాయి. జూన్ 1 నుంచే ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు క్లాసులు ప్రారంభించనున్నట్టు అకడమిక్ క్యాలెండర్‌లో ప్రకటించారు. అయితే గత ఏడాది కూడా ఇలానే ఇంటర్ మొదటి సంవత్సరం క్లాసులను ప్రారంభిస్తామని ప్రకటించినప్పటికీ.. అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి కాకపోవడంతో దాదాపు నెల రోజులు ఆలస్యంగా ప్రారంభం అయ్యాయి. అయితే ఇంటర్ బోర్డు ప్రకటించినట్టు మొదటి సంవత్సరంలో క్లాసులను ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు ప్రారంభించుకుంటాయి.. కానీ ప్రభుత్వ జూనియర్ కాలేజీలు మాత్రం ఆలస్యంగా ప్రారంభం అవుతాయి. ఏప్రిల్ చివరి వారంలో ఇంటర్ ఫలితాలను ఇస్తే.. మే రెండో వారంలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహిస్తారు. మే చివరి వారంలో మూల్యాంకనం ప్రారంబించి.. జూన్ మూడో వారంలో ఫలితాలను ప్రకటిస్తారు. జూన్ మూడో వారం వరకు ప్రభుత్వ జూనియర్ కాలేజీల లెక్చరర్లు మూల్యాంకనం విధుల్లోనే ఉంటారు. ఇక వారు వెళ్లి విద్యార్థులకు క్లాసులు బోధించే అవకాశం ఎలా ఉంటుంది. అన్నీ సెట్ అయితే జులై నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని విద్యార్థులు రెగ్యులర్ క్లాసుల బోధన ప్రారంభం అవుతుంది. ఈ విషయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులకు తెలుసు.. అలాగే ఇంటర్ బోర్డు అధికారులకు కూడా తెలుసు. కానీ కేవలం ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలకు అనుకూలంగా ఉండటం కోసమే జూన్ 1 నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం క్లాసులను కూడా ప్రారంభిస్తామని ప్రకటన ఇస్తారు తప్ప.. వాస్తవ పరిస్థితులు అధికారులకు తెలియదని కాదనే విమర్శలు విద్యార్థి సంఘాల నుంచి వస్తున్నాయి.

**వేసవి సెలవులు అమలు చేయకపోతే కఠిన చర్యలు..**

మార్చి 31 నుంచి మే 31 వరకు వేసవి సెలవులుగా ఇంటర్ బోర్డు ప్రకటించింది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ అన్ని జూనియర్ కాలేజీలు వేసవి సెలవులను కొనసాగించాలని ఉత్తర్వులో ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు సంబంధించి షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు జారీ చేసిన సమయంలోనే చేపట్టాలని సూచించారు.

**227 పనిదినాలతో అకడమిక్ క్యాలెండర్**

ఇక 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 227 పనిదినాలతో అకడమిక్ క్యాలెండర్‌ను ఇంటర్ విద్యా మండలి ప్రకటించింది. దసరా సెలవులు అక్టోబర్ 6 నుంచి 13 వరకు ప్రకటించారు. అర్థవార్షిక పరీక్షలు నవంబర్ 18 నుంచి 23 వరకు నిర్వహించాలని నిర్ణయించారు. సంక్రాంతి సెలవులు జనవరి 11, 2025 నుంచి జనవరి 16 వరకు ప్రకటించారు. ప్రీఫైనల్ పరీక్షలను జనవరి 20, 2025 నుంచి జనవరి 25, 2025 వరకు నిర్వహించనున్నారు. 2025 ఫిబ్రవరి మొదటి వారంలో ప్రాక్టికల్ పరీక్షలు, మార్చి మొదటి వారంలో వార్షిక పరీక్షలను నిర్వహించనున్నట్టు ఇంటర్ బోర్డు ప్రకటించింది. మార్చి 29, 2025.. 2024-25 విద్యా సంవత్సరం చివరి పనిదినంగా ప్రకటించారు. మొత్తం 227 పనిదినాలతో వచ్చే విద్యా సంవత్సరపు అడకమిక్ క్యాలెండర్‌ను ఇంటర్ బోర్డు శనివారం ప్రకటించింది.


**BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No. 479 of 2023**
HDFC Bank Limited ...Applicant
Vs.
Mr. Nagarjun Goud Tamatam ...Defendant(s)
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **Nagarjun Goud Tamatam,** S/o. Ramesh Goud Tamatam, H. No. 8-3-677/56, PV Ramki Residency, Sri Krishnadevaraya Nagar, Hyderabad, Telangana - 500073. Mobile No.: 73530 03456. **Also at: Nagarjun Goud Tamatam,** S/o. Ramesh Goud Tamatam, C/o. IBM India Private Limited, Orion b7 Divyasree Tech Park, Divyasree Sez Rayadurgam, Sy. No. 66/1, Hyderabad, Telangana.
...Defendants
Please take the summons in the above **O.A. No. 479 of 2023** filed by the Applicant for Recovery of money of **Rs. 21,23,117.00 Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha"** Telugu Daily, news paper and posted the matter to **29-04-2024.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **29.04.2024 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this Day of **22nd Day of Mar, 2024.**
(By order of the Court)
Asst Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad.


# హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ ప్రక్షాళన

## పూర్తిస్థాయి బాస్‌గా ఐపిఎస్ అధికారికి బాధ్యతలు

## మొత్తం ఏడు జోన్లకు డిసిపి అధిపతిగా నియామకం.. సహాయకుడుగా అదనపు డిసిపి

## ఫోన్ ట్యాపింగ్ ఎఫెక్ట్

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్‌ను ప్రక్షాళణ చేసేందుకు ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఇప్పటి వరకు ఈ విభాగానికి ఎస్‌ఐ నుంచి అదనపు డిసిపి లేదా నాన్ కేడర్ ఎస్‌పిగా పదోన్నతులు అందుకున్న వారు, లేదా గ్రూప్ వన్‌గా డిఎస్‌పిగా చేరి నాన్ కేడర్ ఎస్పీగా వున్న అధికారి బాస్‌గా వుం డే వారు. ఇదే సమయంలో సదరు బాస్ ఆధ్వర్యంలో మొదట్లో మూడు జోన్లు ఆ తరువాత నాలుగు జోన్లను చేర్చారు. ఈ విభాగం సికింద్రాబాద్ కేంద్రంగా పనిచేస్తుం డడం తెలిసిందే. ఇక రెండవ విభాగం పాతబస్తీలోని పురాని హవేలి కేంద్రంగా పనిచేస్తోంది. ఈ విభాగానికి అదనపు డిసిపి స్థాయి అధికారి బాస్‌గా వుండేవారు. సిటీ టాస్క్‌ఫోర్స్ విభాగంలో దశాబ్దాలుగా ఇదే విధానం కొనసాగుతూ వచ్చింది. సిటీ పోలీసు విభాగంలో సుదీర్ఘ కాలంగా పనిచేసి మంచి ట్రాక్ రికార్డు కలిగిన అదనపు ఎ స్‌పి లేదా నాన్ కేడర్ ఎస్పీని ఈ విభాగానికి బాస్‌గా నియమించడం, ఆయనకు డిప్యూటీగా పాతబస్తీ కేంద్రంగా పనిచేసే విభాగానికి మరో అధికారిని నియమించే వా రు. మొదట్లో సిటీ టాస్క్‌ఫోర్స్ విభాగం బేగంపేట్‌లోని గ్రీన్‌లాండ్స్ చౌరస్తాలో వుండేది. అయితే 2005 దసరా పండగ రోజున పాకిస్తాన్ ఐఎస్‌ఐ ఉగ్రవాది దాలిన్ మానవ బాంబుగా మారి టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై దాడిచేసి ఆత్మాహుతికి పాల్పడడం, ఈ ఘటనలో దాలిన్ సహా హోంగార్డు మరణించడం అప్పట్లో దేశ వ్యాప్తం గా సంచలనం రేపింది. ఈ ఘటన తరువాత సిటీ టాస్క్‌ఫోర్స్ కార్యాలయాన్ని సికింద్రాబాద్ జిపిఓ సమీపంలోకి మార్చారు. దాదాపు రెండు దశాబ్దాలుగా సిటీ టాస్క్ ఫోర్స్ కార్యాలయం ఇక్కడి నుంచే పనిచేస్తుండగా మరో కేంద్రం పురాని హవేలిలోని దక్షిణ మండల డిసిపి కార్యాలయం వద్ద వుంది. మానవ బాంబు దాడికి ముందు బేగంపేట్‌లోని ప్రధాన కార్యాలయంలోనే ఐదు జోన్ల ఇన్‌స్పెక్టర్లు విధులు నిర్వహించే వారు. ఆ తరువాత సికింద్రాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో మూడు జోన్ల ఇన్‌స్పెక్టర్లు, పురానిహవేలిలో రెండు జోన్ల ఇన్‌స్పెక్టర్లు విధులు నిర్వహించసాగారు. గత ఏడాది సిటీలో మరో రెండు శాంతి భద్రతల జోన్‌లు ఏర్పాటయ్యాక ఒక జోన్‌ను సికింద్రాబాద్ ప్రధాన కార్యాలయానికి ఇంకో జోన్‌ను పురానిహవేలికి మార్చారు. టాస్క్‌ఫోర్స్‌కు కొన్నిసార్లు రెగ్యులర్ రిక్రూట్ ఐపిఎస్‌లు బాస్‌లుగా నియమితులైనా వా రు ఒకటి రెండు నెలలపాటే పనిచేయడం గమనార్హం. ఇక అసలు విషయానికి వస్తే రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్‌ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో టాస్క్‌ఫోర్స్ మాజి డిసిపి రాధాకిషన్‌రావును నిందితుడుగా చేర్చడంతో పాటు ఆయనను అరెస్టు చేయడం తెలిసిందే. రాధాకిషన్ రావును అరెస్టు చేసిన పోలీసులు ఆయన డిసిపిగా వున్న సమయంలో టాస్క్‌ఫోర్స్ పోలీసుల వాహనాలలో అప్పట్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కొందరు అభ్యర్థులకు డబ్బులను పంపిణీ చేసినట్లు కోర్టుకు స మర్పించిన రిమాండు రిపోర్టులో తెలిపారు. రాధాకిషన్ రావు అధికార దుర్వినియోగానికి పాల్పడి కొందరికి కొమ్ముకాశారని అందులో వుంది.

ఈ నేపథ్యంలో సిటీ టాస్ క్‌ఫోర్స్ విభాగానికి ఇకముందు రెగ్యులర్ రిక్రూట్ అయిన యువ ఐపిఎస్‌లను బాస్‌లుగా నియమించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఇదే సమయంలో పురానిహవేలి కేంద్రంగా కొనసాగుతున్న విభాగాన్ని కూడా సికింద్రాబాద్ ప్రధాన కార్యాలయ పరిధిలోకి తేవాలని నిర్ణయించారు. మొత్తం టాస్క్‌ఫోర్స్‌కు ఇకముందు ఒకరే బా స్‌గా వుంటారు. ఇంతకు ముందులాగా ఇద్దరేసి బాస్‌లు వుండరు. పురాని హవేలి కేంద్రంగా కొనసాగుతున్న మూడు జోన్లకు అధిపతిగా వుండే అదనపు డిసిపి ఇకముం దు టాస్క్ ఫోర్స్‌కు బాస్‌గా వున్న డిసిపికి డిప్యూటీగా మాత్రమే వుంటారు.

# పార్టీ మారుతున్నానంటే బిఆర్ఎస్‌కు భయమెందుకో?

## ఆ పార్టీ నేతలు అయోమయంలో ఉన్నారు: కడియం శ్రీహరి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 30:** బిఆర్ఎస్ నేతలు అయోమయంలో ఉన్నారని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆ పార్టీని వీడేందుకు సిద్దమైన ఆయన తదుపరి కార్యాచరణపై దృష్టి సారించారు. కాంగ్రెస్ ఆహ్వానం నేపథ్యంలో ఆ పార్టీలో చేరేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు శనివారం కుమార్తె కావ్యతో కలిసి మంత్రుల నివాస ప్రాంగణంలో స్టేషన్ ఘన్‌పూర్ కార్యకర్తలతో, తన అనుచరులతో సమావేశమయ్యారు. పార్టీ మారుదామా వద్దా అని కార్యకర్తలను కడియం అడిగారు. బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటే నియోజకవర్గాన్ని అభివృద్ది చేసుకోలేమని కడియంకు కార్యకర్తలు చెప్పారు. మీరు ఏ నిర్ణయం తీసుకున్నా మీ వెంటే ఉంటామని ఏక వాక్య తీర్మానాన్ని కడియం శ్రీహరి అనుచరులు చేశారు. కార్యకర్తల నిర్ణయాన్ని బట్టి తాను నడుస్తానని కడియం తెలిపారు. తాను పార్టీ మారుతున్నారంటే బిఆర్ఎస్ పార్టీకి భయమెందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు తనను పార్టీలోకి ఆహ్వానించారని, రెండు రోజుల్లో నిర్ణయం ప్రకటిస్తానని వారికి చెప్పినట్లు తెలిపారు. కడియం ఏ నిర్ణయం తీసుకున్నా మద్దతిస్తామని ఆయన అనుచరులు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ బలహీనపడిందన్న కడియం... పార్టీ నేతల నుంచి సహకారం లభించలేదని తెలిపారు. ఓడియే పార్టీ నుంచి పోటీ వద్దని కావ్య అనుకున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేయమని పిలుపు వచ్చిందని, అందరి అభిప్రాయం మేరకు నిర్ణయం ఉంటుందని పేర్కొన్నారు. ఆరూరి రమేష్ వద్దంటేనే కావ్యకు టికెట్ ఇచ్చారని చెప్పారు. తనను విమర్శించే నైతిక హక్కు ఎవరికీ లేదన్న ఆయన... కావ్యను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. బిఆర్ఎస్ నేతలు పసునూరి దయాకర్, ఆరూరి రమేశ్ పార్టీ మారితే లేని అభ్యంతరం తన విషయంలో ఎందుకని ప్రశ్నించారు. తన రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి ఆరోపణ లేదని చెప్పారు. తనపై ఒక్క పిట్టి కేసు కూడా లేదన్నారు. తన కుమార్తె కడియం కావ్యకు ఎంపీ టిక్కెట్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. తనకు వచ్చిన అవకాశాన్ని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉపయోగిస్తానని తెలిపారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
**1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD**
**O.A. No. 886 OF 2023**
**ICICI BANK LIMITED** **...Applicant**
**AND**
**SREE GANESH FILING STATION** **...Defendant(s)**
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. SREE GANESH FILING STATION, Rep. by its Proprietor Tadkala, Age 47 years, H. No. 2-94/A, Marpally Village, Vikarabad- 501 202 TS
**Also at :**
2. Mr. Tadkala, Age 47 years, H. No. 2-94/A, Marpally Village, Vikarabad- 501 202 TS
**...Defendants**
Please take the summons in the above **O.A. No. 886 of 2023** filed by the Applicant for Recovery of money of **Rs. 90,42,915.00/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA" Telugu Daily,** Newspaper and posted the matter to **30.04.2024**.
In accordance with sub-section (4) of section 19 of the Act, you the defendants are directed as under :
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **30.04.2024** at **10:30 am** at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad- 500 001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence **22nd day of March, 2024.**
**(By order of the Court)**
**Asst. Registrar**
**Debts Recovery Tribunal-II**
**Hyderabad**


# చట్ట సమస్యల పరిష్కారానికే న్యాయ సదస్సులు



## 'నల్సార్'లో 'సుప్రీం' జస్టిస్ బివి నాగరత్న


**శామీర్‌పేట, మార్చి 30, ప్రభాతవార్త:** రాజ్యాంగం చట్టాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించటానికి నల్సార్‌లో జరుగుతున్న సదస్సులో చర్చించే అంశాలు కీలకంగ ఉపయోగ పడనున్నట్లు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బివి నాగరత్న సూచించారు. శనివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట నల్సార్ లా యూనివర్సిటీలో కోర్టులు -రాజ్యాంగంపై నల్సార్ లా యూనివర్సిటీ, అజీమ్ ప్రేమ్జీ విశ్వవిద్యాలయం లా అండ్ అదర్ థింగ్స్ బాగ్ నిర్వహించే వార్షిక సమావేశం పరిపాలన పౌరుల హక్కులపై ధీర్ఘ కాలిక ప్రభావం చూపే రాజ్యాంగ సమస్యలపై చర్చించటానికి రెండు రోజుల పాటు సదస్సును నిర్వహిస్తున్నారు. దీనిలో భిన్న దృక్పథాలు ఏకతాటిపై తీసుకరావటానికి ఈ సదస్సు నిర్వాహణ ప్రధాన ఉద్దేశంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగ పాల్గొన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బివి నాగరత్న మాట్లాడుతూ న్యాయవ్యవస్థ పౌరుల పరిశీలనను ఎలా తట్టుకోవాలో రాజ్యాంగ చట్టం యొక్క సమస్యలను పరిష్కరించటానికి ఈ సదస్సు దోహదపడుతుంద న్నారు. దీనిలో చర్చించే అంశాలు కీలకమవుతాయన్నారు. సుప్రీంకోర్టు ఆవిర్భవించిన 75సంవత్సరాలు పూర్తి జరిగినట్లు రాజ్యాంగ ఆదర్శాల సాదనలో న్యాయ వ్యవస్థ యొక్క ప్రస్థానాన్ని ఆమె గుర్తు చేశారు. నోట్ల రద్దు కేసు, సీల్డ్ కవర్ న్యాయ శాస్త్రం, వివాహ సమానత్వం, పునరుత్పత్తి హక్కులు, ఎలక్ట్రోరల్ బాండ్లు సహా గత ఏడాది కాలంలో వచ్చిన కీలక సుప్రీంకోర్టుల తీర్పుల అవలోకాన్ని వివరించారు. పంజాబ్‌లో మాదిరిగా గవర్నర్లు నిరవధికంగ శాసనసభ బిల్లులపై కూర్చునే సందర్భాల గురించి ఆమె హెచ్చరించారు. గవర్నర్ పదవి అత్యున్నత రాజ్యాంగ స్వభావాన్ని పునరుద్ఘాటించారు. బలపరీక్షను ప్రకటించటానికి గవర్నర్ వద్ద తగిన ఆదారాలు లేవని,మహారాష్ట్ర అసెంబ్లీ ఉదంతాన్ని గవర్నర్ యొక్క రాజ్యాంగ విధులు అతిక్రమణగా ఆమె ఎత్తిచూపారు. న్యాయాన్ని అందించటంలో న్యాయవ్యవస్థ పాత్ర నుంచి న్యాయ వ్యవస్థ బలం ఎలా ఉద్భవించిందో రాజ్యాంగ శాశ్వతమైనదనే నమ్మకంతో అందరు రాజ్యాంగానికి తమను తాము ఎలా అంకితం చేసుకోవాలో ఆమె వివరించారు. ఈ సదస్సులో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రవీంద్రభట్, నేపాల్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సన్నా ప్రధాన్ మల్లా, పాకిస్తాన్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సయ్యద్ మన్సూర్ అలీ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదే, నల్సార్ వైస్‌చాన్స్‌లర్ శ్రీకృష్ణదేవరావు,నల్సార్ రిజిస్ట్రార్ డాక్టర్ కె.విద్యులతారెడ్డిలు పాల్గొని మాట్లాడారు. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో పలు అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. దీనిలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, విద్యావేత్తలు, విద్యార్థులు న్యాయశాస్త్రం, రాజ్యాంగం, కోర్టులు, రాజ్యాంగం పై జరిగే సదస్సులో పాల్గొనటం జరుగుతుందన్నారు.

రెండువేల పంతొమ్మిదిలో ఎంపీ టికెట్ ఇచ్చి రాజకీయాలకు పరిచయం చేసిన బిఆర్ఎస్ పార్టీని ఎంపీ రంజిత్‌రెడ్డి పక్కన పెట్టారు. కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత లిక్కర్ కేసులో ఈడీ అరెస్ట్ చేసినరోజు రంజిత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరి ఆపార్టీ టికెట్‌పై పోటీ చేసేందుకు సన్నద్ధమయ్యారు. కాంగ్రెస్‌లోకి నేను పోతలేనంటే.. నేనూ పోత లేనని..నేను మంచోడినంటే..నేను మంచోడినన పరిగి సభలో పట్నం మహేందర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి నా ముందే లొల్లి పెట్టుకున్నారు.ఆస్కార్ అవార్డు గ్రహీతల కన్నా ఎక్కువగా నటించారు. ఇద్దరూ కలిసి నన్ను పిచ్చోణ్ని చేశారు. నేను కూడా వాళ్ల మాటలు నమ్మా..ఇక చేవెళ్ల సీట్లు గెలిచినమనే అనుకున్నా... కానీ సీన్ కట్ చేస్తే 15 రోజుల వ్యవధిలోనే కాంగ్రెస్‌లో చేరి ఒకరు మల్కాజిగిరి,మరొకరు చేవెళ్ల సీటు తెచ్చుకున్నారు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. బిఆర్ఎస్‌లో అధికారంలో ఉన్నప్పుడు లబ్దిపొందిన కొందరు నాయకులు, కష్టకాలంలో సొంత ప్రయోజనాల కోసం పార్టీ మారి ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇలా ద్రోహం చేసి వెళ్తున్న వారిని క్షమించబోమని భవిష్యత్తులో కెసిఆర్ కాళ్లు పట్టుకన్నా పార్టీలోకి రానివ్వబోమని తేల్చి చెప్పారు.కాంగ్రెస్‌తో 8మంది బిజెపి ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలు బిజెపినేత ఈటల రాజేందర్ కౌంటర్ ఇచ్చారు. 60 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను టచ్‌లోకి తీసుకోవడం పెద్ద విషయం కాదన్నారు. కెసిఆర్ మాదిరిగానే రేవంత్ ప్రభుత్వం నాయకులను కొనుగోలుచేస్తోందని ఆరోపించారు. ఆ ఎమ్మెల్యేలు ఒక్కరిని ముట్టుకున్నా 48గంటల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది జాగ్రత్త బిడ్డా అంటూ కోమటిరెడ్డిపై బిజెపి శాసనసభ పక్షనాయకుడు మహేశ్వర్‌రెడ్డి గట్టిగాబదులిచ్చారు. అధికారంలో ఉంటేనే పనులు అవుతాయన్న లక్ష్యంతో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు, శ్రేణులుపార్టీమారుతున్నారు.బిఆర్ఎస్‌లో పొందిన పదవులకు రాజీనామాలు చేయకుండానేకాంగ్రెస్‌లో చేరుతున్నారు.

# అప్పుడు కెసిఆర్.. ఇప్పుడు రేవంత్.. సీన్ రివర్స్

**డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు**

పదేళ్ల పాటు అధికార బిఆర్ఎస్‌లో రాజకీయనేతలు ప్రజాప్రతినిధులుగా, పార్టీ నాయకులుగా,కార్యకర్తలుగా ఉంటూ గ్రామాలు,పట్టణాలు అన్న తేడాలు లేకుండా తమ అధిపత్యాన్ని చాటుకుంటూ వచ్చారు. మళ్లీ అధికారం తమ పార్టీకే వస్తుందని బిఆర్ఎస్ శ్రేణులు ఆశించారు. కానీ,అందరి అంచనాలను తారుమారు చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రాజకీయ సమీకరణాలన్నీ ఒక్కసారిగా మార్పులు చెందుతున్నాయి.పార్టీలో పదవులు అనుభవించిన వారు అనుభవించని వారు అనే తేడాలు లేకుండా గులాబీ పార్టీని వీడితేనే రాజకీయ భవిష్యత్తు బాగుంటుందని నిర్ణయాలకు వచ్చికారు దిగుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఓటమిపాలైన తర్వాత వెంటనే నిర్ణయం తీసుకోలేకపోయినా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పరిస్థితులను బట్టి పార్టీ మారితేనే తమకు మేలు జరుగుతుందన్న ఆలోచనలు చేస్తున్నారు. కొంతమంది ప్రజాప్రతినిధు,నాయకులు,కార్యకర్తలు కేసులకు భయపడి పార్టీ మారాలన్న నిర్ణయానికి వచేశ్చారు. మరి కొంతమంది తమ రాజకీయ భవిష్యత్తు కోసం పార్టీమారే అంశంపై తమ అనుచరులతో చర్చలు జరిపి నిర్ణయాలు తీసుకుంటున్నారు. స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ మరింత బలహీనపడుతోంది. అన్ని స్థానిక సంస్థల్లోనూ బిఆర్ఎస్ నేతృత్వాలపై అవిశ్వాసం పెట్టి వారిని దించేసి కాంగ్రెస్ ప్రతినిధులు పగ్గాలు చేతుల్లోకి తీసుకుంటున్నారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పార్టీ మారి పనిచేస్తే గుర్తింపు వస్తుందని కాంగ్రెస్‌లోకి క్యూ కడుతున్నారు.పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాగానే బిఆర్ఎస్ ఎంపీ రంజిత్‌రెడ్డి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌లు కాంగ్రెస్‌లో చేర్చుకుని ఇతర పార్టీల వారు కాంగ్రెస్‌లో వచ్చేందుకు గేట్లు తెరిచినట్లుగా సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తర్వాత వరుసగా కాంగ్రెస్‌లో చేరేందుకు నేతలు క్యూ కడుతు న్నారు. సిఎం రేవంత్ రాజకీయంగా తానేంటో చూపించడం ప్రారంభించారు. బిఆర్ఎస్ నుంచి వరుసగా వలసలు కంటిన్యూ అవుతుండటంతో ఆ పార్టీ కేడర్‌లో ఆందోళన మొదలైంది. వలసలు ఇలాగే కొనసాగితే పార్టీ భవిష్యత్ ఏంటీ, పార్టీ ఖాళీ అవుతుందని అనే అందోళన చెందుతున్నారు. బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధికారంలో ఉన్నప్పుడు ఆయన వ్యూహాలకు విపక్షాలు గిలగిల కొట్టుకున్నాయి. కెసిఆర్ ఎప్పుడు ఏ పార్టీని అటాక్ చేస్తాడనే విషయం చివరి నిమిషం వరకు ఎవరికీ తెలిసేది కాదు. 2014లో అధికారంలోకి రాగానే టిడిపిని టార్గెట్ చేయగా, 2018లో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్‌ను టార్కెట్ చేసి విపక్షాలను దెబ్బకొట్టారు. ఆయన రాజకీయ చతురత కారణంగా టిడిపి కనుమరుగవగా,




కాంగ్రెస్ పార్టీ బలహీనపడింది. సరిగ్గా ఇప్పుడు టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం అలాంటి వ్యూహాలనే అమలు చేస్తుండటంతో కెసిఆర్ విలవిలాడుతున్నారు. గులాబీబాస్‌కు సన్నిహితంగా ఉన్న నాయకులు సైతం పార్టీ మారే పరిస్థితి తీసుకొచ్చారు. భవిష్యత్తులో ఈ వలసలు ఇలాగే కొనసాగితే బిఆర్ఎస్ పూర్తిగా ఖాళీ అవుతుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. బిఆర్ఎస్ పవర్‌లో ఉన్నప్పుడు కాంగ్రెస్, టిడిపి పార్టీలనున బలహీన పరిచేందుకు కెసిఆర్ అమలు చేసిన వ్యూహాలనే ఇప్పుడు రేవంత్ ఇంప్లిమెంట్ చేస్తున్నారు. నాడు విపక్ష లీడర్ల బలహీనతలను గుర్తించి. వాటిపై కెసిఆర్ గురి పెట్టడంతో ఆయా పార్టీల నేతలు గులాబీ కండువాలను కప్పుకున్నారు.ఇప్పుడు కాంగ్రెస్ సైతం బిఆర్ఎస్ లీడర్ల బలహీనతలను గుర్తించి,సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. పార్టీలో చేరితే వచ్చే రాజకీయ ప్రయోజనాలపై స్పష్టమైన హామీలు ఇస్తున్నట్లు టాక్. దీనితో ఘర్ వాపస్ పేరుతో కొందరు, గులాబీ పార్టీలో ఇమడలేమని కారణంతో ఇంకొందరు కాంగ్రెస్‌లో చేరేందుకు క్యూ కడుతున్నారు. అప్పుడు కెసిఆర్... ఇప్పుడు రేవంత్...సీన్ రివర్స్ అవుతుంది. నాడు కెసిఆర్ వదిలిన విపక్ష విధ్వంస భాణం... నేడు తిరిగి బిఆర్ఎస్ మెడకు చుట్టుకుంది.

లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యే నాటికి బిఆర్ఎస్ లీడర్లను లాగేయ్యాలని కాంగ్రెస్ ప్లాన్ చేస్తున్నది. ఇందుకోసం ప్రస్తుతం గులాబీ పార్టీ ఎమ్మెల్యేలతో మంతనాలు జరుపుతూ, పార్టీలో చేరితే ఉండే రాజకీయ భవిష్యత్‌పై హామీలు ఇస్తున్నది. దాదాపు 30 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు కుదిరితే బిఆర్ఎస్ఎల్పీగా ఏర్పడి సాంకేతికంగా కాంగ్రెస్‌లో విలీనం అయ్యేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే జరిగితే అసెంబ్లీలో బిఆర్ఎస్ ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ మేరకు బిఆర్ఎస్ నాయకులతో చర్చలు పూర్తయ్యే వరకూ విషయం బయటకు పొక్కకుండా, సొంత పార్టీలోని లీడర్లకు సైతం తెలియకుండా సైలెంట్‌గ కాంగ్రెస్ అపరేషన్ ఆకర్ష్ అజెండాను పూర్తి చేస్తున్నది. ముందుగా విషయం బయటకు వస్తే,కెసిఆర్ అలర్ట్ అయ్యే చాన్స్ ఉంటుందని కారణంతో విషయాన్ని రహస్యంగా ఉంచుతున్నారు. ఈ మధ్యనే సిఎం రేవంత్ తాను చేస్తున్న ప్లాన్లు, తనను కలుస్తున్న వారి వివరాలు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు లీక్ అవుతున్నట్లు గుర్తించి వెంటనే తన సెక్యూరిటీ పోలీసులను మార్చేశారు. ఆ తర్వాత పకడ్బందీగా వ్యూహ రచన చేసుకుని అమలు చేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి సంకేతాలు అందడంతో రాజ్యసభ ఎంపీ కేశవరావు పావులు కదిపారు. వెంటనే ఆయన కుమార్తె జిహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మిని వెంట బెట్టుకుని ఎర్రవెల్లిలోని కెసిఆర్ ఫామ్ హౌజ్‌కు వెళ్లి ఆయన్ను కలిశారు. తమ ఫ్యామిలీ కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు సిద్ధమైందని చెప్పి బయటకు వచ్చారు. ఈ విషయాన్ని కెసిఆర్ జీర్ణించుకునేందుకు సమయం ఇవ్వకుండా అదే రోజు సాయంత్రం కాంగ్రెస్ మరో షాక్ ఇచ్చింది. వరంగల్ ఎంపీ అభ్యర్థిగా ఉన్న మాజీ మంత్రి కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యతో తాను పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు హస్తం పార్టీ ప్రకటన ఇప్పించింది. తర్వాత మరుసటి రోజు బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు కేశవరావు ఇంటికి రేవంత్‌రెడ్డి స్వయంగా వెళ్లి ఆయను, ఆయన కుమార్తెను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కడియం ఇంటికి కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ,రాష్ట్ర కాంగ్రెస్ అగ్రనేతలు వెళ్లి ఆయనను, ఆయన కుమార్తెను కాంగ్రెస్‌లోకి అహ్వానించారు. ఆ క్రమంలో కేకే కుమార్తె, జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ శనివారం నాడు సిఎం రేవంత్, దీపాదాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిపోయారు. కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కెసిఆర్‌ను మానసికంగా ఇబ్బంది పెట్టడానికే కాంగ్రెస్ పక్కా ప్లాన్‌తో వలసలను ఎంకరేజ్ చేస్తుందనే చర్చ జరుగుతున్నది. వెన్నంటే ఉంటున్న లీడర్లు పార్టీ మారితే ఏ నాయకుడైనా జీర్ణించుకోలేరు. అందుకే కెసిఆర్‌కు అత్యంత నమ్మకస్తులైన లీడర్లపైనే కాంగ్రెస్ గురిపెట్టి, ఒక్కొక్కరిని పార్టీలో చేర్చుకుంటున్నది. కెసిఆర్‌కు రాజ్యసభ సభ్యుడు కే.కేశవరావు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ రంజిత్‌రెడ్డి అత్యంత సన్నిహితులనే ముద్ర వుంది. బిఆర్ఎస్‌లోకి వచ్చిన కేకేకు ఆ పార్టీ అధినేత కెసిఆర్ సరైన ప్రాధాన్యత ఇచ్చారు. ఆయనకు పార్టీ సెక్రటరీ జనరల్ పోస్ట్ ఇవ్వడంతో పాటు రెండుసార్లు రాజ్యసభ ఎంపీగా చాన్స్ఇచ్చారు. పార్లమెంట్‌లో పార్టీ పక్ష నాయకుడిని చేశారు. ఆయన కొడుకుకు నామినేటెడ్ పదవి ఇచ్చారు. కుమార్తెకు జిహెచ్ఎంసీ మేయర్ పదవిని కట్టబెట్టారు. 2018లో ఎంపీగా ఎన్నికైన కడియం శ్రీహరిని హఠాత్తుగా డిప్యూటీ సిఎం చేశారు. ఆ తర్వాత ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఎన్న రాజయ్యను పక్కనపెట్టి, కడియం శ్రీహరికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. ఆయన కుమార్తెకు వరంగల్ ఎంపీ టికెట్ ప్రకటించన తర్వాతే పార్టీ మారడం పెద్ద అవమానంగా బిఆర్ఎస్ నాయకత్వం బాధపడుతోంది. ●

# పొసగని పొత్తు!

**ఎ.వి.వి ప్రసాద్**

రాజకీయ పొత్తులు కొన్ని సందర్భాల్లో అనుకూలిస్తాయి. మరి కొన్ని సందర్భాల్లో వికటిస్తుంటాయి. నిన్నటిదాకా ఎంతో సన్నిహిత మిత్రులనుకొన్న వారే ఇవాళ ఆగర్భ శత్రువుల్లా వ్యవహరించవచ్చు. అలాగే నిన్నటి దాకా ఎంతో శత్రుత్వంతో ఉన్న వారు ఇవాళ హఠాత్తుగా ఆప్తమిత్రులైపోవచ్చు. రాజకీయాల్లో రెండూ సహజమే. మహారాష్ట్ర, పంజాబ్, ఒడిశా వంటి రాష్ట్రాలలో ప్రస్తుతం ఇదే దృశ్యం కనిపిస్తోంది. ఒక వంక లోక్‌సభ, వివిధ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరవుతుండగా, మరోవంక పొత్తులు వికటించడం అందరిని ఆశ్చర్యపరుస్తోంది. ఒడిశాలో వరుసగా ఆరోసారి అసెంబ్లీ బరిలోకి దిగుతున్న బిజూజనతాదళ్ (బిజెడి) అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌తో పొత్తు కుదుర్చుకొనడానికి బిజెపి ఇటీవల ఎంతగానో యత్నించింది.బిజెపి విధానాలను ముఖ్యంగా ప్రధానిమోడీతో గల సాన్నిహిత్యాన్ని తమ పార్టీకి అనుకూలంగా ఉపయోగించుకోవాలని పట్నాయక్ అనుకున్నట్లుగానే, ఆయనకు గల ప్రజాదరణను ఉపయోగించుకొని ఓట్ల శాతం పెంచుకోవాలని బిజెపిభావించింది.అయితే చివరిదాకా నాన్పుడు ధోరణితో వ్యవహరించిన బిజెడి దాదాపు అన్ని స్థానాలకు తమ అభ్యర్థులనే ప్రకటించే సరికి బిజెపి అవాక్కయింది. పార్లమెంటులో అవసరమైన ప్రతిసారి బిజెపిని ఆదుకొంటూ బిజెడి తనఅభిమానాన్ని ప్రదర్శిస్తోంది. ఆయా సందర్భాలలో బిల్లులకు మద్దతు అవసరమైనప్పుడు బిజెడి పూర్తిగా సహకరిస్తోంది. ఆ మైత్రిని ఉపయోగించుకోవడానికి బిజెపి ఈ ఎన్నికలలో ఎంతో ప్రయత్నించింది. కానీ పట్నాయక్, 'దేనికదే' తీరులో వ్యవహరించడంతో దిక్కుతోచని పరిస్థితిలోకి వెళ్లింది.పట్నాయక్‌కు వారసులెవరు? అనే ప్రశ్నకు సమాధానం దొరకని తరుణంలో బిజెపితో పొత్తు కుదుర్చుకొనడానికి ముందుకు రాలేకపోయిందని పరిశీలకులు భావిస్తున్నారు. బిజెపితో పది సంవత్సరాలుపైగా మైత్రినెరపిన బిజెడి మళ్లీ ఎన్డీయె కూటమిలోకి వెళ్లనున్నట్లుగా మూడువారాలక్రితం వార్తలు గుప్పుమన్నాయి. ఈ రెండు పార్టీలు జతకడితే కాంగ్రెస్‌కు రాష్ట్రంలో అడ్రస్ ఉండదనే అంతా భావించారు కూడా. అయితే ఈలోగా చర్చలు ఎక్కడ వికటించాయో, ఏమో! గత గురువారం (28,మార్చి) బిజెడి 15 లోక్‌సభ, 72 అసెంబ్లీ సీట్లకు తమ అభ్యర్థుల జాబితాను విడుదల చేయడంతో బిజెపి ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురైంది. రాష్ట్రంలో మొత్తం 147 అసెంబ్లీ సీట్లు, 21 లోక్‌సభ సీట్లు ఉన్నాయి. పట్నాయక్ పార్టీ తాజాగా విడుదల చేసిన జాబితాలో బిజెపి కోరుతున్న సీట్లుకూడా ఉన్నాయి. వాటిపై ఇంకా చర్చలు జరుగుతూనేఉన్నాయి. అయితే చర్చల మధ్యలోనే బిజెపి తమ జాబితాను విడుదల



నవీన్ పట్నాయక్

చేయడంతో రెండుపార్టీల మధ్య ఇక పొత్తు కుదరక పోవచ్చనే భావిస్తున్నారు. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికలలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఒడిశా నుంచే గెలుపొందారు. ఆయన విజయానికి బిజెడి తనవంతు సహకరించింది కూడా. ఆ తరువాత నుంచి రెండు పార్టీల మధ్య అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల పొత్తు కూడా కుదురుతుందని అంతా భావించారు. పొత్తు కోసం బిజెపి వెంపర్లాడుతున్నదనీ, అందుకు పట్నాయక్ కూడా సుముఖంగానే ఉన్నారనీ మార్చి మొదటివారంలో వార్తలు వినిపించాయి. ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన తర్వాత రెండు పార్టీల మధ్యసీట్ల సర్దుబాటు కోసం విస్తృతంగానే చర్చలు జరిగాయి.చర్చలు కొలిక్కి వచ్చాయనుకొంటున్న తరుణంలో బిజెడి తమ జాబితాను ప్రకటించడంతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చినట్లయింది. లోక్‌సభలో 400 సీట్లు పైగా సాధించాలనే లక్ష్యంతో వివిధ రాష్ట్రాలలో ఆయా ప్రాంతీయ పార్టీలతో పొత్తులకు సిద్ధమవుతున్న బిజెపి ఆంధ్రప్రదేశ్‌లో టిడిపితో తిరిగి పొత్తు కుదుర్చుకొన్నట్లుగానే ఒడిశాలో బిజెడితో పొత్తుకు ప్రయత్నించింది. అటు రాజ్యసభలో సంఖ్యను పెంచుకొనడానికి చేసిన యత్నాలు ఫలించడంతో, లోక్‌సభ సీట్ల విషయంలో కూడా అదే విధానం కొనసాగించాలని భావించింది. హిందీ రాష్ట్రాలలో గట్టిపట్టు సాధించిన బిజెపి ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న హిందీయేతర రాష్ట్రాలలో బలం పెంచుకొనడానికి ఏదో ఒక విధంగ పొత్తులు కుదుర్చుకొనే యత్నాలు సాగిస్తోంది. 2019 ఎన్నికలలో బిజెడికి 12 సీట్లు రాగా, బిజెపికి 8,కాంగ్రెస్‌కు ఒకటి లభించాయి. బిజెపి తనకు గతంలోవచ్చిన సీట్లతోపాటు మరో నాలుగు సీట్లు కోరిందనీ,అందుకు బిజెడి అభ్యంతరం తెలిపిందనీ వినిపించింది.బిజెపికి ఆ సీట్లు కేటాయిస్తే, తను కచ్చితంగా గెలిచే స్థానాలు బిజెడి వదులుకోవలసి వస్తుంది. పొత్తు కుదిరితే ఆ సీట్లలో బిజెడి తనఅభ్యర్థులను నిలబెట్టకపోవచ్చు.కానీ బిజెడికి పెరిగిన గ్రాఫ్ దృష్ట్యా,బిజెపికి పోటీగా అభ్యర్థులను నిలబెడితే ఎన్డీయేకు అనుకొన్న స్థాయిలో సీట్లు పెరగకపోవచ్చు.ఆ భయం బిజెపిలో అధికంగానే ఉంది. ఇటీవల నిర్వహించిన కొన్ని సర్వేలలో బిజెపి గ్రాఫ్ పడిపోయినట్లుగా సమాచారం అందింది. ఆకారణంగానే బిజెడితో పొత్తుకు బిజెపిమొగ్గుచూపింది. 147అసెంబ్లీ సీట్లలో 100పైగా సాధించాలని కూడా బిజెడి భావిస్తోంది. లోక్‌సభ సీట్లు బిజెడికి పెరిగినా, పెరగకపోయినా అసెంబ్లీ బలంతగ్గకుండా చూసుకోవలసిన అవసరం ఉంది. లోక్‌సభకు బిజెపితో పొత్తు కుదుర్చుకుంటే, దాని ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై కూడా పడుతుంది. గనుక ఓటర్లు మధ్యలో కాంగ్రెస్ వైపు మొగ్గు చూపితే పరిస్థితి చేయిదాటిపోతుందనే అనుమానం కూడా బిజెడి నేతలలో వ్యక్తమైంది. బహుశా ఆకారణం వల్లనే పొత్తు ఎందుకని బిజెడి భావించి ఉండవచ్చునీ, అందుకే జాబితాను ఏకపక్షంగా విడుదల చేసిందనీ భావిస్తున్నారు.మిగిలిన కొద్ది సీట్లలోబిజెపికి కొన్నిఇచ్చినా ఫలితం మెరుగయ్యే అవకాశంలేదు. గనుక ఆ రెండు పార్టీలమధ్య ఇక పొత్తు కుదరకపోవచ్చనే భావిస్తున్నారు.పట్నాయక్‌సరైన విధానమే అవలంభిస్తున్నారని బిజెడినేతలు భావిస్తుంటే,దానిపై బిజెపినేతలు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు.చివరికి బిజెడి ఏంచేస్తుందో చూడాలి. ●

# చట్టసభకు బేనజీర్ వారసురాలు!

**గన్ని మోహన్**

పాకిస్థాన్ రాజకీయాల్లోకి మరో వారసురాలు వచ్చేసింది. ఇప్పటికే పాక్ అధ్యక్షుడు ఆమెకు ప్రథమ మహిళహోదాకల్పించారు. అంతేకాకుండా చట్టసభల్లోకి కూడా ఇప్పుడుప్రాతినిధ్యం వహిస్తున్నది. అసలు పోటీయే లేకుండా ఆమె తనతల్లిపేరిట ఉన్న నియోజకవర్గంనుంచి నేషనల్ అసెంబ్లీకి ఎన్నికయింది. పాక్ సంకీర్ణ ప్రభుత్వ ఎన్నికల్లో ఆమె కీలకపాత్రపోషించడంతోపాటు తన తల్లి స్థాపించిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ గెలుపుకోసం అహరహం శ్రమించింది. ఫలితంగానే ఇప్పుడు సంకీర్ణ ప్రభుత్వంలో పిపిపి కీలకపాత్ర పోషిస్తోంది. దీనివెనుక ఆమె తెరవెనుక కీలకభూమిక పోషించారన్నది పాక్ రాజకీయాల్లో ఇప్పటికీ వినిపిస్తుంటుంది. ఆమె పాక్ అధ్యక్షుడు ఆసిఫాలీ జర్దారీ కుమార్తె ఆసీఫా భుట్టో జర్దారి. నేషనల్ అసెంబ్లీకి ఆమె షహీద్ బేనజీరాబాద్ ఎన్ఎ207 నియోజకవర్గంనుంచి పోటీలేకుండా ఎన్నికయ్యారు. ఈనెల 17వ తేదీ ఆసీఫా తన నామినేషన్‌పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు. అక్కడ జరిగే ఉప ఎన్నికలో గెలిచి ఆమె జాతీయ పార్లమెంటులో ప్రవేశించాలన్నది ఆమె సంకల్పం. అందుకు తగినట్లుగానే పెద్దల ప్రోత్సాహం ఉంది. సంకీర్ణ కూటమి పాలకుల ఎత్తుగడలు కూడా అందుకు సహకరించాయి. దీనితో ఆమె తన తల్లిపేరిట ఉన్న నియోజకవర్గంనుంచే ఎన్నికయ్యేందుకు ముందుకువచ్చింది. వాస్తవానికి అక్కడినుంచి మరో ముగ్గురు అభ్యర్థులు పోటీకి నామినేషన్లు దాఖలుచేసారు. అబ్దుల్ రసూల్‌బ్రోహి, అమానుల్లా, మైరాజ్ అహ్మద్‌లు పోటీచేయాలని నామినేషన్లు దాఖలు చేసారు. పరిశీలన తర్వాత వాటినిసైతం ఎన్నికల అధికారి ధృవీకరించారు. పాక్ రాజకీయాలకు అనుగుణంగానే వారు ముగ్గురు పోటీనుంచి తప్పుకున్నారు. దీనితో ఆసీఫా ఆ నియోజకవర్గం నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఆసీఫా భుట్టో జర్దారి ఎలాంటి పోటీలేకుండా షహీద్ బేనజీరాబాద్ ఒకటో నియోజకవర్గంనుంచి ఎన్నికయ్యారని ఆర్వో నోటిఫైచేసారు. ఎలాంటి రాజకీయాలకు తావులేకుండా నియోజకవర్గంలో అందరి సంక్షేమం కోసం పనిచేస్తానని, నియో జకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానని ఈసందర్భంగా ఆమె ప్రకటించారు. అయితే ఆమె క్రియాశీలక రాజకీయాల్లోకి ప్రవేశించడానికి ప్రధాన కారణాలే ఉన్నాయి. భుట్టోకుమార్తెగా బేనజీర్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రాధాన్యం అందరికి తెలిసిందే. అలాంటి ఉక్కుమహిళ మళ్లీ పాకిస్థాన్ రాజకీయాల్లోకి రాలేదు. బేనజీర్ కుమారుడు బిలా వల్‌భుట్టో కేబినెట్‌మంత్రిగా కొనసాగుతున్నప్పటికీ ఆ కుటుంబం నుంచి


ఆసీఫా జర్దారీ

ఆసీఫా జర్దారి భుట్టో జాతీయ రాజకీయాల్లోకి రావాలని ఎప్పటినుంచో భావిస్తోంది. అందుకోసమే అన్నట్లుగా ఆమెకు ప్రథమ మహిళ హోదాను కూడా కల్పించారు.జర్దారి భార్య గా బేనజీర్ హత్య తర్వా త భర్త ఆసిఫాలీ జర్దారీ ఆస్థానం భర్తీచేసుకోలేదు. అందువల్లనే తన కుమార్తె ఆసీఫా జర్దారి భుట్టోకు ఆ హోదాను కల్పించినట్లు ప్రకటించారు. అంతేకాకుండా ఆమె క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తుందని కూడా ప్రకటించారు. అనుకున్నట్లుగానే ఆమె తన తల్లి పేరిట ఉన్న పార్లమెంటు నియోజకవర్గంనుంచి పోటీచేసి అప్రతిహతంగా గెలిచారు. ఓపక్క తన సోదరుడు పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ ఛైర్మన్ బిలావల్ భుట్టో జర్దారి, భక్తవార్‌భుట్టో జర్దారిలు ఆమె విజయాన్ని పెద్ద వేడుకలా నిర్వహించారు. గ్లోబల్ హెల్త్ అండ్ డెవలప్‌మెంట్‌లో మాస్టర్స్ డిగ్రీ ఉన్న ఆసీఫా రాజనీతిశాస్త్రంలో పట్టాపొందారు. పోలియో నిర్మూలనకు 2012లో గుడ్‌విల్ అంబాసిడర్‌గా కూడా పనిచేసారు. గత ఫిబ్రవరి 8న జరిగిన ఎన్నికల్లో ఆమె అత్యంత కీలకంగా పని చేసారు. పిపిపిఛైర్మన్‌తన సోదరుడు బిలావాల్ భుట్టో జర్దారి ఇతర పార్టీ అభ్యర్థులు విజయం కోసం నిరంతరం విసుగు విరామం లేకుండా పనిచేసారు. సంఘార్, షహీద్ బేనజీరాబాద్ ఒకటో నియోజకవర్గం, నౌషాహ్రో ఫిరోజ్ జిల్లాల్లో ఆమె పార్టీ విజయానికి క్రియాశీలకంగా వ్యవహరించారు. అందువల్లనే ఎన్నికల అనంతరం అధ్యక్షుడు ఆసిఫాలీ జర్దారి ఆమెకుప్రథమ మహిళ హోదానిస్తు న్నట్లు ప్రకటించారు. సహజంగా అధ్యక్షుడి సతీమణికి సాంప్రదాయంగా ప్రథమ మహిళ హోదా లభిస్తుంది. అందుకు విరుద్ధంగా జర్దారి తన కుమార్తెకు ప్రథమ మహిళ హోదాను కల్పించారు. బేనజీర్ భుట్టోను 2007వ సంవత్సరంలో నగరంలో జరిగిన భారీ ర్యాలీలో ఆమెపై దుండగులు దాడిచేసి హత్యచేసారు. తదనంతరం జర్దారి పునిర్వివాహం చేసుకోలేదు. అలాగే పాక్ రాజకీయాల్లో కొనసాగుతూ ఉన్నారు. పాకిస్థాన్ 14వ అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆయనతోపాటే ఆసీఫా కూడా వచ్చింది. అప్పుడే అందరూ ఆసీఫా జర్దారిని పాక్‌ప్రథమ మహిళగా ప్రకటి స్తారని భావించారు. అనుకున్నట్లుగానే ఆమెకు ప్రథమ మహిళ హోదా లభించింది. పాకిస్థాన్‌లో కొనసాగుతున్న సాంప్రదాయాలను అధిగమించి ఈసారి తన తండ్రి జర్దారి తన కుమార్తెకు ప్రథమ మహిళ హోదాను కల్పించారు. ఈ ప్రకారం ప్రథమ మహిళ హోదాలో ప్రభుత్వపరంగా అన్ని గౌరవమర్యాదలు ఆమెకు అందుతాయి. అయితే ఇప్పుడు జాతీయ అసెంబ్లీకి ఎన్నికయి నందున ఆమెకు ఈప్రథమ మహిళ హోదా కొనసాగించవచ్చా అన్నది ఇప్పుడు నలుగుతున్న ప్రశ్న. జోడు పదవుల్లో కొనసాగడం సబబేనా అని పీపుల్స్ పార్టీలోనే నేతల మధ్య చర్చనడు స్తోంది. అందరూ ఊహిం చినట్లుగానే ఆసీఫా అతిపిన్న వయసులో జాతీయ అసెంబ్లీకి ఏక గ్రీవంగా ఎన్నికయింది. ప్రథమ మహిళ హోదా రావాలంటే పార్లమెంటుకు ఎన్నిక అవ్వాలన్న నిర్బంధనిబంధనలేమీ లేవు. మరి ఇపుడు ప్రథమ మహిళహోదా కొనసాగిస్తారా లేక ఆసీఫా స్వచ్ఛందంగానే ఉపసంహరించుకుంటారా అన్నది తేలాల్సి ఉంది. ●

# ఎన్నికల ప్రచారంలో సోషల్ మీడియా

**మోటె చిరంజీవి**

గతంలో ఎన్నికలు అంటే ప్రచార సభలు, పాదయాత్రలు, సమావేశాలు ఏర్పాటు చేసేవారు. ఇంటింటికి తిరిగే కార్యక్రమాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చేవారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటును అభ్యర్థించేవారు. మారుతున్న కాలానుగుణంగా ఇది వరకు లాగా రోడ్ల మీద ఊర్లలో కంటే సోషల్ మీడియాలోనే ఎక్కువ ప్రచారం చేసి ఓటరుకు దగ్గర కావడానికి ప్రధాన మార్గాలుగా సామాజిక మాధ్యమాలను ఎంచుకున్నాయి రాజకీయ పార్టీలు. ప్రతి పక్షాలపై విమర్శలు కురిపించడానికి, సొంత డబ్బా కొట్టుకోవడానికి ప్రత్యర్థులు చేసే ఆరోపణలు తిప్పికొట్టడానికి అభ్యర్థులు సోషల్ మీడియాను వాడుతున్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, టెలిగ్రామ్, స్కైపులాంటి అనేక యాప్‌లను డౌన్లోడ్ చేసి వినియోగిస్తున్నారు. తమ తరఫున పని చేయడానికి సోషల్ మీడియాను క్యాంపెనర్లుగా వినియోగిస్తున్నారు. పార్టీల పరంగా వార్ రూమ్‌లను ఏర్పాటు చేసి, అన్ని మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల్లో ఎట్లైనా గెలవాలన్న లక్ష్యంతో తమ ప్రత్యర్థులపై నేతలు నిరాధార ఆరోపణలు సోషల్ మీడియా వేదికగా చెప్పడానికి వీలుంటుంది. అదే విధంగా ఎన్నికల్లో ఎట్లా అయినా గెలవాలి అన్న లక్ష్యంతో ఫొటోలు, వీడియోలను మార్ఫింగ్ చేయడం, ఫేక్ పత్రాలు సృష్టించడం వంటి వాటిని వివిధ గ్రూపులకు పంపుతున్నారు. సోషల్ మీడియా ఇప్పుడు రాజకీయ పార్టీల ప్రచారంలో కీలకంగా మారింది. అభ్యర్థుల గెలుపోటములను శాసించే స్థాయికి ఎదిగింది. సమాచారం సెకన్లలో లక్షలాది మందిని చేరుతుండటంతో ఇప్పుడు పార్టీలన్నీ సామాజిక మాధ్యామాల వైపు చూస్తున్నాయి. ముఖ్యంగా ఆశావాహులు ప్రత్యేకంగా వారి ప్రచారానికి సంబంధించిన సోషల్ మీడియా డెస్కులు ఏర్పాటు చేసుకొని, రోజువారీ ప్రచార వివరాలు ప్రజలతో మమేకమయ్యే సందర్భాలను సోషల్ మీడియాలో అప్‌డేట్ చేయడానికి అవగాహన ఉన్నవారిని ఉద్యోగాల్లో చేర్చుకుంటున్నారు. అభ్యర్థికి పాజిటివ్ అంశాలను జత చేస్తూ, సోషల్ మీడియాలో వీడియోలను రూపొందించి షేర్ చేయడానికి వీడియో ఎడిటర్లు, ప్రతిపక్షాల విమర్శలకు కౌంటర్లు, కంటెంట్ రైటర్లను నియమించుకుంటున్నారు. డిజిటల్ మీడియా అనేది ఎలక్ట్రానిక్ డిజిటల్ మెషీన్లు లేదా పరికరాల ద్వారా ప్రాసెస్ చేయగల, విశ్లేషించబడిన, నిల్వ చేయగల, పంపిణీ చేయగల ఏ రకమైన మీడియా అయినా డిజిటల్ మీడియా అంటారు. డిజిటల్ మీడియా అనేది ఎలక్ట్రానిక్ మీడియా, మొబైల్ ఫోన్‌లు, కంప్యూటర్‌లు,పాడ్ క్యాస్ట్‌లు, అప్లికేషన్‌లు మొదలైన డిజిటల్ ఫ్లాట్ ఫారమ్‌ల ద్వారా అందించబడే కంటెంట్ ప్రమోషన్‌లను కవర్ చేసే ఒక రకమైన మీడియా,కంపెనీలు, వ్యక్తులు, సమాచార మూలం, వినోదం, ఆటలు, వ్యాపారం మొదలైన వివిధ ప్రయోజనాల కోసం డిజిటల్ మీడియాను ఉపయోగిస్తున్నారు. ఇది వ్యాపార దృక్కోణం నుండి చాలా ఉపయోగకరమైన ఫ్లాట్‌ఫారమ్‌ను అందిస్తుంది. మెజారిటీ కస్టమర్లు ఇప్పుడు డిజిటల్ మీడియాను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. కొన్ని పరిశ్రమ రంగాలలో, ఈ సంఖ్య వ్యాపార దృక్కోణం నుండి చాలా ఎక్కువగా ఉంటుంది, డిజిటల్ మీడియాను అర్థం చేసుకోవడం, ఉపయోగించడం చాలా ముఖ్యమైనది. డిజిటల్ యుగంలో మీడియా కీలక పాత్ర పోషిస్తున్నది. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో కూడా సోషల్ మీడియా కొత్త ట్రెండ్ సెట్ చేస్తోంది. ప్రతి పార్టీ, వారి అభ్యర్థి సోషల్ టీంలను ఏర్పాటు చేసుకోవాల్సిన అనివార్యత ఏర్పడింది.ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ప్రచారంలో యాక్టివ్‌గా



ఉండగానికి పార్టీలు అభ్యర్థులు ప్రయత్నిస్తున్నారు.ఓటర్లను ప్రభావితం చేయడానికి క్రియేటివ్ కంటెంట్‌తో ప్రచారం చేస్తున్నారు. ప్రధానంగా ఒక పార్టీ అభ్యర్థి తన ప్రచారంలో భాగంగా ఒక గ్రామంలో వెళ్లి మాట్లాడితే,కేవలం ఆ గ్రామ ప్రజలే కాకుండా యూట్యూబ్,ఫేస్‌బుక్‌ల లైవ్ స్ట్రీమింగ్ ద్వారా డిజిటల్ ప్రచారం సాగిస్తున్నారు. అధికార పార్టీ అభ్యర్థులు తాము చేసిన అభివృద్ధి, కేవలం ఆ గ్రామ ప్రజలే కాకుండా యూట్యూబ్,ఫేస్‌బుక్‌ల లైవ్ స్ట్రీమింగ్ ద్వారా డిజిటల్ ప్రచారం సాగిస్తున్నారు. అధికార పార్టీ అభ్యర్థులు తాము చేసిన అభివృద్ధి,సంక్షేమ డాక్యుమెంటరీ రూపంలో ప్రజలకు చేరవేయడానికి ప్రయత్నిస్తుంటే, ప్రతి పక్ష పార్టీ నేతలు తమ పార్టీ మ్యానిఫెస్టోను, తాను గెలిస్తే ఏం చేస్తానో సోషల్ మీడియా వేదికద్వారా పబ్లిసిటీచేస్తున్నారు.ప్రత్యర్థులు ఏమైనా మాటలు తప్పుగా మాట్లా డినప్పుడు, చేయరాని హావభావాలను వ్యక్తపరిచినపుడు నిమిషాల్లో ఈ వీడియోను ఎడిట్ చేసి సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తూ తిప్పుతున్నారు. దీంతో గతంలో మాదిరిగా కాకుండా అభ్యర్థులు చాలా జాగ్రత్తగా మాట్లాడాల్సిన అవసరాన్ని సోషల్ మీడియా తీసుకువచ్చింది. పెరుగుతున్న సాంకేతిక, యంత్రాలపై ఆధారపడటం వలన యంత్రాలతో మన పరస్పర చర్య పెరుగుతోంది, అందువల్ల ప్రతి ఒక్కరి జీవితంలో డిజిటల్ మీడియా పాత్ర కూడా పెరుగుతోంది. ప్రతి నిమిషానికి డిజిటల్ సోర్సెస్‌లో కొత్తదనం జోడిస్తుంది, ఈ సమాచారాన్ని అన్వేషించే యూజర్ బేస్ కూడా పెరుగుతోంది. గత దశాబ్దంలో రాబోయే రేడియో స్టేషన్‌లు, రీటైల్ వెబ్‌సైట్‌లు, లాజిస్టిక్ కంపెనీలు, సెర్చ్ ఇంజన్‌లు మొదలైన డిజిటల్ ఫ్లాట్ ఫారమ్‌ల ఆధారంగా వ్యాపారాలు గణనీయంగా పెరిగాయి, డిజిటల్ ప్లాట్ ఫారమ్‌లలో మార్కెటింగ్ వినియోగం పెరుగుతోంది. అనేక సామాజిక మాధ్యమాల వేదికగా ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే అందరూ ఎమ్మెల్యే టికెట్ పొందిన వారు సోషల్ మీడియాలో తమకు టికెట్ ఇచ్చిన పార్టీలకు మద్దతు ఇవ్వాలని పోస్టులు వైరల్ చేసుకుంటున్నారు. అభ్యర్థులు తమకు మద్దతుగా ప్రచారం చేయాలని అత్యధికంగా ఫాలోవర్స్ ఉన్న పేజీ నిర్వాహకులను సంప్రదిస్తున్నారు. లక్ష సబ్‌స్క్రైబర్స్ ఉన్న యూట్యూబ్ పేజీకి ఒక ధర,ఆపై ఉన్న పేజీలకు ఓ ధరను నిర్ణయిస్తూ వారి మద్దతు కూడగట్టుకుంటున్నారు. ఇప్పటికే వార్త కంటెంట్‌తో సబ్‌స్క్రైబర్స్ ఉన్న యూట్యూబ్ పేజీలకు మరింత డిమాండ్ పెరిగింది. అభ్యర్థిప్రచారం నుంచి ఎన్నికలు పూర్తయ్యేవరకు కంటెంట్ సృష్టించి వీడియోలు ప్రసారంచేసి అభ్యర్థికి ఆదరణవచ్చేలా యాక్టివిటీ అంతా సోషల్‌మీడియా నిర్వాహకులే చూసుకుంటున్నారు. మొత్తంగా ఎన్నికలప్రచారం సోషల్ మీడియాలో కౌంటర్ ఎటాక్‌లతో జోరందుకోనుంది.చాలామంది టీనేజర్లు రోజూ (పేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, యూట్యూబ్, వైన్, స్నాప్ చాట్, వీడియో గేమ్‌లలో సహా) ఏదో ఒక రకమైన ఆన్‌లైన్ మీడియాలో నిమగ్నమైపోతున్నారు. టీమ్ సోషల్ మీడియా వ్యసనం వల్ల అధిక మీడియా వినియోగం మొదలైంది. పెరుగుతున్న మంచి అనుభూతి నిచ్చే మార్గంగా సోషల్ మీడియాపై అందరూ ఆధారపడటం వల్ల వేగంగా దుష్ప్రభావం మొదలైంది. చెడు పరిణామాలకు తావివ్వకుండా మంచి వాటికే సోషల్ మీడియాను, డిజిటల్ మీడియాను వాడాలని ఆశిద్దాం. ●

# గుజరాత్‌లోనూ అభ్యర్థులకు తప్పని అసమ్మతిపోరు

## ఐదు నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చాలని డిమాండ్

**అహ్మదాబాద్, మార్చి 30:** గుజరాత్‌లోని ఐదు నియోజకవర్గాల్లో బిజెపి అంతర్గత వివాదాలతో సతమతమవుతోంది. మొత్తం 26లోక్ సభ స్థానాలకుగాను ఐదు స్థానాల్లో బిజెపి లుకలుకలు బయటపడుతున్నాయి. గడచిన 22 ఏళ్లలో మొట్టమొదటిసారి బిజెపి తన సొంతపార్టీ కేడర్ నుంచే నిరసనలు ఎదుర్కొంటున్నది. ఒక నియోజకవర్గంలో నిరసన ఎదురయితే ఆప్రభావం మరో ఆరు నియోజకవర్గాలపై చూపిస్తోందని హైకమాండ్ ఆందోళన పడుతోంది. సబర్‌కాంత, రాజ్‌కోట్, వదోదర, వల్సాద్ జిల్లాల్లో ఈ పరిస్థితులు ఎక్కువ ఉన్నాయి. ప్రత్యేకించి జునాగఢ్ నియోజకవర్గానికి సంబంధించి వెంటనే అభ్యర్థిని మార్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బిజెపి చీఫ్ సిఆర్‌పాటిల్‌కు లేఖరాసినట్లు తెలుస్తోంది. జనసంఘ్ కార్యకర్త పేరిట వచ్చిన ఆ లేఖలో బిజెపి అభ్యర్థి రాజేష్ చుదాస్మాకు సం బంధించి అనేక అంశాలను ప్రస్తావించినట్లు సమాచారం. నియోజకవర్గంలో ఒక్క చిన్నపని



కూడా చేయలేదని, లబ్దిదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను కూడా చేరవేయలేక పోయారని వివరించారు. అభ్యర్థిపరంగా ఇతరత్రా అనేక సమస్యలుకూడాప్రస్తావించారు. అలాగే వదోదరలో స్థానికులు రంజన్‌భట్ అభ్యర్థిత్వాన్నిమార్చడంపై తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కొత్త అభ్యర్థిని ప్రకటించాలని కోరుతున్నారు. డాక్టర్ హేమంగ్‌జోషి స్థానికేతరుడని ఆతనికి ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. వదోదరలో మొదటిసారి మహిళా శక్తిని అవమానించారని, మొదటిసారి టికెట్ ఇచ్చి ఆపై ఉపసంహరింపచేసారని పార్టీకి ఇపుడున్న అభ్యర్థి ఏం చేసారని వారుప్రశ్నించారు. అదేవిధంగా సబర్‌కాంతలో కూడా ఇలాగే నిరసన వ్యక్తం అవుతోంది. ముఖ్యమంత్రి నివాసంలో సమావేశం అయి ఈ నియోజకవర్గ అభ్యర్థిని ఖరారు చేయనున్నారు. ముందురోజు హోంమంత్రి హర్ష్‌సంఘ్వి సబర్‌కాంత ప్రాంత సందర్శనకు వెళ్లగా తీవ్రనిరసన ఎదురయింది. బిజెపి నామినేట్‌చేసిన షోబనా బెన్ బరైయ్యా అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇందుకు సంబంధించి హోంమంత్రి రాష్ట్ర అధ్యక్షుడు, ముఖ్యమంత్రికిసైతం నివేదిక ఇచ్చినట్లు తెలుస్తోంది. మరో బిజెపి అభ్యర్థి రూపాలా రాజ్‌కోట్‌నుంచి పోటీలో ఉన్నారు. కొందరు పార్టీ కార్యకర్తలు రాజ్‌పుట్ తెగపై అనవసర వ్యాఖ్యలుచేయడంతో తీవ్ర నిరసనలు ఎదురవుతున్నాయి. రూపాలా రెండుసార్లు క్షమాపణలు చెప్పినా ఆతెగ ఓటర్లు ఆయన్ను వెంటనే మార్చాలని పట్టుబడుతున్నారు. గాంధీనగర్ కలెక్టర్‌కు రాజ్‌పుత్ సంఘం ఒక వినతిపత్రం ఇస్తూ తమ డిమాండ్ పరిశీలించాలని కోరారు. కర్ణిసేన నాయకుడు రాజ్‌షెకావత్ ఈమేరకు బిజెపికి రాజీనామా చేసారు. క్షత్రియ ఓట్లు గుజరాత్ ఓటుబ్యాంకులో 17శాతం వరకూ ఉంటాయి. రాజ్‌కోట్ నియోజకవర్గంలోనే వీరంతా ఎక్కువమంది ఉన్నారు. సుమారు మూడులక్షల మందికిపైగా ఓటర్లు ఇక్కడ ఉన్నట్లు అంచనా. మరో కేసులో సిఆర్ పాటిల్, ప్రధానిమోడీలకు అనేక సోషల్‌మీడియా సందేశాలు పంపిస్తూ వల్సాద్ అభ్యర్థి ధావల్ పటేల్‌ను మార్చాలన్న డిమాండ్‌లు వెల్లాయి. బిజెపి మాత్రం ఈలేఖలన్నీ ప్రతిపక్షం కుట్ర లేనని, వీరంతా కాంగ్రెస్ కార్యకర్తలని చెపుతూ వాటన్నింటిని కొట్టిపారేసింది.

# రాజీనామాలు ఆమోదించాలంటూ స్వతంత్ర ఎమ్మెల్యేల నిరసన



**సిమ్లా, మార్చి 30:** మా రాజీనామాలను ఆమోదించకుండా కావాలనే జాప్యం చేస్తున్నారని హిమాచల్‌ప్రదేశ్ ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. దేహ్రా ఎమ్మెల్యే హోషియార్‌సింగ్, నలగరా ఎమ్మెల్యే కెఎల్ ఠాకూర్, హమీర్‌పూర్ ఎమ్మెల్యే ఆశీష్ శర్మలు అసెంబ్లీనుంచి రాజీనామాచేసారు. విధాన సభ ఎదుట శనివారం ధర్నా నిర్వహిస్తూ వారి రాజీనామాలను వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేసారు. ముగ్గురు ఎమ్మెల్యేలు విధానసభకు వచ్చి ప్లకార్డులను చేతపట్టుకుని నిరసన ప్రదర్శనచేసారు. ఎలాంటి వత్తిళ్లకు తలొగ్గకుండా మేం అసెంబ్లీనుంచి ఎమ్మెల్యేలుగా రాజీనామాలుచేసామని, మా రాజీనామా పత్రాలను వ్యక్తిగతంగా స్పీకర్‌కు కూడా అందచేసామని ఇప్పటివరకూ ఆమోదం లభించలేదని వారు ఆరోపించారు. జాప్యానికి గల కారణాలను చెప్పాలని, ఈ జాప్యం నివారించి తమ రాజీనామాలు ఆమోదింప చేసుకునేవిధంగా తాము కోర్టుకు వెళతామని స్పష్టంచేసారు. ఈనెల 22వ తేదీనే తాము రాజీనామాచేసామని ఇప్పటివరకూ తమ రాజీనామాలను ఆమోదించలేదని వారు విమర్శించారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటే తమ స్థానాలకు కూడా అసెంబ్లీ ఉప ఎన్నికలు జరుగుతాయని, అదినివారించేందుకే తమ రాజీనామాలను కావాలని జాప్యం చేస్తున్నారన్నారు. ఇటీవలే ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంతో ఆ స్థానాలకు లోక్‌సభతోపాటే అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. ఇపుడు తమ రాజీనామాలను కూడా ఆమోదిస్తే ఉప ఎన్నికలు సార్వత్రిక ఎన్నికలతోపాటే జరుగుతాయని అందుకే స్పీకర్ కావాలనే జాప్యం చేస్తున్నారని పదేపదే విజ్ఞప్తులు చేసినా స్పీకర్ స్పందించడంలేదని వారు ఆరోపించారు. తమకు నోటీసు ఇస్తూ ఒత్తిడిమేరకు రాజీనామా చేస్తున్నారా అని అడుగుతున్నారని, రాజ్యాంగబద్దమైన పదవిలో ఉంటూ స్పీకర్ ఇలా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని హోషియాంసింగ్ ఆరోపించారు.

# కాలేజీ విద్యార్థికి రూ.46కోట్ల పన్ను నోటీసులు

**గ్వాలియర్, మార్చి 30:**మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ విద్యార్థికి రూ. 46కోట్ల పన్ను నోటీసులు రావడం కలకలం రేపింది దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాలేజీ చదువుకునే విద్యార్థి బ్యాంకు ఖాతా నుంచి 46కోట్ల లావాదేవీలు జరిగాయి. దీంతో ఆదాయపు పన్ను అధికారులు నోటీసులు పంపారు. కంగుతిన్న ఆ విద్యార్థి లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు. మధ్యప్రదేశ్‌లో వెలుగు చూసిందీ ఘటన వివరాల్లోకి వెళితే. గ్వాలియర్‌కు చెందని ప్రమోద్ కుమార్ దండోటియా స్థానిక కళాశాలలో చదువుకుంటున్నాడు. ఇటీ,జీఎస్‌టీ నుంచి పన్ను నోటీసులు వచ్చాయి. అతడి బ్యాంక్ ఖాతా నుంచి 46కోట్లలో లావాదేవీలు జరిగాయని అందు పన్ను చెల్లించాలని వారి సారంశం. వెంటనే అతడు అధికారులను సంప్రదించగా తన పాన్‌కార్డుపై ఓ కంపెనీ రిజిస్టర్‌అయినట్లు తెలిసింది. ఈ కంపెనీ 2021నుంచి ముంబయి, ఢిల్లీ వేదికగా కార్యకలాపాలు సాగించిందని తెలుసుకున్న అతడు వెంటే పోలీసుకు ఫిర్యాదుచేశాడు. లావాదేవీలకు తనకు ఎలాంటి సంబంధం లేదని ఆ కంపెనీ గూర్చి తనకు తెలియదని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఆ విద్యార్థి పాన్ కార్డును గుర్తుతెలియని వ్యక్తులు దుర్వినియోగం చేసి కంపెనీని రిజస్టర్ చేశారు. ఆ తర్వాత బ్యాంక్ అకౌంట్‌నుంచి కోట్లలో లావాదేవీలు జరిగాయి' దీనిపై దర్యాప్తు కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.

# మోడీ కళ్లు కూడా ఆయన కన్నీళ్లను నమ్మవు..

## ప్రధానిపై తీవ్ర విమర్శలు చేసిన తమిళనాడు సిఎం స్టాలిన్

**చెన్నై, మార్చి 30:** బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని మరోసారి గెలపించుకుని కేంద్రంలో హ్యాట్రిక్ కొట్టాలని ప్రధాని నరేంద్రమోడీ, కాషాయ దళం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగానే ఈసారి బిజెపి 370కిపైగా సీట్లు, ఎన్డీఏ 400పైగా స్థానాలు దక్కించుకుటుందని ధీమా వ్యకనతం చేస్తున్నారు. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో సుదీర్ఘ పర్యటనలు చేస్తున్న ప్రధాని మోడీ ఎన్డీఏ కూటమి ప్రచార బాధ్యతలను తన భుజాలపై వేసుకుని విస్తృతంగా ఓటర్ల వద్దకు వెళు తున్నారు. తన ప్రసంగాల్లో కాంగ్రెస్ సహా దేశంలోని ప్రతిపక్ష పార్టీలన్నింటినీ తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రధాని మోడీ విమర్శలకు ఆ పార్టీలు కూడా గట్టిగానే కౌంటర్ ఇస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రధాని మోడీపై తాజాగా తమిళనాడు సిఎం, డిఎంకె అధినేత ఎంకెస్టాలిన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. నరేంద్రమోడీ కళ్లు ఆయన కన్నీళ్లను నమ్మవు అంటూ ఎంకె స్టాలిన్ ప్రధానిపై విరుచుకుపడ్డారు. తమిళభాషను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఈ సందర్భంగా స్టాలిన్ తీవ్ర ఆరోపణలు చేశారు.



గతంలో తమిళనాడు పర్యటనకు వచ్చిన సమయంలో ఇంగ్లీష్‌లో మాట్లాడే ప్రధాని ఇప్పుడు ఎందుకు హిందీలో మాట్లాడారని స్టాలిన్ ప్రశ్నించారు. తనకు తమిళం ఎలా మాట్లాడాలో తెలియనందుకు తాను పశ్చాత్తాపపడుతున్నానని ప్రధాని మోడీ అన్నారని ట్విటర్‌లో స్టాలిన్ పేర్కొన్నారు. ఇక్కడి అందమైన తమిళపదం వనోలిని హిందీ పదం ఆకాశవాణిగా మార్చుతున్నట్లు నిన్నటి వార్తలు చెబుతున్నాయని తెలిపారు. ప్రధాని కన్నీటిని కూడా మోడీ కళ్లు నమ్మవని, అలాంటి తమిళనాడు ప్రజలు ఎలా నమ్ముతారన్నారు. మీరు మీ ఒక కంటిని పొడుచుకుంటూ మరో కంటితో కన్నీరు కారుస్తున్నారని ఇది ఎలాంటి తమిళ ప్రేమ అంటూ స్టాలిన్ ట్వీట్ చేశారు. దక్షిణాదిపై హిందీ భాషను కేంద్రం, ప్రధాని నరేంద్ర మోడీ రుద్దుతోందని ఇప్పటికే ఎన్నోసార్లు డిఎంకె పార్టీ, స్టాలిన్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రతిచోట హిందీ, ఎందులోనైనా హిందీ అనే దాన్ని నరేంద్ర మోడీ సర్కార్ అవలంభించడం దురదృష్టకరమని ఆరోపించారు.

2019లో తమిళనాడు నుంచి వచ్చే విమానాల్లో ప్రకటనల కోసం తమిళ భాషను వాడుతామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రధానిని స్టాలిన్ ప్రశ్నించారు. విమానాలు పక్కన పెడితే తమిళనాడులోని ఎయిర్‌పోర్టుల్లో భద్రతా సిబ్బందికి కూడా తమిళం, ఇంగ్లీష్ తెలియడంలేదని తన ట్వీట్‌లో ఆరోపించారు. కులం, మతం, భాష ఆధారంగా ప్రజలను విభజించాలని బిజెపి, ప్రధాని మోడీ చూస్తున్నారని సిఎం మండిపడ్డారు. దేశంలో ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం రావాలంటే ఇండియా కూటమికి ఓటేసి గెలిపించాలని ఈ సందర్భంగా స్టాలిన్ పిలుపునిచ్చారు.

# అప్పు రూ.205 లక్షల కోట్లకు పెంచేశారు..

## ప్రియాంక గాంధీ నిశిత విమర్శ

**న్యూఢిల్లీ,మార్చి 30:** దేశ ప్రజలను ఎందుకు అప్పుల ఊబిలోకి నెట్టివేస్తున్నారని ప్రియాంకా గాంధీ ప్రశ్నించారు. నిరుద్యోగం,ద్రవ్యోల్బణం, ఆర్థిక సంక్షోభం పెరుగుతున్నట్లు ఆమె చెప్పారు. 2014 వరకు దేశం చేసిన అప్పు 55 లక్షల కోట్లు మాత్రమే అని, కానీ గడిచిన పదేళ్లలో మోడీ సర్కారు ఆ రుణాన్ని 205 లక్షల కోట్లకు చేర్చినట్లు ప్రియాంకా ఆరోపించారు. బీజేపీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం 14 లక్షల కోట్ల రుణం తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోందని, ఆ ప్రతిపాదనలను కాంగ్రెస్ నేత ప్రియాంకా



గాంధీ వద్రా తప్పు పట్టారు.దేశ ప్రజలను ఎందుకు అప్పుల ఊబిలోకి నెట్టివేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక సంక్షోభం పెరుగుతున్నట్లు ఆమె చెప్పారు. ఆర్థిక లోటును పూడ్చేందుకు సెక్యూర్టీలను జారీచేసి రాబోయే ఆర్థిక సంవత్సరానికి సుమారు 14.13లక్షల కోట్ల రుణం తీసుకోనున్నట్లు ఆమె చెప్పారు. ఆర్థిక లోటును పూడ్చేందుకు సెక్యూరిలను జారీ చేసి రాబోయే ఆర్థిక సంవత్సరానికి సుమారు 14.13 లక్షల కోట్ల రుణం తీసుకోనున్నట్లు ఇటీవల బడ్జెట్ ప్రసంగంలో మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఆ విషయాన్ని ప్రియాంకా గాంధీ తన ఎక్స్‌అకౌంట్‌లో ప్రశ్నించారు. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరానికి 14 లక్షల అప్పు తీసుకోవాలని ఆర్థికశాఖ ప్రతిపాదించిందని, ఎందుకోసం ఆ డబ్బు అని ప్రియాంక ప్రశ్నించారు. స్వతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2014 వరకు దేశం చేసిన అప్పు 55 లక్షల కోట్లు మాత్రమే అని, కానీ గడిచిన పదేళ్లలో మోడీ సర్కారు ఆ రుణాన్ని 205 లక్షల కోట్లకు చేర్చినట్లు ప్రియాంకా ఆరోపించారు. అంటే మోడీ సర్కారు గత పదేళ్లలో సుమారు 150 లక్షల కోట్లుఅప్పు చేసినట్లు తెలిపారు. దేశంలోని ప్రతి పౌరుడిపై 1.5 లక్షల అప్పు ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు.

# లోక్‌సభ బరిలో 15 మంది మాజీ సిఎంలు

### ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా!



**న్యూఢిల్లీ, మార్చి 30:** ప్రస్తుతం దేశంలో లోక్‌సభ ఎన్నికల హడావుడి నెలకొంది. అత్యధిక సీట్లు సాధించాలని పార్టీలన్నీ విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే గెలుపు గుర్రాలకే సీట్లు కేటాయిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కీలకమైన స్థానాల్లో గట్టి అభ్యర్థులను బరిలోకి దింపుతున్నాయి. ఇందులో భాగంగానే ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రులను జాతీయ పార్టీలు రంగంలోకి దించుతున్నాయి. ఈ క్రమంలోనే మొత్తం 15 మంది మాజీ సిఎంలు ఈసారి లోక్‌సభకు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. వీరిలో 12 మంది ఎన్డీఏ కూటమి నుంచి ఉండగా ఇండియా కూటమి నుంచి ముగ్గురు మాజీ ముఖ్యమంత్రులు ఉన్నారు. ఎన్డీఏ కూటమి నుంచి పోటీలో ఉన్న వారిలో ఉమ్మడి రాష్ట్రానికి చెందిన సిఎం కూడా ఉండటం గమనార్హం. వీరిలో అత్యధిక కాలం సిఎంగా పనిచేసిన మధ్యప్రదేశ్ మాజీ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, అతి తక్కువగా ఒక్కరోజు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఉత్తరప్రదేశ్ సిఎం జగదాంబికా పాల్ ఉన్నారు. బిజెపి సీనియర్‌నేత, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, విదిషా లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఈయనే కాకుండా అస్సాం మాజీ సిఎం సర్బానంద సోనోవాల్ కూడా లోక్‌సభ బరిలో ఉన్నారు. త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లవ్‌దేవ్, ఉత్తరాఖండ్ మాజీ సిఎం త్రివేంద్రసింగ్ రావత్, హర్యానా మాజీ ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, జార్ఖండ్ మాజీ సిఎంగా అర్జున్‌ముండా, ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. గతంలో కర్ణాటక ముఖ్యమంత్రులుగా పనిచేసిన జగదీష్‌శెట్టర్, బసవరాజ్ బొమ్మైలు కూడా ఈసారి ఎంపిలుగా పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ముఖ్యమంత్రులుగా పనిచేసిన మధ్యప్రదేశ్ మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్, చత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్‌లు కూడా ఈసారి లోక్‌సభకు పోటీ పడుతున్నారు. అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన నబంతుకి కూడా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. కర్ణాటక మాజీ సిఎం కుమారస్వామి, ఆ రాష్ట్రంలో ఒకసారి బిజెపి, మరోసారి కాంగ్రెస్ మద్దతుతో సిఎంగా పనిచేశారు. ప్రస్తుతం కర్ణాటకలో బిజెపి, జెడిఎస్ పొత్తులో భాగంగా ఆయన మండ్య నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. దీంతో బిజెపి సిటింగ్ ఎంపి సుమలతకు హైకమాండ్ మొండిచేయి ఇచ్చింది. ప్రస్తుతం సర్బానంద సోనోవాలో, బిప్లబ్‌కుమార్‌దేవ్, దిగ్విజేసింగ్‌లు రాజ్యసభ ఎంపిలుగా ఉన్నారు. అయినప్పటికీ ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వారి పార్టీలు, వారిని లోక్‌సభ బరిలోకి దింపాయి. ఇక రాజ్‌నాథ్‌సింగ్, జగదాంబికా పాల్, అర్జున్‌ముండా ప్రస్తుతం లోక్‌సభ సభ్యులుగా ఉండగా మరోసారి ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. మిగిలినవారంతా కొత్తగా ఈసారి ఎన్నికల్లో తలపడుతున్నారు. ఇక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ తరఫున పని చేసిన నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కూడా బిజెపిలో చేరి ప్రస్తుతం లోక్‌సభకు పోటీ చేస్తున్నారు. రాష్ట్ర విభజన కారణంగా కాంగ్రెస్ పార్టీతో పాటు, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి జైసమైక్యాంధ్ర పేరుతో సొంత పార్టీ పెట్టిన కిరణ్ కుమార్డ్డి 2014 ఎన్నికల్లో ఆ పార్టీ ఘోర పరాజయం పాలయింది. అనంతరం 2018లో తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. ఆ తర్వాత గతేడాది ఏప్రిల్‌లో బిజెపిలో చేరారు.

# అరుణాచల్‌ప్రదేశ్‌లో 10 మంది ఎన్నిక ఏకగ్రీవం

**ఇటానగర్, మార్చి 30:** అరుణాచల్ ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగక ముందే 10 మంది ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌ల ఉపసంహరణ గడువు ఇవాళ్టితో ముగిసింది. నామినేషన్‌ల గడువు ముగిసిన తర్వాత రాష్ట్రంలోని మొత్తం 60 స్థానాలకుగాను 10 స్థానాల్లో కేవలం ఒక్కొక్క నామినేషన్ మాత్రమే ఉన్నాయి. ఆ పది మందిలో అందరూ బిజెపి అభ్యర్థులే ఉన్నారు. దాంతో ఆయా నియోజకవర్గాలలో వారు ఎమ్మెల్యేలుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఇలా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్యేల్లో అరు



ణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ, ఉప ముఖ్యమంత్రి చౌనా మెయిన్ కూడా ఉన్నారు.

సీఎం ఖండూ ముక్తో అసెంబ్లీ స్థానం నుంచి, డిప్యూటీసిఎం చౌనా మెయిన్ చౌఖామ్ అసెంబ్లీ స్థానం నుంచి నామినేషన్‌లు వేశారు.

ఇక ఏకగ్రీవంగా ఎన్నికైన మిగతా 8 మందిలో సగలీ అసెంబ్లీ స్థానం నుంచి రతుటెకీ, తాలీ నుంచి జిక్కి టకో, తలిహా నుంచి న్యాటో రుకమ్, రోయింగ్ నుంచి ముట్చు మితి, జిరో హపోలీ నుంచి హేగ్ అప్పా, ఇటానగర్ నుంచి టెకి కసో, బొండిలా నుంచి డోంగ్రు సియోంగియూ, హయులియాంగ్ నుంచి దసంగ్లూ ఫుల్ ఉన్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో తొలి విడత లోక్‌సభ ఎన్నికలతో పాటే ఏప్రిల్ 19న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది.

# రాజ్‌నాథ్ అధ్యక్షతన బిజెపి మేనిఫెస్టో కమిటీ

## కన్వీనర్‌గా నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, మార్చి 30:** సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దేశంలో అన్ని పార్టీలు కృషి చేస్తున్నాయి. ఈ తరుణంలో భారతీయ జనతాపార్టీ రాజ్‌న్ సింగ్ అధ్యక్షుడిగా ఎన్నికల మేనిఫెస్టో కమిటీ ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించిన జాబితా నెట్టింట్లో వైరల్ అవుతుంది. బీజేపీ మూడసారి అధికారంలోకి రావాలని ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఎన్నికల మేనిఫెస్టో ప్యానెల్ కన్వీనర్‌గా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను నియమించగా, వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ కో-కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. 27మంది సభ్యుల ఎన్నికల మేనిఫెస్టో కమిటీలో కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, అశ్విన్ వైష్ణవ్, స్మృతి ఇరానీ, రాజీవ్‌చంద్రశేఖర్, కిరణ్ రిజిజు, అర్జున్ ముండా



తదితరులు సభ్యులుగా ఉన్నారు.ఈ జాబితాలో అర్జున్ రామ్‌మేఘ్వాల్, భూపేందర్ పటేల్, శివరాజ్‌సింగ్ చౌహాన్, మోహన్‌యాదవ్, వసుంధర రాజే, రవిశంకర్ ప్రసాద్‌లు ఎన్నికల మేనిఫెస్టో కమిటీలో సభ్యులుగా ఉన్నారు. వీరితో పాటు అస్సాంముఖ్యమంత్రి హింతబిస్వా శర్మ కూడా జాబితాలో స్థానం సంపాదించుకున్నారు.

# ఇజ్రాయెల్‌కు అమెరికా రెండు వేల బాంబులు



**న్యూయార్క్, మార్చి 30:** ఇజ్రాయెల్ దళాలు గాజాలోని రఫాపై సైనిక దాడులతో విరుచుకుపడుతున్న సమయంలో అమెరికా కొత్త ఆయుధ ప్యాకెజీలో భాగంగా ఇజ్రాయెల్‌కు రెండు వేలకు పైగా బాంబులు,ఫైటర్ జెట్‌లను సరఫరా చేసినట్లుగా అంతర్జాతీయ నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచ దేశాలతో సహా అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది. అయినప్పటికీ తన మిత్రదేశమైన ఇజ్రాయెల్‌కు యుద్ధంలో సహాయ సహకారాలు అందిస్తూనే ఉంది. తాజాగా కొత్త ఆయుధ ప్యాకేజీలో భాగంగా ఇజ్రాయెల్‌కు రెండువేలకుప పైగా బాంబులు, ఫైటర్ జెట్‌లను సరఫరా చేసినట్లు అంతర్జాతీయ నివేదికలు వెల్లడిస్తున్నాయి. అంతేకాకుండా వార్షిక సైనిక సహాయంగా 3.8 బిలియన్ డాలర్లను అందజేసింది. కాగా ఇజ్రాయెల్‌కు ఆయుధాల బదిలీపై వైట్‌హౌస్ స్పందించలేదు. వాషింగ్టన్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం కూడా ఈ విషయంపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. గతేడాది అక్టోబరు 7న దక్షిణ ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి ప్రతీకారంగా గాజాలో ఇజ్రాయెల్ సైనికులు చేపట్టిన అవమానవీయ దాడులపై అంతర్జాతీయంగా విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో అమెరికా ఇజ్రాయెల్‌కు ఆయుధాలు సరఫరా చేయడం విమర్శలకు దారి తీసింది.గాజాపై జరిగిన దాడుల్లో ఇప్పటి వరకూ 32,000మంది వ్యక్తులు మరణించినట్లు పాలస్తీనా ఆరోగ్యమంత్రిత్వశాఖ పేర్కొంది.గాజా తక్షణ కాల్పుల విరమణను కోరే తీర్మాణంపై ఓటింగ్‌కు అమెరికా దూరంగా ఉంది. ఇజ్రాయెల్‌కు సైనిక నిధులు నిలిపి వేయాలని డెమొక్రటిక్ పార్టీలోని కొందరు సభ్యులు జో బైడెన్‌ను కోరిన ప్రభుత్వం వాటిని పెడచెవిన పెట్టింది. గాజలో కొనసాగుతున్న సంఘర్షణ. ఇజ్రాయెల్ సైనిక దాడికి అమెరికా మద్దతివ్వడంతో అనేక మంది అరబ్ మంది అరబ్ అమెరకన్లు బాధపడుతున్నారని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ బైడెన్ అంగీకరించారు.

# మద్యం కేసు: మరో ఆప్ మంత్రిని ప్రశ్నించిన ఇడి


**న్యూఢిల్లీ:** ఢిల్లీ మద్యం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన మరో మంత్రి అశోక్‌గెహ్లోత్‌ను ఈడీ శనివారం విచారించింది. దేశరాజధానిలో మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ కేజ్రీవాల్‌ను కస్టడీలోకి తీసుకోగా.. తాజాగా మరోమంత్రికి సమన్లు జారీ అయ్యాయి.ఢిల్లీ మంత్రి కైలాశ్ గహ్లోత్‌కు ఈడీ శనివారం నోటీసులిచ్చింది. విచారణ నిమిత్తం ఈ రోజే దర్యాప్తు ఎదుట హాజరు కవాలని ఆదేశించింది. దీంతో ఆయన ఈడీ కార్యాలయానికి వెల్లారు. కేసుకు సంబంధించిన సంస్థ ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. దీంతో ఆయన ఈడీ కార్యాలయానికి వెళ్లారు. కసుకు సంబంధించిన మంత్రి ప్రశ్నించిన ఈడీ అధికారులు. ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేసినట్లు తెలుస్తోంది. గహ్లోత్ ప్రస్తుతం కేజ్రీవాల్ కేబినెట్‌లో హోం, రవాణా, న్యాయశాఖ మంత్రిగా ఉన్నారు. మద్యం విదానంపై ముసాయిదాను తయారు చేసే సమయంలో అప్పటి ఆప్ కమ్యూనికేషన్ ఇంఛార్జ్ విజయ్ నాయర్ గహ్లోత్ అధికారిక నివాసాన్ని వినియోగించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో



మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషం తెలిసిందే. ఏప్రిల్ 1 తో ఆయన కస్టడీ ముగియనుంది. ఇటీవల కోర్టు విచారణ సందర్భంగా జడ్జి అనుమతితో సీఎం స్వయంగా తన వాదనలు వినిపించారు. కేవలం నాలుగు వాంగ్మూలాలతోనే తనను అరెస్టు చేశారని పేర్కొన్నానరు. ఈ కేసులు ఇప్పటికే పలువురు ఆప్ నేతల ఇళ్లల్లో దర్యాప్తు అధికారులు సోదాలు జరిపారు.కస్టడీలోఉన్నప్పటికీ సీంఎం అక్కడి నుంచే పాలన సాగిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల తన సహచర మంత్రులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అయితే, కేజ్రీవాల్‌ను తొలగించాలని తాజాగా ఢిల్లీ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. ఇదే విషయంపై కూడా పిటిషన్ దాఖలవ్వగా న్యాయస్థానం దాన్ని కొట్టివేసింది.

# నాగాలాండ్‌లో ఎన్నికల బహిష్కరణ?

**కొహిమా, మార్చి 30:** లోక్‌సభ ఎన్నికలను నాగాలాండ్‌లోని ఒక వర్గం బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. తూర్పు నాగాలాండ్ పీపుల్స్ ఆర్గనైజేషన్ (ఇఎన్‌పిఒ) రాష్ట్రంలోని ఆరు జిల్లాలను కలిపి ప్రత్యేక పరిపాలన కేంద్రం లేదా రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తూ వస్తోంది. వీటిని నెరవేర్చని పక్షంలో రాష్ట్రంలోని ఏకైక లోక్‌సభ స్థానానికి జరిగే ఎన్నికల్లో పాల్గొనబోమని తేల్చి చెప్పింది. ఇఎన్‌పిఒతో పాటు అపెక్స్ నాగా బాడీ, ఆరు జిల్లాల్లోని దాని అనుబంధ సంస్థలు ప్రత్యేక రాష్ట్రం కోరుతూ గత సంవత్సరం (ఫిబ్రవరి 27) అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిచ్చాయి. అయితే ఆ తరువాత ఈ విషయమై ప్రభుత్వం నుంచి హామీ వచ్చింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సలహాదారు ఎకె మిశ్రా అధ్యక్షతన ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు



నాగాలాంగ్‌ను అనేకసార్లు సందర్శించి, అక్కడి ప్రజలు అభిప్రాయాలను సేకరించారు. మరో వైపు నాగాలాండ్‌లోని తూర్పు ప్రాంత ప్రజలకు స్వయంప్రతిపత్తి ప్రాంతాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి సిఫార్సు చేసిందని నాగాలాండ్ ముఖ్యమంత్రి నీఫియు రియో ఇటీవల తెలిపారు. కాగా ఇఎన్‌పిఒ ఇప్పటికే పబ్లిక్ ఎమర్జెన్సీని ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి ఏ పార్టీకి అనుమతి ఇవ్వబోమని తేల్చిచెప్పింది.

# సునీతా కేజ్రీవాల్‌కు కల్పనా సోరెన్ సంఘీభావం

## ఇండియా కూటమి ర్యాలీకి వస్తానన్న కల్పన

**న్యూఢిల్లీ, మార్చి 30:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి గనుల కేసులో అరెస్టు అయిన హేమంత్‌సోరెన్ భార్య కల్పనా సోరెన్ ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్‌తో భేటీ అయ్యారు. ఆనాడు జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్‌ను ఎలా అరెస్టు చేసారో ఇపుడు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌ను కూడా అదే రీతిలో అరెస్టు చేసారని ఆమె పేర్కొన్నారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో ఇండియా కూటమి నిర్వహించే మెగార్యాలీకి తాను హాజరవుతానని ఆమె ఈసందర్భంగా స్పష్టంచేసారు. తనభర్త హేమంత్‌సోరెన్‌ను జైలుకు పంపించారని, ఇపుడు అరవింద్‌కేజ్రీవాల్‌ను అరెస్టుచేసి జైలుకు పంపించారని ఆమె పేర్కొన్నారు. మా బాధను పరస్పరంపంచుకునేందుకే తాను సునీతాను కలుసుకున్నానని, ఇపుడు ఇద్దరం సమిష్టిగా పోరాటంచేస్తామని, న్యాయం జరిగేంతవరకూ కొనసాగిస్తామని, జార్ఖండ్‌పరంగా సునీతమేడమ్ మాకు సహకారం అందిస్తారని, జార్ఖండ్ మొత్తం కేజ్రీవాల్‌కు అండగా నిలుస్తుందని కల్పానా సోరెన్ వివరించారు.



హేమంత్ సోరెన్‌ను జనవరి 31వ తేదీ అరెస్టుచేసారు. భూకుంభకోణానికి సంబం ధించి ఈడీ అధికారులు అరెస్టులు చేసారు. ఈడీఅరెస్టులు తర్వాత కల్పనాసోరెన్ ముఖ్యమంత్రి అవుతా రని ఊహాగానాలు వచ్చాయి. అయితే అనూ హ్యంగా జార్ఖండ్‌ముక్తిమోర్చా సీనియర్‌నాయకుడు చెంపైసోరెన్ తెరపైకి వచ్చారు. అదేవిధంగా ఇపుడు ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను కూడా ఈడీ అధికారులు అరెస్టులు చేసారు. కేజ్రీవాల్‌గత ఏడాది నవంబరునుంచి ఈడీజారీచేస్తున్నసమన్లను తిరస్కరిస్తూ వచ్చారు. ఈనెల 21వ తేదీ ఈడీ కేజ్రీవాల్‌ను అరెస్టు చేసారు.

# క్రమశిక్షణారాహిత్యాన్ని ఉపేక్షించేది లేదు

### పార్లమెంట్ ఎన్నికల ఫిర్యాదు కమిటీ ఏర్పాటు

### జానా, మహేష్, సంపత్ త్రిసభ్యులుగా కమిటీ

### టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** క్రమశిక్షణ రాహిత్యంను ఉపేక్షించేది లేదని, పార్టీఅంతర్గత వ్యవహారాలు బహిరంగ వేదికలపై చర్చిస్తే తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ఫిర్యాదులు పరిష్కారనికి టిపిసిసి కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మాజీ సిఎల్‌పి నేత జానారెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్,ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్‌లతో త్రిసభ్యకమిటీని టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేంత్‌రెడ్డి ప్రకటించారు.తెలంగాణ ప్రదేశ్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో పార్టీలో ఫిర్యాదులు చేసేందుకు అంతర్గతంగా ఒక వేదిక ఉండాలని కార్యకర్తలు మొదలు కొని నాయకుడు,మంత్రుల వరకు తమ అభ్యంతరాలు అసంతృప్తిని వ్యక్తీకరించి అనుమానాలు నివృత్తి చేసుకోవడానికి, భేదాభిప్రాయం,ఫిర్యాదులు ఇక్కడ నిరభ్యంతరంగా వెల్లడి చేసుకోవచ్చని టిపిసిసి చీఫ్ తెలిపారు.రాష్ట్రంలో నాయకులకు ఎలాంటి ఫిర్యాదు ఉన్నా కమిటి దృష్టికి తీసుకొని రావాలని ముఖ్యమంత్రి కోరారు. ఏలాంటి ఫిర్యాదునైనా వెంటనే పరిష్కారం చూపుతారని ఆయన తెలిపారు.

# పామాయిల్ సాగుకు మలేసియా సహకారం

### మంత్రి తుమ్మలతో ఆ దేశ ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** తెలంగాణలో పామాయిల్ సాగుకు సహాయ, సహకారాలను అందించేందుకు మలేషియా ముందుకు వచ్చింది. హైదరాబాద్‌లో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో శనివారం మలేషియా ప్రతినిధులు భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ తోటల అభివృద్ధికి ఇరు దేశాలు సమన్వయంతో పనిచేసేందుకు వివిధ అంశాలపై చర్చించారు. ఆయిల్‌పామ్ సాగును చేపట్టే తెలంగాణలోని రైతులకు నాణ్యమైన మొక్కలను సరఫరా చేసేందుకు మలేషియా ఆసక్తి చూపిం చింది. ఇందుకు అనుగుణంగా ఇరుదేశాల సమన్వయంలో ఆయిల్ పామ్ కు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం తదితర అంశాలపై ప్రస్తావించారు. అంతేకాకుండా పామాయిల్ సాగులో పెద్దఎత్తున యాంత్రీకరణను ప్రవేశపెట్టడం, బెస్ట్ రికవరీ వచ్చేలా అధు నాతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రాసెసింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయ డంతోపాటు, ఇరుదేశాల మధ్య ఆయిల్‌పామ్ సాగుపరంగా వాణిజ్య అభి వృద్ధికి ఉన్న అవకాశాలను గురించి ఈ భేటీలో చర్చించారు. ఈ సంద ర్భంగా తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగుకు తామ ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని మలేషియా ప్రతినిధులకే మంత్రి వివరించారు అలాగే పామాయిల్ సాగును రైతులకు లాభసాటిగా చేసే ఏ ఒక్క అవకాశాన్ని తమ ప్రభుత్వం వదలుకోదని స్పష్టం చేశారు.

# మాలలపై విషప్రచారం మానుకోవాలి

### మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య, వెంకటేశ్వర్లు, శ్రీధర్‌రావు తదితరులు

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:**ప్రస్తుతం తెలంగాణలో ఒక్క మాల ఎంపికూడా లేదని గత పదిసంవత్సరాల నుంచి కూడా పార్లమెంట్‌లో తెలంగాణనుంచి మాలల ప్రాతినిథ్యం లేదని ఇప్పుడు కాంగ్రెష్ రెండు సీట్లు ఇస్తే మాదిగ సంఘాలు విమర్శించడం తగదని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య అన్నారు. ఈమేరకు శనివారం బంజారాహిల్స్‌లోని జాతీయ కార్యాలయంలో మాల సంఘాల జేఏసీ చైర్మన్ బూర్గుల వెంకటేశ్వర్లు, గోపూజ రమేష్, మన్నే శ్రీధర్‌రావులతో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ మాదిగ సంఘాలు గతం నుంచి ప్రస్తుతం వరకు తెలుగు దేశం ,బిఆర్ఎస్, బిజెపిలకు మద్దతునిచ్చి ఇప్పుడు కాంగ్రెస్‌పార్టీని సీట్లు అడగటం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిననాటి నుంచి నేటివరకు అన్ని రాజకీయపార్టీలు మాదిగలకే ఎక్కువ సీట్లు ఇస్తూ వచ్చాయని అయినా మాలలు ఏరోజు విమర్శించలేదన్నారు. కానీ ఎలాంటి జనాభా లెక్కలు లేకుండా ఆధారాలు లేకుండా మాదిగలు ఎక్కువగా ఉన్నారని, మాలలను తక్కువగా ఉన్నట్లు ప్రచారం చేయడం సరికాదన్నారు. పెద్దపల్లిలో మాలలు ఉపకులాల జనాభా మాదిగలకంటే ఎక్కువగా ఉంటుందన్నారు. అలాగే నాగర్ కర్నూల్‌లో కూడా సమానంగా ఉంటారన్నారు. అలాంటిది ఆసీట్లు మాదిగలకు ఇవ్వమనడం సరికాదన్నారు. గతపదేళ్లుగా వార్డ్ మెంబర్లు మొదలుకుని ఎంపిటిసిలు,జడ్పీటిసిలు, సర్పంచులు, కౌన్సిలర్లు, ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ కార్పొరేషన్ చైర్మన్ల పదవుల్లో అన్నిరకాలుగా మాదిగలు లబ్దిపొందిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు గ్రేటర్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాలుక రాజేష్, ప్రధాన కార్యదర్శి బంగి ఆనంద్, నాయకులు గోకుల్, కళ్యాణ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ టాక్స్ టెర్రరిజం అప్రజాస్వామికం

### ఎఐసిసి అధికార ప్రతినిధి సుజాతపాల్

**హైదరాబాద్, మార్చి 30,ప్రభాతవార్త:** భారత ప్రధానమంత్రి మోడీ టాక్స్‌టెర్రరిజం పాల్పడటం అప్రజాస్వామికం అని ఏఐసిసి అధికార ప్రతినిధి సుజాతపాల్ ఆరోపించారు. శనివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ మతతత్వ బిజెపి నుంచి భారతమాతను కాపాడాలని అందకు పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్‌ను గెలిపించాలని పాల్ అన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ,రాహుల్‌గాంధీ అంటే బయపడుతోందని అందుకే ఐటి ఇడి దాడులు పెంచారని విమర్శించారు. ఎప్పటివో 14.4లక్షల లెక్కలు చూపలేదని ఇడి ఐటిని నోటీసులు జారీ చేసిందని అంతేకాదు 1823.8 కోట్లు ఫైన్ చెల్లించాలని మండపడ్డారు. ఇప్పటికి పార్టీకి సంబంధించిన 130 కోట్లను ఐటి శాఖ ఫ్రీజ్‌చేఇందని ఆర్థికంగా దెబ్బతీసేందుకు చేసిందని విమర్శించారు. బిజెపి 4617కోట్లు పన్నులు చెల్లించాల్సి ఉండగా ఆపార్టీకి ఎందుకు నోటీసులు పంపలేదని సుజాతపాల్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఒక న్యాయం బిజెపిక ఒక న్యాయమా అని ఆమె ప్రశ్నించారు,

# కుట్రపూరితంగానే కెసిఆర్ ధరణికి రూపకల్పన

### చందవెల్లిలో 15వందల ఎకరాల దళితుల భూమి

### బహుళజాతి సంస్థలకు కెటిఆర్ విక్రయం

### జాతీయ కిసాన్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు కోదండరెడ్డి ఆరోపణలు

**హైదరాబాద్,మార్చి 30, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం 22ఏ ఆధారంగా చేసుకొని భూకుంభకోణానికి పాల్పడిందని కుట్రపూరితంగానే కెసిఆర్ ధరణికి రూపకల్పనచేశారని జాతీయ కిసాన్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు కోదండరెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. శనివారం గాంధీభవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థకు పూర్వవైభవం తీసుకొని రావడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషిచేస్తున్నారని ఆయన అన్నారు.భారతదేశంలోనే అతిపెద్దకుంభకోణం ధరణిపేరుతో బిఆర్ఎస్ పాలనలో జరిగిందని కోదండరెడ్డి ఆపాదించారు. ధరణి అనేది భూమిని కాజేయడానికి చేసిందే అని సర్వే ఆఫ్ ఇండియా అధికారి కూడా ధృవీకరించడాని ఆయన అన్నారు. సోమేష్‌కుమార్ దీనికి కీలక పాత్ర పోషించారు. కెటిఆర్ కెసిఆర్ ల కారణంగానే ఈ కుంభకోణం జరిగింది పార్లమెంట్ ఎన్నికలు జరగగానే ఎంతటి పెద్దవారైనా వదలొద్దని ముఖ్యమంత్రిని కోరుతున్నాను .కెటిఆర్, కెసిఆర్ సంతోష్ రావుల అక్రమాల చిట్టాలను కొన్నింటిని ఆయన ఉదహరించి రాష్ట్రంలో ఇలాంటి వందల వేల అక్రమాలు వీరి ఆధ్వర్యంలో జరిగాయని వివరించారు. శామీర్‌పేట మండలం తూముకుంటలో సర్వేనెంబరన 164/1లో 26 ఎకరాల అటవీభూమి జూన్ 2022న ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారు సర్వేనెంబర్ 260/2, 261, 265/8, 361/7,361/9 డిఫెన్స్ ల్యాండ్‌ని బాలాజి అసిసియేట్ అనే సంస్థకు కట్టబెట్టారు. బోంరాష్ పేట గ్రామంలో 1065ఎకరాల భూమి అసలు రైతులకు దక్కకుండా సంతోష్‌కుటుంబానికి చెందఇన ఎఫ్4ఎల్ ఫాం కు ధారదత్తం చేశారు. రాజ్యసభ సభ్యుడు సంతోష్ 23 ఎకరాల నిషేదిత భూమిని రిజిస్ట్రేషన్‌చేసుకున్నారు. గత ప్రభుత్వం వేల ఎకరాల రైతుల భూములను అంబూజ్‌అగర్వాల్ పేరునరిజిస్ట్రేషన్ చేశారు.24లక్షల అసైన్డ్ భూమిని నిషేధిత జాబితాలో పెట్టి అనుచరగణంకు అప్పగించారు. హెచ్ఎండిఎ అడ్డుపెట్టుకొని పేదలభూమిని లాక్కొన్నారు. చెందవెల్లిలో 15వందల ఎకరాల భూమిని లాక్కొని యజమానికి 9లక్షల రూపాయలు ఇచ్చి బహుళజాతి కంపెనీకి కోటి 30లక్షలకు విక్రయించారు. అన్ని సమగ్ర ఆధారాలతో నివేదిస్తున్నామని ఆయన తెలిపాఉ.పిసిసి అధ్యత రేవంతరెడ్డి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు, మాజిల్‌పూర్ గ్రామంలో లాండ్‌సీలింగ్‌లో పోయింది మళ్ళీ పట్టాచేసినారు. కాంగ్రెస్‌పార్టీ పేదల కోసం పాటుపడే పార్టీ అని ఆయన అన్నారు. అక్రమాలను అన్ని బయట పెడుతాం అవకతవకలకు కెటిఆర్ కెసిఆర్‌లే కారణం రెవెన్యూశాఖ కెసిఆర్ వద్ద ఉంది, కెటిఆర్ వదనద ఐటి శాఖ ఉందని ఆయన తెలిపారు. వీరిపై చర్యలుతీసుకోవాలని సూచిస్తున్నాం అని ఆయన అన్నారు.

# కాంగ్రెస్‌ను టచ్‌చేసి చూడండి.. ఏం జరగుతుందో తెలుస్తుంది

### బలహీనవర్గాలకు ఏంచేశారో బహిరంగచర్చకు కెటిఆర్ సిద్ధమా?!

### రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




శనివారం గాంధీభవన్‌లోమీడియాతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:**కాంగ్రెస్‌ను టచ్ చేసి చూడండి ఏం జరుగుతుందో తెలుస్తదని ప్రతిపక్షాలకు తెలంగాణ రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హెచ్చరికలు చేశారు. గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. 16బిసి కులాలకు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. కాంగ్రెస్ పార్టీలో బలహీనవర్గాలకు అన్యాయం జరిగితే ప్రశ్నించే ప్రజాస్వామిక స్వేచ్ఛ ఉందని ఆయనఅన్నారు. 23 ఏళ్ళగా బిఆర్ఎస్ బలహీన వర్గాలకు ఏ ఒక్క న్యాయం చేయలేదని ఆయన ఆరోపించారు.మీరే ముఖ్యమైన పదవుల్లో ఉండి కల్లొబొల్లి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు.బిజెపి బలహీన వర్గాల వారిని అధ్యక్షపదవి నుంచి తొలగించి కిషన్‌రెడ్డిని అధ్యక్షుడిగా నియమించుకొంది. బిఆర్ఎస్ పాలనలో చేసిన మోసాలు ,అక్రమాలు బయటకు వస్తున్నాయని కెటిఆర్ ఒళ్ళు దగ్గరపెట్టుకొని మాట్లాడాలని ఆయన కోరారు. బలహీన వర్గాల శాఖ మంత్రిగా బలహీనవర్గాల నాయుడిగా కెటిఆర్‌కు సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నా గత పదేళ్ళుగా అధికారంలో ఉండి బిసిలకు ఏం అభివృద్ధి చేశారో ఏ సంక్షేమకార్యక్రమాలు అమలు చేశారో బహిరంగచర్చకు సిద్ధమా ముఖ్యమైన పదవులు మీ కుటుంబం మాత్రమే అనుభవించి దయ్యాలు వేదాలు వల్లించినట్లు బిసిలపై కపట ప్రేమవొలకబోయద్దని హితవు చెప్పారు. ముఖ్యమంత్రిగా పదేళ్ళు అనుభవించాక కూడా బలహీనవర్గాలకు బిఆర్ఎస్ అధ్యక్షపదవి ఎందుకు ఇవ్వడంలేదని నిలదీశారు. ఎన్నికల ముందైనా బిసిలకు రాష్ట్ర అధ్యక్షపదవి ఇవ్వండి లేకపోతే మీరు ఏం చెప్పిన బిసి సమాజంలో నడువదు అని ఆయన అన్నారు.

### పదవీవిరమణ చేస్తున్న పోలీసు అధికారులకు సన్మానం

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** ప్రతీ ఉద్యోగికీ పదవీ విరమణ తప్పదనీ, ప్రజా రక్షణ కోసం పోలీసులు ఆరోగ్యాన్ని కూడా పట్టించుకోకుండా తమ శక్తికి మించి పని చేస్తారని హైదరాబాద్ పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రముఖ పోలీస్ అధికారులు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2024 మార్చి 31న ఎడిషనల్ డీసీపి, ఇన్స్‌పెక్టర్, ఎస్సై, ఎఎస్సై, ఏఆర్ఎస్సై, హెచ్‌సీ, ఎల్‌జీయస్‌ల స్థాయిలో మొత్తం ఇరవైతొమ్మిది మంది ప్రముఖ పోలీస్ అధికారులు పదవీ విరమణ పొందనున్నారు. పదవీ విరమణ పొందిన అధికారులని పోలీసు శాఖవారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా 2024 సంవత్సరానికి గానూ సిటీ పోలీస్ కోఆపరేటివ్ సొసైటీ కేలెండర్‌ను ప్రారంభించారు. ఎటువంటి సందర్భంలోనైనా సరే రిటైరైన పోలీస్ అధికారులకు అండగా పోలీస్ శాఖ తరపున తాము ఎల్లప్పుడూ ముందుంటామనీ, తమని సంప్రదించి అవసరమైన సహాయం పొందవచ్చని హామీ ఇచ్చారు. పోలీస్ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా రిటైర్మెంట్ బెనిఫిట్లని అందజేస్తూ, ఈ సందర్భంగా పోలీసు శాఖలో పనిచేసి పదవీవిరమణ పొందిన ఉద్యోగులు తమ కుటుంబంతో సంతోషంగా శేష జీవితాన్ని గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఐపియస్, శ్రీమతి జే.పరిమళా హనా నూతన్ ఐపియస్, హైదరాబాద్ పోలీసాఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కమ్ సెక్రెటరీ నల్లా శంకర్ రెడ్డీ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# టెట్‌పై ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల సందేహాలను నివృత్తి చేయాలి

### ప్రభుత్వానికి యుఎస్‌పిసి విజ్ఞప్తి

### విద్యా శాఖ అధికారులే స్పష్టత ఇవ్వాలి

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)పై ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) ప్రభుత్వాన్ని కోరింది. విద్యాశాఖ విడుదల చేసిన టెట్-2024పై ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల్లో పలు సందేహాలు నెలకొన్నాయని వాటిని నివృత్తి చేయాలని యూఎస్‌పీసీ నేతలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు యూఎస్‌పీసీ నేతలు శనివారం పాఠశాల విద్య కమిషనర్‌కి విజ్ఞప్తి చేయడానికి వెళ్లగా కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో అడిషనల్ డైరక్టర్‌కి వినతిపత్రం ఇచ్చినట్టు యూఎస్‌పీసీ నేతలు తెలిపారు. జంగయ్య, చావ రవి(టీఎస్ యూటీఎఫ్), కె కమలాకర్ రావు(పీఆర్‌టీయూ టీఎస్), జి సదానందంగౌడ్, ఇఫ్తేకార్ అహ్మద్(ఎస్‌టీయూటీఎస్), పి నాగిరెడి (టీపీటీఎఫ్), టి లింగారెడ్డి(డీటీఎఫ్), జి జగదీష్, లింగం(ఆర్‌యూపీపీ టీఎస్) తదితరులు అడిషనల్ డైరక్టర్‌ని కలిశారు. గతంలో విడుదల చేసిన అన్ని టెట్ నోటిఫికేషన్లలో 23, ఆగస్టు 2010కి ముందు సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హత మినహాయించబడిందని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత నోటిఫికేషన్‌లో ఆ నిబంధనను తొలగించారని.. అయితే ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు ఎవరు రాయాలనిగానీ, ఏ పేపర్ రాయాలని గానీ పేర్కొన లేదన్నారు. ఇది ఉపాధ్యాయుల్లో తీవ్రమైన గందరగోళానికి దారితీస్తుందని యూఎస్‌పీసీ నేతలు పేర్కొన్నారు. 2023 సెప్టెంబర్ 27న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం ఎన్‌సీటీఈ ఇచ్చిన వివరణ మరియు ఆర్‌టీఈ యాక్ట్ ప్రకారం ఒక లెవల్ నుంచి మరోక లెవల్‌కి పదోన్నతి పొందాలంటే ఆ లెవల్‌కి సంబంధించిన పూర్తి అర్హతలు కలిగి ఉండాలని పేర్కొన్నదని గుర్తు చేశారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు దరఖాస్తు చేయాలా? వద్దా? దరఖాస్తు చేస్తే ఏ పేపర్ రాయాలి అనే మీమాంసలో ఉపాధ్యాయులు ఉన్నారని వారు పేర్కొన్నారు. దీనిపై విద్యాశాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు. గత నెల 27 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.. ఈ నెల 10 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు.

# ముగిసిన ఎస్ఎస్‌సి ప్రధాన పరీక్షలు

### ఏప్రిల్ 1, 2 తేదీల్లో ఓఎస్ఎస్‌సి, ఒకేషనల్ పరీక్షలు.. 3 నుంచి మూల్యాంకనం ప్రారంభం

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న 10వ తరగతి ప్రధాన పరీక్షలు శనివారంతో ముగిశాయి. ఏప్రిల్ 1, 2 తేదిల్లో ఓఎస్ఎస్‌సీ, ఒకేషనల్ పరీక్షలు జరగనున్నాయి. ఆ పరీక్షలతో ఎస్ఎస్‌సీ పరీక్షలు పూర్తిగా ముగియనున్నాయి. పరీక్షలు ముగిసిన అనంతరం ఏప్రిల్ 3 నుంచి మూల్యాంకనం ప్రారంభం కానుంది. ఏప్రిల్ 3 నుంచి 11 వరకు మూల్యాంకనాన్ని ముగించాలని నిర్ణయించారు. 10వ తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా చివరి రోజు సోషల్ స్టడీస్ పరీక్ష జరిగింది. చివరి రోజు జరిగిన పరీక్షలో ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు కూడా నమోదు కాలేదు. కానీ ఒక సీఎస్‌ని, ఒక డీవోని, ముగ్గురు ఇన్విజిలేటర్లను పరీక్షల విధుల నుంచి తొలగించినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలు 2676 కేంద్రాల్లో జరుగుతున్న విషయం తెలిసిందే. చివరి రోజైన శనివారం జరిగిన పరీక్షలకు 99.70 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షలకు 4,95,146 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4,93,664 మంది హాజరయ్యారు. మరో 1482 మంది పరీక్షలకు హాజరు కాలేదు. ప్రైవేటు విద్యార్థులు 669 నమోదు చేసుకోగా వారిలో 404 మంది పరీక్షలకు హాజరు కాగా.. మరో 265 మంది గైర్హాజరయ్యారు. మహబూబాబాద్ జిల్లాలో ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్‌మెంటల్‌న అధికారితోపాటు ముగ్గురు ఇన్విజిలేటర్లను పరీక్షల విధుల నుంచి తొలగించినట్టు అధికారులు ప్రకటించారు.

# పాలీసెట్ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి

### 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు

### సాంకేతిక విద్యా మండలి కార్యదర్శి పుల్లయ్య సూచన

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలు విజయవంతంగా ముగించుకున్న విద్యార్థులకు సాంకేతిక విద్యా మండలి కార్యదర్శి పుల్లయ్య అభినందనలు తెలిపారు. మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షిస్తున్నట్టు శనివారం జారీ చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదవ తరగతి తరువాత వేసే ప్రతి అడుగు భవిష్యత్తుకు బంగారు బాట వేసేదిగా ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. టెన్త్ తరువాత ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ విభాగాలలో అందిస్తున్న పాలిటెక్నిక్ విద్యతో భవిష్యత్తు బాటలు వేసుకోవాలని సూచించారు. ఇప్పటికే పాలీసెట్‌కి సంబంధించి నోటిఫికేషన్‌ను జారీ చేశామని.. విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పాలీసెట్)- 2024 పరీక్ష మే 24న నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులతోపాటు నాన్ ఇంజనీరింగ్, టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలీసెట్ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అగ్రికల్చర్ యూనివర్సిటీలోని అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కోర్సుల్లో, హార్టీకల్చర్ యూనివర్సిటీలోని హార్టీకల్చర్ డిప్లమా కోర్సుల్లో అలాగే పశువైద్య యూనివర్సిటీలోని యానిమల్ హజ్బెండరీ అండ్ ఫిషరీస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలీసెట్-2024ని నిర్వహించనున్నారు. పాలీసెట్ దరఖాస్తులను ఫిబ్రవరి 15 నుంచే ఆన్‌లైన్‌లో స్వీకరించడం ప్రారంభించారు. అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 22 వరకు స్వీకరించనున్నారు. అపరాధ రుసుం రూ. 100తో ఏప్రిల్ 24 వరకు స్వీకరిస్తారు. రూ. 300 తత్కాల్ రుసుంతో ఏప్రిల్ 26 వరకు స్వీకరించనున్నారు.

### తెలంగాణ భవన్ స్టార్‌హోటల్‌గా మార్చి బిజినెస్ చేసుకోండి

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హితవు

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** తెలంగాణభవన్‌లో పార్టీ మూసేసుకొని స్టార్ హోటల్‌గా మార్చుకోని అందులో హరీష్‌రావు, కెటిఆర్‌లు బిజినెస్ చేసుకోవాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హితవు చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ హరీష్‌రావులు నీతిమంతుల్లా మాట్లాడటం మానుకోవానలి సూచించారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బిఆర్ఎస్ కనుమరుగు అవుంతుందని జోస్యం చెప్పారు. కల్వకుంట్ల కుటుంబం పవర్ బ్రోకర్‌ల కుటుంబం అని వారిని మించినవారు ఉండరని ఎమ్మెల్యే సత్యం కితాబు ఇచ్చారు.

### మహబూబ్‌నగర్ జెడ్పీ చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం



మహబూబ్‌నగర్ కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మాన లేఖను అందజేస్తున్న జెడ్పీటిసిలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 30, ప్రభాత వార్త:** మహబూబ్‌నగర్ జెడ్పీ చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టాలని కోరుతూ జెడ్పీటీసీలు కలెక్టర్‌కు లేఖ అందజేశారు. శనివారం మహబూబ్‌నగర్ జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్యతోపాటు 11మంది జెడ్పీటీసీలు మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవినాయక్‌కు కలెక్టరేట్‌కు అవిశ్వాస తీర్మాణ కాపీని అందజేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఆమె కాంగ్రెస్‌లో చేరడాన్ని తప్పుపడుతూ బీఆర్ఎస్ జెడ్పీటీసీలు ఈ నిర్ణయం తీసుకున్నారు,

### రాష్ట్ర మౌలిక అభివృద్ధి ప్రాధాన్యతగా మేనిఫెస్టో

### జాతీయ కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** ఇన్ఫర్మేషన్ టెక్నాలోజి ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ హామిని జాతీయ కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వడానికి ఒప్పించుకుందామని జాతీయ మానిఫెస్టో కమిటీ చైర్మన్ ఐటి పరిశ్రమల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు.శనివారం గాంధీభవన్‌లో జాతీయ కాంగ్రెస్ మేనిఫెస్టో సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది,.ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టో ఇంటింటికి చేర్చే విధంగాప్రణాళిక చేయాలని ఆయన కోరారు. నవోదయపాఠశాలలు, సైనిక స్కూల్స్, సింగరేణి ఆధునికరణ, రైల్వే మార్గాలు, స్పోర్ట్‌యూనిట్లు, కేంద్రీయ విద్యాలయాలు,యూనివర్సిటీలు, వరంగల్ ఏయిర్‌పోర్టు ఆధునీకరన వంటి అంశాలను పొందు పరుస్తామని తెలిపారు. విభజన హామిలను వెంటనే తెలంగాణకు అనుకూలంగా చేయాలని కూడా మేనిఫెస్టో రూపొందిస్తామని వివరించారు. తెలంగాణ హక్కులను విభజన చట్టంలో సంక్రమించినవి అమలు కోరుకుంటామని తెలిపారు. నదిజలాల పంపిణీ నదిపరివాహక ప్రాంతంకు అనుగుణంగా చేయడానికి కూడా కాంగ్రెస్ పార్టీ పూనుకుంటుందని తెలిపారు. పర్యావరణహితంగా అబివృద్ధికి బాటలు వేస్తామని తెలిపారు. ఈ సమావేవంలో సభ్యులు జానయ్య, జనక్‌ప్రసాదన; రియజుద్దీన్, వినోద్‌కుమార్, శ్యామలమోహన్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన డ్రగ్స్ స్మగ్లర్లు.. హాష్‌ఆయిల్, ఎండిఎంఎ మాత్రలు జప్తు

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** జంట నగరాలలో డ్రగ్స్ విక్రయిస్తున్న మరో రెండు ముఠాలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా రెండు ముఠాలకు చెందిన ఆరుగురు నేరగాళ్ల నుంచి హాష్ ఆయిల్, ఎండిఎం ఎ మాత్రలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమా ళ్ శనివారం మీడియాకు వెల్లడించారు. మొదటి ముఠాకు బం జారాహిల్స్‌లోని ఇందిరా నగర్‌కు చెందిన రౌడీషీటర్, జూనియర్ ఆర్టిస్ట్‌గా వు న్న సతీష్ (29) నాయకుడు. జూనియర్ ఆర్టిస్ట్‌గా వున్న సతీష్ ఇందిరానగర్‌లో పలు నేరాలకు పాల్పడడంతో ఇతనిపై రౌడీషీట్ నమోదయ్యింది. ఇదే సమయం లో ఇతను కొంతకాలంగా హాష్ ఆయిల్ స్మగ్లర్‌గా మారాడు. వైజాగ్‌కు చెందిన చాకలి వెంకట లింగం అనే వ్యక్తి నుంచి ఇతను హాష్ ఆయిల్‌ను తక్కువ ధరకు కొంటూ దానిని ఎక్కువ ధరకు ఇక్కడ తనకు తెలిసిన వారికి అమ్మసాగాడు. ఇత ని ముఠాలో బాలాపూర్‌కు చెందిన మరో రౌడీషీటర్ జిలకర రవి (32), బంజా రాహిల్స్‌కు చెందిన మహమ్మద్ ఇమ్రాన్ (28)లు కూడా వున్నారు. ముగ్గురు కలిసి పశ్చిమ మండల పరిధిలో హాష్ ఆయిల్‌ను విక్రయిస్తున్నారు. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసు బృందం శుక్రవారం రాత్రి దాడిచేసి ముగ్గురిని బంజారాహిల్స్ పరిధిలో పట్టుకోగా వీరి వద్ద నుంచి 45 చిన్నపాటి బాక్స్‌లో వుంచిన హాష్ ఆయిల్, మూడు గ్రాముల ఎండిఎంఎ మాత్రలను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం బంజారాహిల్స్ పోలీసులకు అప్పగించారు. కాగా రెండవ ముఠాకు శివార్లలోని హైదర్షాకోట్‌కు చెందిన మహమ్మద్ అన్సారి (25) నాయకుడుగా వున్నాడు ఇతని ముఠాలో టోలిచౌకి ప్రాంతానికి చెందిన ఆర్యన్ జెస్సీ, మన్సూర్ అహ్మద్ (30)లు సభ్యులుగా వున్నారు. ఈ ముఠాకు బాస్‌గా వున్న అన్సారి బంజారాహిల్స్‌లో అక్రమంగా వుంటున్న పాలస్తీనా దేశానికి చెందిన సయీద్ అనే వ్యక్తి నుంచి కొంతకాలంగా ఎండిఎంఎ మాత్రలను తక్కువ ధరకు కొంటూ వాటిని అధిక ధరలకు తనకు బాగా తెలిసిన వారికి అమ్మసాగాడు. వీరి ముఠాపై దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు ని ఘా వుంచగా శుక్రవారం రాత్రి ఆసిఫ్‌నగర్ పరిధిలో పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి 2.2 గ్రాముల ఎండిఎంఎ మాత్రలతో పాటు రెండు బైక్‌లు, ఐదు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం ఆసిఫ్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

# అక్రమాల బిఆర్ఎస్‌ను గద్దె దించడం ప్రజల విజయం

## భార్యాభర్తల సంభాషణ కూడా ట్యాప్ చేశారు

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ అధికారంలోఉండి భూకబ్జా, మనీల్యాండరింగ్ వంటి అనేక అక్రమాలకు పాల్పడుతుండటంతో వారిని గద్దెదించి కాంగ్రెస్‌కు పగ్గాలు అందించడం ఇది ముమ్మాటికి ప్రజల విజయంగా రాష్ట్రప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలి అన్నారు. శనివారం కామారెడ్డిలో విలేఖరులతో మాట్లాడుతూ కామారరెడ్డి మునిసిపాలటిలో ఉన్న అవినీతి నేటితో అంతమైందని చెప్పారు. మునిసిపల్ చైర్మన్‌ను గద్దెదించడానికి సహకరించిన కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనతో లిక్కర్‌స్కామ్, ఫోన్‌ట్యాపింగ్ వంటి పలు అక్రమాలు చేశారని అందుకే ప్రజలు బుద్ధిచెప్పారని ఆయన అన్నారు. బార్యభర్తల సంభాషణలు కూడా గులాబిపార్టీ నేతల కుటుంబం వినేదని ఆయనఅన్నారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే పందరోజుల్లో ఐదు గ్యారెంటీలను అమలు చేశామని ఇక ఫోన్ ట్యాపింగ్ చేసిన నాయకులను జైలుకు పంపడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టిపిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచి ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందని షబ్బీర్ ఆపాదించారు. ప్రభాకర్‌రావు రిటైర్డు అయ్యాక ఆయనను ఆనాటి సిఎం పావుగా వాడుకున్నాడని అన్నారు. కెసిఆర్ చివరకు తన సన్నిహితుల ఫోన్ కూడా ట్యాప్ చేశారనిధ్వజమెత్తారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఆయన దుర్మార్గం బయటపడింది అని ఆయన అన్నారు.

# విశాఖలో కరోనాతో ఒకరు మృతి!

**జ్ఞానాపురం, మార్చి 30, ప్రభాతవార్త:** విశాఖలో కరోనా కలకలం భయందోళనలకు గురిచేస్తోంది. కెజిహెచ్‌లో మృతి చెందిన 14 ఏళ్ళ బాలుడు కరోనాతో మృతి చెందినట్టు వైద్య వర్గాలు చెబుతుండగా జిల్లా వైద్యశాఖ మాత్రం బాలుడు ' జూనియల్ ఆర్థోరైటీస్ విత్ మల్టీ ఆర్గాన్స్ ఫైయిల్యూర్‌తో' మృతి చెందినట్టు చెబుతున్నారు. బాలునికి కరోనా సోకడంతో మృతి చెందిన వార్త వైద్య వర్గాలు విస్మయానికి గురి అవుతున్నాయి. కీళ్ళ సమస్యతో 14 సంవత్సరాల బాలుడు కెజిహెచ్ ఆసుపత్రిలో చేరినట్టు ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి. బాలున్ని పరీక్షించిన వైద్యులు బాలుని లక్షణాలను గుర్తించి ఎందుకైనా మంచిదన్న ఉద్ధేశ్యంతో బాలుని సేంపిల్స్ సేకరించి కరోనా చికిత్సకు పంపించినట్టు పలువురు చెబుతున్నారు. ఈ నెల 29వ తేదీన కోవిడ్ పరీక్షలు నిర్వహించగా పాజిటివ్‌గా రిపోర్టు వచ్చిందన్న ప్రచారం ముమ్మరం అయింది. దీంతో బాలుడు కోవిడ్‌తో మరణించినట్టు వార్తలు ప్రచారం అయ్యాయి. దీంతో ఒక్కసారిగా విశాఖ కెజిహెచ్‌లో ఆందోళనలు మొదలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన కెజిహెచ్ యాజమాన్యం ఆసుపత్రి కరోనా కేంద్రానికి అవసరమైన ఏర్పాట్లు చేయడం, కరోనా నిరోదానికి మాస్కులు వేసుకోవాలన్న సందేశాన్ని ఆసుపత్రి అంతా ప్రాచారం చేసింది. ఇదిలా ఉండగా అదే రోజు సాయంత్రం బాలుడు మృతి చెందినట్టు ఆసుపత్రి వర్గాలు ధృవీకరించాయి. దీనితో కరోనా మృతి విశాఖలో నమోదైనట్టు బావించారు. ఇదిలా ఉండగా జిల్లా వైద్యశాఖ అధికారి (డిఎంహెచ్ఒ) డాక్టర్ జగదీశ్వరరావు 14 ఏళ్ళ బాలుడు కోవిడ్ లక్షణాలతో మరణించలేదని చెబుతున్నారు. ఈ విషయం బయటకు వచ్చిన తర్వాత జిల్లా వైద్యశాఖ ఈ నెల 30వ తేదీ మద్యాహ్నం కెజిహెచ్‌ను సందర్శించి పూర్తి స్థాయిలో పర్యవేక్షణ నిర్వహించినట్టు ఆయన తెలిపారు. బాలుడు జూనియల్ ఆర్థోరైటీస్ మల్టీ ఆర్గాన్ ఫైయిల్యూర్‌తో మృతి చెందినట్టు నిర్ధారణకు వచ్చినట్టు ఆయన తెలిపారు. మృతి చెందిన బాలుడు తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన వానిగా గుర్తించారు.

# తమిళ విలన్ డేనియల్ బాలాజీ మృతి



**చెన్నై, మార్చి 30:** తమిళ చలనచిత్ర నటుడు డానియెల్ బాలజీ 48 ఏళ్ల వయసులోనే గుండెపోటుతో మృతిచెందారు. చెన్నైలో శుక్రవారం ఆయనకు ఛాతిలోనొప్పి రావడంతో ఆసుపత్రికి వెంటనే తరలించారు. చికిత్స లో ఉండగానే ఆయన మరణించారు. డానియెల బాలాజీ ఆకస్మికమరణంతో తమిళసినీరంగం విస్మయానికి గురయింది. కమల్‌హసన్ చిత్రం మరుదనయగమ్‌తో ప్రొడక్షన్‌మేనేజర్‌గా డేనియల్ బాలాజీ తన కెరీర్‌నుప్రారంభించారు. ఆ చిత్రనిర్మాణం మధ్యలోనే నిలిచిపోయింది. అనంతరం రాధిక శరత్‌కుమార్ ఛిత్తీ టివిసీరియల్‌లో డేనియల్‌పాత్ర ఆయనకు మంచిపేరు తెచ్చిపెట్టింది. దీనితో డేనియల్‌బాలాజీగా ఆయన పాపులర్ అయ్యారు. తెలుగు, మళయాళం, కన్నడలో మొత్తం 50కిపైగా సినిమాల్లో డేనియల్ బాలాజీ నటించారు. యాక్టింగ్‌లోకి రాకముందు సినిమాలకు ప్రొడక్షన్ మేనేజర్‌గాఉన్న డేనియల్ ఏప్రిల్ మదాతిల్ అనే సినిమాతో వెండితెరపై అరంగేట్రంచేసారు. తర్వాత వరుసగా అవకాశాలువచ్చాయి. విలన్‌గా అద్భుత నటన చూపించారు. కమల్‌హసన్ రాఘవన్‌సినిమాలో డేనియల్‌నటనకు అనేక తెలుగు, మలయాళథం, కన్నడ చిత్రాల్లో నటించారు. జూనియర్ ఎన్టీఆర్ సాంబతో తెలుగులో ఎంట్రీ ఇచ్చాడు. వెంకటేశ్‌తో ఘర్షణతోను, రాంచరణ్ తొలిసినిమా చిరుతలో విలన్‌రోల్‌లోను కనిపించారు. నాగచైతన్య సాహసం శ్వాసగా సాగిపో, టక్‌జగదీష్‌లోను బాలాజీ నటించారు.

# కానిస్టేబుల్ జాబ్స్‌కు ఎంపికైన అభ్యర్థులను శిక్షణకు పంపండి

## ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 30:** తెలంగాణలో టిఎస్ఎల్పీఆర్‌బీ ఇటీవల నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ జాబ్స్‌కు ఎంపికైన సుమారు 1500 అభ్యర్థుల బాధలపై ట్విట్టర్ వేదికగా బిఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ స్పందించారు. తెలంగాణ పోలీస్ నియామక మండలి నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన సుమారు 1500 మంది అభ్యర్థులు ప్రభుత్వ అలసత్వంతో తీరని అన్యాయానికి గురవుతూ మనోవేదన చెందుతున్నారని, వీళ్ల కన్నీళ్లు తుడిచే నాధుడే తెలంగాణలో లేడని వ్యాఖ్యానించారు. అభ్యర్థులపై నమోదైన కేసుల్లో వారు విద్యార్థి దశలో చేసిన విద్యార్థి ఉద్యమ కేసులు, గ్రామీణ ప్రాంతాల్లో జరిగే కుటుంబ తగాదాలతో కక్షపూరితంగా ఉద్దేశపూర్వకంగా నమోదైన కేసులే అత్యధికం అని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులపై నమోదైన చాలా కేసుల్లో ఇప్పటికే కొందరు అభ్యర్థులు కోర్టుల్లో నిర్దోషిగా తేల్చబడ్డారని, కోర్టు జడ్జిమెంట్ కాపీలను స్వయంగా అభ్యర్థులు స్పెషల్ బ్రాంచ్ అధికారులకు అందించినా వీరికి శిక్షణకు అవకాశం కల్పించడం లేదని పేర్కొన్నారు.
నిరుద్యోగులపై ఇంత చులకన భావం ఎందుకు? సిఎం రేవంత్‌రెడ్డి ఎంతో అర్భాటంగా ఫిబ్రవరి 14న ఎల్బీస్టేడియంలో అందజేసిన ఎంపిక పత్రాల్లో వీరికి మొండి చేయి చూపారన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యం. బాధ్యతా రాహిత్యమని వ్యాఖ్యానించారు. సిఎంగా, హోంమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి తక్షణమే స్పందించి ఎస్‌బీ పరిశీలనలో నిర్దోషిగా తేలిన కానిస్టేబుల్ అభ్యర్థులను శిక్షణకు పంపేలా టిఎస్ఎల్పీఆర్బీ చైర్మన్‌కు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తున్నదని ప్రవీణ్‌కమార్ ట్వీట్టర్ పేర్కొన్నారు.

# పంజాబ్ కింగ్స్‌ను చిత్తుచేసిన లక్నో జెయింట్స్

## 21 పరుగుల తేడాతో లక్నో జట్టు విక్టరీ



**లక్నో, మార్చి 30:** సొంతగడ్డపై లక్నో జట్టు బోణీ కొట్టింది. పంజాబ్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ దంచికొట్టింది. ఓపెనర్ డీకాక్ 38 బంతుల్లో 54 పరుగులుచేసి అర్థసెంచరీతోమెరిసాడు. నికొలస్‌పూరన్ 21 బంతుల్లో 42పరుగులు, కృనాల్‌పాండ్యా 22 బంతుల్లో 43 పరుగులు చేసి చెలరేగి ఆటస్కోరును 199 పరుగులకు పెంచారు. 200 పరుగుల టార్గెట్‌తో బరిలోకిదిగిన పంజాబ్ దూకుడుగా ఇన్నింగ్స్ ప్రారంభహించింది. శిఖర్‌ధావన్ 49 బంతుల్లో 70 పరుగులు దంచికొట్టాడు. ఇతనికి బెయిర్‌స్టో తోడయ్యాడు. కానీ మిగిలినప్లేయర్లు రాణించలేకపోవడంతో ఫలితంలేకుండాపోయింది. నిర్ణీత 20 ఓవర్లుముగిసేసరికి 178 పరుగులవద్దనే నిలిచిపోయింది. టాస్ గెలిచి బ్యాంటింగ్‌కు దిగిన లక్నోకు ఆరంభంలోనే షాక్ తగిలింది. పవర్‌ప్లే ముగిసేలోపే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. నాలుగో ఓవర్‌లో కెఎల్‌రాహుల్ 9 బంతుల్లో 15పరుగులుచేసాడు. ఆరో ఓవర్‌లో దేవ్‌దత్‌పడిక్కల్ ఆరు బంతుల్లో తొమ్మిది పరుగులుచేసి ఔట్ అయ్యారు. తర్వాత క్రీజులోకి వచ్చిన మార్కస్ స్టొయినిస్ 12 బంతుల్లో 19 పరుగులు కూడా రాణించలేకపోయాడు. తొమ్మిదో ఓవర్‌లో చాహర్‌వేసిన బంతికి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. స్టొయినిస్ తర్వాత వచ్చిన నికొలస్‌పూరన్ 21 బంతుల్లో 42 పరుగులుచేసాడు. ఓపెనర్ డికాక్ 38 బంతుల్లో 54పరుగులుకు మంచి భాగస్వామ్యం ఇచ్చాడు. ఇద్దరూ కలిసి జట్టుకు కీలకమైన స్కోరును తెచ్చారు. అయితే 13 వ ఓవర్‌లో డీకాక్ ఔట్ అయిన తర్వాత పూరన్‌జోరుకు బ్రేకులుపడ్డాయి. వెంటనే పెవిలియన్‌చేరాడు. డీకాక్, పూరన్ పరుగుల వేటను కృనాల్‌పాండ్యా 22 బంతుల్లో 43 పరుగులు కొనసాగించాడు. కానీ అప్పటికే పంజాబ్ కట్టుదిట్టమైన బౌలింగ్‌చేయడంతో 19వ ఓవర్‌లో లఖ్‌నవూ వరుసగా మూడు వికెట్లను కోల్పోయింది. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లు ముగిసేసరికి 8 వికెట్ల నష్టానికి 199 పరుగులుచేసింది. లక్ష్యఛేదనలో భాగంగా బరిలోకి దిగిన ఓపెనర్లు శిఖర్‌ధావన్ 49 బంతుల్లో 70 పరుగులు, బెయిర్‌స్టో 29 బంతుల్లో 42పరుగులు చేసి చెలరేగిపోయారు. వీరిదూకుడుచూస్తే ఇద్దరే లక్ష్యం ఛేదిస్తారనిపించింది. కానీ బెయిర్‌స్టో ఔట్ అవడంతో పంజాబ్ జోరుకు బ్రేక్‌పడిందఇ. బెయిర్‌స్టో తర్వాత క్రీజులోకి వచ్చిన ప్రభ్‌మన్‌సింగ్ ఏడు బంతుల్లో 19 పరుగులు, జితేశ్‌శర్మ 9 బంతుల్లో ఆరుపరుగులు చేసి ప్రభావంచూపించలేకపోయారు. ఇక 16వ ఓవర్‌లో శిఖర్‌ధవన్ ఔట్ అవడం తర్వాత బంతికే సామ్‌కరన్‌డకౌట్ కావడంతో మ్యాచ్‌పూర్తిగా లక్నోచేతిలోకి వెళ్లిపోయింది. వారి తర్వాతక్రీజులోకి వచ్చిన లివింగ్‌స్టోన్ 17 బంతుల్లో 28 పరుగులు, శశాంక్‌సింగ్ ఏడు బంతుల్లో తొమ్మిదిపరుగులుచేసి కష్టపడినా లాభంలేకుండా పోయింది. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 178 పరుగులవద్దనే నిలిచిపోయింది. దీనితో 21 పరుగులతేడాతో లక్నో సూపర్‌జెయింట్స్ విజయం సాధించింది.

# రఘునందన్‌రావుపై ఎన్నికల సంఘానికి బిఆర్ఎస్ ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 30:** బిజెపి మెదక్ లోక్‌సభ అభ్యర్థి రఘునందన్‌రావుపై ఎన్నికల సంఘానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిలపై చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన శనివారం హైదరాబాద్‌లోని ఈసీ కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. రఘునందన్ రావు పరుష పదజాలంతో మాట్లాడి ఎన్నికల నియమావళిని ఉల్లఘించారని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకవెళ్లారు. ఇదే అంశంపై జిల్లా కలెక్టర్, ఎస్పీలకు కూడా ఆయన ఫిర్యాదు చేశారు. ఆయన వెంట కాసాల బుచ్చిరెడ్డి ఉన్నారు.

# అన్నం తినేవాళ్లు ఆ పని చేయరు

## కడియం, దానంపై కౌశిక్‌రెడ్డి సీరియస్

## స్పీకర్ కోసం అసెంబ్లీకి వచ్చి వెళ్లిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 30:** మాజీ మంత్రి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీ మార్పు వ్యవహారంపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఫైర్ అయ్యారు. శ్రీహరి పార్టీ మారడం నమ్మించి గొంతు కోయడమే... ప్రజలు ఛీ అనే పరిస్థితి తెచ్చుకున్నారని విమర్శించారు. కడియం శ్రీహరి నీతి ఇదేనా... అన్నం తినేవాళ్లు అయితే ఇలా చేయరని, అన్నం తినకుండా మరోకటి తినేవాళ్లు మాత్రమే ఇలా చేస్తారని విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ ఆయనకు ఏం తక్కువ చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ...తెలంగాణ వచ్చాక ఆయనకు కెసిఆర్ ఎన్నో అవకాశాలు ఇచ్చారని పేర్కొన్నారు. మార్చి 18న స్పీకర్‌ను కలిసి దానం నాగేందర్‌పై అనర్హత పిటీషన్ ఇచ్చామని, 12 రోజులైనా స్పందన లేకపోవడంతో అదనపు అఫిడవిట్ సమర్పించేందుకు అసెంబ్లీకి స్పీకర్‌ను కలిసేందుకు వెళ్తే ఎవరూ లేరని, కేవలం అటెండర్ మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. అసెంబ్లీ కార్యదర్శి వద్దకు వెళ్లినా... ఆయనపై ఏం ఒత్తిళ్లు ఉన్నాయో కానీ ఆయన కూడా అందుబాటులో లేరన్నారు. నలుగురు ఎమ్మెల్యేలం కలిసి వెళ్తే కనీసం రిప్రజెంటేషన్ సైతం తీసుకోకుంటే ఎలా? అంటూ వాపోయారు. కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థిగా దానం నాగేందర్ పేరును అధికారికంగా ప్రకటించారని, ఈ క్రమంలో స్పీకర్ నిర్ణయం తీసుకొని దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తే దేశం మొత్తం హర్షిస్తారని పేర్కొన్నారు. నాగేందర్‌పై చర్య తీసుకుంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వాళ్లు అవుతారని అన్నారు. దానం నాగేందర్ సైతం ఓ మీడియా ఛానెల్‌తో మాట్లాడుతూ కాంగ్రెస్‌లో చేరినట్లు చెప్పారని, స్పీకర్ వెంటనే స్పందించాలని, చర్య తీసుకుంటారని ఆశిస్తున్నామన్నారు. పార్టీ ఫిరాయింపులపై స్పీకర్ చర్య తీసుకోకపోతే న్యాయస్థానానికి వెళ్తామని స్పష్టం చేశారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి వెళ్లడం అంత సిగ్గుచేటు ఇంకోటీ ఉండదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పంటలు ఎండిపోయి, రైతులు లబోదిబోమని ఏడ్చే పరిస్థితి నెలకొందని, వారందరికీ ధైర్యం చెప్పేందుకు కెసిఆర్ పంటల పరిశీనలకు వెళ్తున్నారని తెలిపారు.

# పార్టీ మారతానన్న మహేశ్వర్ రెడ్డి

>> మెజార్టీ ఉంది. ఎవ్వరిని చేర్చుకోవాలనే ఉద్దేశ్యం పార్టీకి లేదు అని మహేశ్వర్‌రెడ్డిని వారించాను అది మనసుల పెట్టుకొని ఏదేదో మాట్లాడుతున్నాడని ఆయన విమర్శించారు. నితిన్ గడ్కారి అమిత్‌షా దగ్గరికి వెళ్లి ఏదో చెప్పానని పనికిమాలిన కామెంట్లు చేస్తున్నాడు, నేను మహేశ్వర్‌రెడ్డికి ఒకటే సవాల్ చేస్తున్నాను దమ్ముంటే నితిన్‌గడ్కారి, అమిత్‌షాను తీసుకొని భాగ్యలక్ష్మిటెంపుల్ రావాలి నేను ప్రమాణం చేస్తా వాళ్లు చేయాలని ఆయన సవాల్ విసిరారు. ఐదేళ్ళకో పార్టీ మారే గాలిమాటల మహేశ్వర్‌రెడ్డి రాజకీయాల్లో అడుగుపెట్టినప్పటి నుంచి జెండా మార్చని నాపై విమర్శలు చేస్తాడా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహేశ్వర్‌రెడ్డి ప్రజరాజ్యాం, కాంగ్రెస్ బిజెపి మధ్యలో బిఆర్ఎస్‌తో టచ్ ఇట్లు ఒకటి కాదు ఆయన పోని పార్టీ ఈ రాష్ట్రంలో లేదు అని వెంకటరెడ్డి చిట్టా విప్పారు. మతిస్థిమితం కోల్పోయి మహేశ్వర్‌రెడ్డి ద్వంద్వరకాల స్టేట్‌మెంట్లు ఇస్తున్నాడని ఒకసారి మేం గేట్లు ఎత్తేస్తే 48 గంటల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుంది మాతో ఆరుగురు మంత్రులు టచ్‌లో ఉన్నాడని అంటాడు మరోసారి ఆయన మేం ఎవ్వరిని చేర్చుకో అని అన్నారు. దేశంలో పార్టీ చేరికల కమిటిని ఏర్పాటు చేసి దానికో చైర్మన్ దిగజారుడు పార్టీ బిజెపి అని ఆయన ఎద్దేవా చేశారు. ఆర్థికంగా లోటు బడ్జెట్‌తో ఉన్నా రాష్ట్రాన్ని ఎంతో కష్టపడి నడిపిస్తున్న ముఖ్యమంత్రిని పట్టుకొని ఇవ్వాల సిఎం ఢిల్లీకి డబ్బులు పంపుతాండని కామెంట్లు చేస్తున్నాడు దేశంలో 12 రాష్ట్రాలలో అధికారం ఉన్న బిజెపి ఆయా రాష్ట్రాల నుంచి ప్రధానమంత్రి మోడీ జాతీయ అధ్యక్షుడు నడ్డా కూడా అలాగే డబ్బులు తీసుకొని రావాలని డిమాండ్ చేస్తున్నారా అని ప్రశ్నించారు. దేశసంపదను అంబానీ ఆదానీలకు దోచిపెట్టిన బిజెపి వేరేపార్టీలను విమర్శిస్తుంటే నాకే సిగ్గెతుందని ఆయన అన్నారు. తలుపులు మూసి తెలంగాణ ఇచ్చిన అంశంపై ఎన్నికలకు పోదాం అని కొమటిరెడ్డి వెంకటరెడ్డి సవాల్ విసిరారు. ఒక్క ఓటు రెండు రాష్ట్రాలని జూటా మాటాలు చెప్పింది మీరు కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటైన రోజున రాజకీయంగా ఎంతగంబీరంగా వుందో మీకు తెలుసు పార్టీ ఓడిపోతుందని తెలిసి కూడా అమరవీరుల ఆశయాలు నెరవేర్చడానికి తెలంగాణ తల్లి సోనియాగాంధీ ఇచ్చింది. బిజెపికి తెలంగాణ ఏర్పాటు ఏమాత్రం ఇష్టంలేదని అందుకే తలుపులు మూసి అని పదేపదే ప్రధానమంత్రి మోడీ హోం మంత్రి అమిత్‌షా అంటారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కోమటి రెడ్డి షిండే పాత్రకు సిద్ధం

>> మంత్రి కోమటిరెడ్డి, ఢిల్లీలో నితిత్ గడ్కారీ, అమిత్ షాతో సమావేశమై షిండే పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. కోమటిరెడ్డిపై నమ్మకం లేక బిజెపి పక్కన పెట్టిందన్నారు. ఏ మంత్రి ఎప్పుడు తమ సీటకు ఎసరు తెస్తారోనని, సిఎం రేవంత్‌రెడ్డికి భయంతో నిద్రపట్టడం లేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ పార్టీ అభద్రతా భావంతో ఉందన్నారు. సిఎం హోదాలో ఉండి కూడా కాళేశ్వరం ప్రాజెక్టు మీద సిబిఐ విచారణ ఎందుకు ఇవ్వడం లేదన్నారు. టెలిఫోన్ యాక్ట్ కింద ఫోన్ ట్యాపింగ్ కేసును సిబిఐకి అప్పగించాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఆర్ అంటే రేవంత్ టాక్సా, రాహుల్ టాక్సా, రాజీవ్ టాక్సా ఏమిటో తమకు తెలియడం లేదని దుయ్యబట్టారు. రేవంత్ వసూళ్ల చిట్టా బిజెపి నాయకుల వద్ద ఉందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ డబ్బును దేశ రాజకీయాలకు వాడుతున్నట్లు ఆయన ఆరోపించారు. భువనగిరి సీటును బిజెపి రెండు లక్షల మెజారిటీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మంత్రి కోమటిరెడ్డి.... ఢిల్లీలో గడ్కారీ, అమిత్ షాతో సమావేశమై షిండే పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారని, కాంగ్రెస్ ఆరుగురు మంత్రులు బిజెపితో టచ్‌లో ఉన్నారని పునరుద్ఘాటించారు. ఏ మంత్రి తన ముఖ్యమంత్రి పదవికి ఎసరు తెస్తారోనని రేవంత్‌రెడ్డి అభద్రతా భావంతో ఉన్నారని వ్యాఖ్యానించారు.

## సిఎం రేవంత్‌రెడ్డి, మాజీ సిఎం కెసిఆర్ మధ్య

# అవగాహన ఒప్పందం

## మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ సిఎం కెసిఆర్ మధ్య అవగాహన ఒప్పందం ఉందని మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నిజంగా సిఎంకు దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ అంశంపై మూడు రోజుల్లో కెసిఆర్ అప్పటి హోంమంత్రి డిజిపిలను విచారిస్తే అసలైన బాగోతం బయటపడుతుందన్నారు. బిఆర్ఎస్, కాంప్రగెస్ పార్టీలు పార్లమెంటు ఎన్నికల్లో కలిసి నడవాలనే ఆలోచనలతోనే జరుగుతున్న వ్యవహారంలోనే ఫోన్ ట్యాపింగ్ కథ నడుస్తుందన్నారు. గత కొద్ది రోజులుగా తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపైన జరుగుతున్న విచారణ అనేక మలుపులు తిరుగుతుందన్నారు. ఈ విచారణలో అనేక విషయాలు బయటకు వస్తాయన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చాలా మంది నాయకుల ఫోన్‌లు ట్యాపింగ్ జరిగినట్లు వార్తలు వస్తున్నాయన్నారు. అసలు ఫోన్ ట్యాపింగ్‌లను పోలీసులే చేశారా? అప్పటి డిజిపి చెప్తే చేశారా? హోంమంత్రి చెప్తే చేశారా? అప్పటి ముఖ్యమంత్రి చెప్తే చేశారా? అనేది తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పుడే ఫోన్ ట్యాపింగ్ అంశం ఎందుకు తెరమీదకు వచ్చిందన్నారు.

# విద్యార్థులను రోడ్డున పడేస్తారా?

## మూడేళ్లుగా రూ.7,800 కోట్ల బకాయిలు

## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని డిగ్రీ పీజి, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కళాశాలల పరిస్థితి దుర్భరంగా మారిందని, దీనికి ప్రధాన కారణం ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ మండిపడ్డారు. బిఆర్ఎస్ పాలనలో ఎన్నడూ ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులను సక్రమంగా కాలేజీలకు చెల్లించలేదన్నారు. నాటి ప్రభుత్వ నిర్వాహకం వల్ల అటు కాలేజీ యాజమాన్యాలు, ఇటు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులు చెల్లించకపోవడంతో దాదాపు రూ.7800కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు. ఫలితంగా అధ్యాపకులు, సిబ్బంది జీతభత్యాలు, కళాశాల భవన అద్దె నిర్వహణ చార్జీలు చెల్లించలేక గత మూడు సంవత్సరాలుగా వందలాది కాలేజీలు మూతపడ్డాయన్నారు. గత ప్రభుత్వం ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిల్లో దాదాపు రూ.750కోట్లు డిగ్రీ, పీజీ కళాశాలలకు మార్చి నెలాఖరు నాటికి చెల్లిస్తామంటూ పేర్కొంటూ టోకెన్లు జారీ చేసింది. కానీ నేటి వరకు నయాపైసా చెల్లించలేదన్నారు.

# హాస్టల్ యువతిపై లైంగిక దాడి

## డిన్నర్‌కని పిలిచి మద్యం తాగించి

## అఘాయిత్యం.. యువకుడి అరెస్టు

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** డిన్నర్ చేయడానికి ఓయో రూమ్‌కు తీస్కెళ్ళిన యువతిపై ఒక యువకుడు అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే, కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటున్న యువతి(22)కి ఎనిమిది నెలల క్రితం ఒక ఉద్యోగాల సమావేశంలో మల్లేపల్లి నివాసి ఉబెదుల్లా ఖాన్(22) అనే యువకుడితో పరిచయం అయ్యింది. ఇంటర్వ్యూలో ఉద్యోగం రాక ఎవరి దారిన వారు వెళ్ళిపోయినా గానీ వీరి మధ్య సాన్నిహిత్యం కొనసాగుతూ వచ్చింది. ఆ స్నేహాన్ని ఆసరాగా తీసుకున్న ఉబెదుల్లా ఖాన్ ఆమెతో లైంగిక సంబంధం ఏర్పరుచుకునేందుకు పథకం వేశాడు. అందులో భాగంగా గురువారం రాత్రి ఆమెకు ఫోన్ చేసి డిన్నర్ చేద్దామంటూ ఆహ్వానించాడు. ఆమె అంగీకరించడంతో ఇద్దరూ ద్విచక్రవాహనంపై షికార్లు కొట్టారు. రాత్రి పది గంటల సమయంలో డిన్నర్‌లోకి గానూ బిర్యానీ పార్సిల్ చేయించిన ఉబెదుల్లా, ఆమెకి తెలియకుండా బీర్లు కూడా కొనుగోలు చేశాడు. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓయో రూమ్‌కు ఆమెని తీస్కెళ్ళి డిన్నర్ చేసేటప్పుడు ఆమె వద్దన్నా సరే మాయమాటలు చెప్పి బీర్ తాగించాడు. డిన్నర్ అనంతరం మద్యం మత్తులో అపస్మారక స్థితిలోకి చేరుకున్న ఆమెపై అత్యాచారం చెయడమే కాకుండా ఆ ఉదంతాన్నంతా వీడియో చిత్రీకరించాడు. మర్నాడు తెల్లవారుఝామున మెలకువ వచ్చిన యువతి, తన ఒంటిపై బట్టలు లేకపోవడంతో పాటూ పక్కనే ఉబెదుల్లా నిద్రిస్తుండడం గుర్తించింది. ఆమెకి విషయమంతా అర్థమైపోవడంతో అతడి సెల్ఫోన్ తీసి అందులో తన నగ్న వీడియోను చూసింది. ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆ యువతి అందులోని వీడియోలని డిలీట్ చేసిసెల్‌ఫోన్‌ని ధ్వంసం చేసింది. అనంతరం ఆమె ధైర్యం కోల్పోకుండా పోలీసులనాశ్రయించి, డిన్నర్ పేరుతో తనని పిలిచి బీరు తాగించి అఘాయిత్యానికి పాల్పడిన ఉబెదుల్లా ఖాన్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు ఉబెదుల్లా ఖాన్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

# ఒంటరిగానే సిపిఎం పోటీ, కాంగ్రెస్‌తో కలిసి వెళ్లనున్న సిపిఐ

## భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి సిపిఎం పోటీ

## తమకు ఒక సీటు కేటాయించాలని కాంగ్రెస్‌ను కోరుతున్న సిపిఐ

**హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎంలు కలిసి పోటీ చేసే అవకాశం లేనట్టు తెలుస్తోంది. ఒంటరిగా వెళ్లాలని నిర్ణయించిన సీపీఎం.. ఇప్పటికే భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయడానికి అభ్యర్థిని కూడా ప్రకటించింది. ఇక సీపీఐ మాత్రం కాంగ్రెస్‌తో వెళ్లాలని నిర్ణయించుకోగా.. తమకు ఒక సీటు కేటాయించాలని కోరుతోంది.
గత అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే.. ఇప్పుడు జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లోనూ సీపీఐ, సీపీఎం విడివిడిగానే ఎన్నికల బరిలో ఉండేలాగా కనిపిస్తోంది. సీపీఐ, సీపీఎంలు జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో కొనసాగుతున్నాయి. అదేవిధంగా రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీతో కలిసి పోవాలని సీపీఐ, సీపీఎం భావిస్తున్నప్పటికీ.. కాంగ్రెస్ మాత్రం సీపీఐ, సీపీఎంలను కాదని వారే అన్ని స్థానాలకు పోటీ చేయాలని.. సీపీఐ, సీపీఎంలకు సీట్లను ఇవ్వాలనే ఆలోచనలో కాంగ్రెస్ లేనట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్‌తో పొత్తు కోసం వేచి చూస్తే సమయం వృధా అవుతుందని భావించిన సీపీఎం తాము భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తామని ప్రకటించి.. అభ్యర్థిని సైతం ప్రకటించింది. ఖమ్మం, భువనగిరి, మహబూబాబాద్, నల్లగొండలో బలముందని భావిస్తున్న సీపీఎం.. కేవలం భువనగిరి స్థానం నుంచి పోటీచి అభ్యర్థిని ఎండీ జహంగీర్‌ను ప్రకటించింది.. ఇప్పటికే ప్రచారాన్ని సైతం ప్రారంభించింది. భువనగిరి కాకుండా మిగిలిన మూడు చోట్ల కాంగ్రెస్ పార్టీ పోటీ చేయాలని ప్రతిపాదిస్తే పోటీ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్టు సీపీఎం ఇప్పటికే ప్రకటించింది.
ఒక సీటు కేటాయించాలని కాంగ్రెస్‌ని కోరుతున్న సీపీఐ
రాష్ట్రంలో సీపీఐ 5 స్థానాల్లో బలంగా ఉన్నట్టు భావిస్తోంది. పెద్దపల్లి, నల్లగొండ, భువనగిరి, ఖమ్మం, వరంగల్ లోక్‌సభ స్థానాల్లో తాము బలంగా ఉన్నామని సీపీఐ భావిస్తోంది. ఆ ఐదు స్థానాల్లో పోటీ చేయడం కోసం కాంగ్రెస్‌తో పొత్తు కోసం ప్రయత్నిస్తోంది. సీపీఐ ప్రతిపాదించే 5 స్థానాల్లో ఒక సీటులో సర్దుబాటు ఉండేలా కాంగ్రెస్ నిర్ణయం ప్రకటించాలని భావిస్తోంది. అయితే ఇప్పటికే సీపీఐ జాతీయ నాయకులు, కాంగ్రెస్ అధిష్టానంతో మాట్లాడారు. కానీ ఇప్పటి వరకు కూడా కాంగ్రెస్ నుంచి స్పష్టత రాలేదు. దీంతో కాంగ్రెస్ సీపీఎం వెళ్లడం కానీ.. కాంగ్రెస్‌తో వెళ్లాలని కానీ నిర్ణయించుకోలేదు. అయితే సీపీఐ నేతల మాటల్లో వారు.. సీపీఎంతో కాకుండా కాంగ్రెస్‌తోనే వెళ్లే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ కూడా సీపీఐకి సీటు ఇవ్వాలనే యోచనలో లేనట్టు తెలుస్తోంది. మొత్తంగా సీపీఐ కాంగ్రెస్ ఏదో ఒకటి చెబుతుందని ఎదురు చూస్తూ ఉండగా.. సీపీఎం మాత్రం భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న నేపథ్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తోంది.



# 'లవ్ మీ' చాలా కొత్త ప్రయత్నం: దిల్‌రాజు....



ఆశిష్, వైష్ణవి చైతన్య హీరోహీరోయిన్లుగా శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్‌రెడ్డి, హన్షిత, నాగమల్లిడి నిర్మించినచిత్రం లవ్‌మీ. ఈచిత్రానికి అరుణ్ భీమవరపు దర్శకత్వం వహించారు. ఈసినిమా నుంచి టీజర్ రీసెంట్‌గా విడుదలై మంచి స్పందన రాబట్టుకుంది.. ఇపుడు ఈ మూవీ నుంచి రావాలి రా.. అనే పాటను శనివారం విడుదల చేశారు. ఈసందర్భంగా దిల్‌రాజు మాట్లాడారు.. ఈ స్టోరీ విన్నపుడు కొత్త కత విన్న ఫీలింగ్ కల్గిందన్నారు. చాలా ఆసక్తిగా సినిమా కోసం వెయిట్ చేస్తున్నానని అన్నారు. ఇది చాలా కొత్త కథ అని మాత్రం నమ్ము తున్నానని చెప్పారు. సినిమా ఆద్యంతం ఉత్కంఠగాఉంటుందని, సినిమా అంతా అయ్యాక ఆడియెన్స్‌కు అర్థం అవుతుందని అన్నారు. ఆశిష్ మాట్లాడుతూ, ఇంత వరకు ఎన్నో హారర్ కామెడీ చిత్రాలను చూశారని, ఇది డిఫరెంట్ జానర్ అని చెప్పారు. డిఫరెంట్ హారర్ థ్రిల్లర్ లవ్ స్టోరీ అని పేర్కొన్నారు. ఇలాంటి కథ సినిమాలను ఆడియెన్స్ ఆదరిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో వైష్ణవి చైతన్య, దర్శకుడు అరుణ్ భీమవరపు తదితరులు



లేటెస్ట్ ట్రెండీ లుక్
అయూషా ఖాన్

# సుహాస్ హీరోగా .. 'ఓ భామ అయ్యో రామ' ప్రారంభం

వైవిధ్యమైన చిత్రాలతో నటుడిగా తనకంటూ ఒక ప్రత్యేక మార్క్ క్రియేట్ చేసుకున్న హీరోసుహాస్.. ఆయన హీరోగా నటిస్తున్న మరో వైవిధ్యమైన ప్రేమకథా చిత్రం ఓ భామ అయ్యో రామ. మాళవిక మనోజ్ హీరోయిన్. ఈచిత్రం షూటింగ్ చిత్రీకరణ పూజాకార్యాక్రమాలు శనివారం హైదరాబాద్‌లో ఫిలింనగర్ దైవసన్నిధానంలో ప్రారంభమయ్యాయి.. ఆర్ట్స్ అండ్ చిత్రలహరి టాకీస్ పతాకంపై హరీష్ నల్లా, ప్రదీప్ తాళ్లపురెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. రామ్





గోదాల దర్శకుడు. హీరో, హీరోయిన్లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత దిల్‌రాజు క్లాప్ ఇచ్చారు. దర్శకుడు వశిష్ట కెమెరా స్విచ్చాన్ చేశారు.. మరో దర్శకుడు శైలేష్ కొలను స్క్రిప్టును దర్శకుడికి అందించారు.. టైటిల్ పోస్టర్‌ను దర్శకులు విజయ్ కనకమేడల, కిశోర్ తిరుమల, నిర్మాత సుదర్శన్‌రెడ్డి ఆవిష్కరించారు.. ఈసందర్భంగా హీరో సుహాస్ మీడియాతో మాట్లాడారు. దర్శకుడు మారుతి గారి వద్ద దర్శకత్వశాఖలో పనిచేస్తున్నప్పటి నుంచి నాకు దర్శకుడితో పరిచయం ఉందన్నారు. మంచి కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఈచిత్రం కీలకపాత్రలో నటిస్తున్న అనితా హస్సానందిని మాట్లాడుతూ, నా సెకండ్ ఇన్నింగ్స్‌కు పర్ఫెక్ట్‌గా కుదిరిన చిత్రమన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, ఇదొక బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ అని అన్నారు. సుహాస్ కొత్తగా డైరెక్షన్ చేసేవాళ్లకు దొరికిన వరం అని అన్నారు. ఫ్రెండ్లీ వాతావరణంలో ఈ సినిమా చేస్తున్నామని అన్నారు. సమావేశంలో ప్రముఖ హాస్యనటుడు ఆలీ, సినిమాటోగ్రాఫర్ మణికందన్, సంగీత దర్శకుడు రథన్, కోప్రొడ్యూసర్ ఆనంద్ గడగోని తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ చూడాల్సిన 'మెర్సి కిల్లింగ్' -ఆర్టికల్ 21 ఆధారంగా నిర్మాణం

సాయి సిద్ధార్థ్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా తెరకెక్కిన చిత్రం మెర్సి కిల్లింగ్. సాయికుమార్, పార్వతీశం, ఐశ్వర్య, హారిక ప్రధాన పాత్రల్లో సిద్ధార్థ్ హరియల, మాధవి తాలబత్తుల నిర్మిస్తున్న ఈ సినిమాకు శ్రీమతి వేదుల బాల కామేశ్వరి సమర్పిస్తున్నారు. ఏప్రిల్ 12న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సూరపల్లి వెంకటరమణ దర్శకత్వంలో వస్తున్న ఈసినిమాకు జి.అమర్ సినిమాటోగ్రాఫర్‌గా , ఎంఎల్ రాజా సంగీత అందిస్తున్నారు. ఇటీవల




ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ను యువ హీరో ఆకాష్ పూరి విడుదల చేశారు. తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా జరిపారు. సాయికుమార్‌న, కోనా వెంకట్, పూరి ఆకాష్, యాంకర్ రవి తదితరులు పాల్గొన్నారు. నటుడు సాయికుమార్ మాట్లాడుతూ, మెర్సికిల్లింగ్ అనే సినిమా స్వేచ్ఛ అనే అమ్మాయి చుట్టూ తిరుగుతుందని తెలిపారు. స్వేచ్ఛ పాత్రలో హారిక బాగా నటించిందని అన్నారు. దర్శకుడు చక్కటి కథతో తెరకెక్కించారని, పార్వతీశం, ఐశ్వర్య పోటీపడి నటనలో రాణించారని, తాను ఈచినరతంలో మరోమంచి రోల్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు తెలిపారు. ప్రతి మహిళ చూడాల్సిన చిత్రమన్నారు. సమాజంలో ఆడవారిపై జరుగుతున్న అకృత్యాలు ఈసినిమాలో దర్శకుడు కళ్లకు కట్టినట్టు చూపారన్నార. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఆధారంగా తెరకెక్కిన చిత్రమన్నారు. స్వేచ్ఛ అనే అనాథ బాలిక తనకు న్యాయం జరగాలంటూ ఈ కథ

# సందీప్ కిషన్ మూవీ 'వైబ్'

కెప్టెన్ మిల్లర్, ఊరు పేరు భైరవకోన విజయాలతో క్లౌడ్ నైన్‌లో ఉన్న హీరో సందీప్ కిషన్.. కెపాత్ బ్రేకింగ్ మూవీ ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ మేకర్‌నసతో చేతులు కలిపారు. ఎస్‌కె 31కి స్వరూప్ ఆర్‌ఎస్‌జె దర్శకత్వం వహిస్తున్నారు. రాహుల్ యాదవ్ నక్కా స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ పై ప్రొడక్షన్ నెం.5 గా నిర్మిస్తున్నారు. తన మొదటి సినిమాతో ప్రశంసలు అందుకున్న స్వరూప్ ఆర్‌ఎస్‌జె మరో ఆసక్తికరమైన ప్రాజెక్టుతో రాబోతున్నారు. కథ ఎంపికలో మంచి అభిరుచితోపాటు మంచి సాంకేతిక, నిర్మాణ విలువలతో కంటెంట్ బేస్డ్ సినిమాలను తీయటంలో



పేరుగాంచిన రాహుల్ యాదవ్ నక్కిన ఈ కొత్త చిత్రాన్ని హైబడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. దీంతో ఈ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమాపై భారీ అంచనలు నెలకొన్నాయి.. ఈ చిత్రాని వైబ్ అనే ఆసక్తికరనమైన టైటిల్ పెట్టారు. టైటిల్ లోగోసినిమా నేచర్‌ను సూచిస్తే, హ్యాండ్ పంచ్‌గా డిజైన్ చేయబడింది. యుద్ధం ఎంత పెద్దదైనా గెలవటం ఎంత కష్టమైనదైనా, ముఖ్యమైంది ఏంటంటే.. మీ పోరాటంలో మీకోసం కొంతమంది స్నేహితులు ఉన్నారు. ఎందుకంటే మీరు వారితోవైబ్ ఉంది.. ఫస్ట్‌లుక్‌లో సందీప్ కిషన్ వైల్డ్ యాక్షన్ అవతార్‌లో కన్పించారు. తను సిటీలో అల్లర్లలో పాల్గొన్న అతని స్నేహితుల బృందంతో పాటు కన్పిస్తున్నారు. వైబ్ కాలేజీ బేస్డ్ యాక్షన్, లవ్‌స్టోరీ. ఇది ఒక స్టూడెంట్, అతని స్నేహితులు సాధారణ వ్యక్తుల నుంచి రెబల్‌గా మారటం వరకు జరిగిన కథ అని మేకర్స్ తెలిపారు. మరిన్ని వివరాలు వెల్లడిస్తామని 2025 వేసవిలో వైబ్ చిత్రాన్ని విడుదల చేస్తామని తెలిపారు.

# ఆకట్టుకునే రీతిలో 'జితేందర్‌రెడ్డి'

బాహుబలి సినిమాతో జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిన రాకేష్ వర్రే..గతంలో ఎవ్వరికీ చెప్పొద్దు' సినిమాతో హీరో, నిర్మాతగా మారిన సంగతి తెలిసిందే. రీసెంట్‌గా నిర్మాతగా పేకమేడలు చిత్రం టీజర్‌ను లాంచ్ చేసి మంచి కథ, కొత్త కథలను ప్రేక్షకులకు అందించాలనే ప్రయత్నంలోభాగంగా ఇపుడు జితేందర్‌రెడ్డి అనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురా బోతున్నారు. గతంలో రిలీజ్ చేసిన ప్రోమోకి, అస్సలు ఈ జితేందర్‌రెడ్డి ఎవరు.. హీరో ఫేస్ రివీల్ చేయకుండా విడుదల చేసిన పోస్టర్స్ కూడ మంచి ఆదరణ వచ్చింది.. ముదుగంటి క్రియేషన్స్ బ్యానర్‌లో రాబోతున్న ఈ జితేందర్‌రెడ్డి సినిమా రిలీజ్ డేట్‌ను యూనిట్ శనివారం విడుదల చేసింది. ఈ ఏడాది మే3న ఈచిత్రం విడుదల కానుందని చిత్ర దర్శకుడు విరించి వర్మ



తెలిపారు. ఈసినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ నుంచి కూడా మంచి స్పందన రాబట్టుకుంటోందని అన్నారు. హీరో ఎవరు అనది చూపించకుండా విడుదల చేసిన పోస్టర్స్ మంచి క్యూరియాసిటీని పెంచాయన్నారు. ఈ జితేందర్‌రెడ్డి జగిత్యాలలో 1980ల్లో యదార్థంగా జరిగిన కథ అని అన్నారు. రియల్‌స్టోరీని బాగా తియ్యటానికి చాలా రిసెర్చ్ అవసరమైందన్నారు. దాని కోసం తాను మా టీం వర్కవుట్లు చేసి రిఫరెన్సులు తీసుకున్నామన్నారు. మే 3న ప్రేక్షకుల ముందుకు వస్తుందని తెలిపారు. నిర్మాత ముదుగంటి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ, దర్శకుడు ఈచిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారని తెలిపారు. ఎవ్వరికీ కించపరిచేవిధంగా మాత్రం చేయలేదన్నారు. సుబ్బరాజు గారి లాటి విలక్షణ నటులు కూడా మనసుపెట్టి అద్భుతంగా ఈ కథ కోసం పనిచేశారని అన్నారు. మేం మొదటిసారి ఇండస్ట్రీకిలోకి ఈ సినిమాను చేస్తున్నామని అన్నారు.

# హీరో నితిన్ 'తమ్ముడు' మూవీ

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్స్ నుంచి ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ బ్యానర్ నుంచి క్రేజీ కాంబినేషన్‌లో ఎంటర్‌టైనర్ ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతోంది.. యూత్ స్టార్ నితిన్, ఎంసిఏ, వకీల్‌సాబ్ చిత్రా దర్శకుడు శ్రీరామ్ వేణు కలయికలో రూపొందుతున్న ఈచిత్రం 'తమ్ముడు'.. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. శనివారం యంగ్ టాలెంటెడ్ హీరో నితిన్ పుట్టిన రోజు సందర్భంగా తమ్ముడు సినిమా నుంచి మేకర్స్ టైటిల్ లోగో, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. టైటిల్ లోగో, పోస్టర్ చూస్తుంటే చాలా క్రియేటివ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.. స్పెషల్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం అన్ని ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులను మెప్పించటానికి యూనిక్‌గా రూపొందుతోంది.. తమ్ముడు చిత్రంలో నితిన్ లుక్ చాలా కొత్తగా ఉంది.. పోస్టర్‌ను చూస్తుంటే ఓ బస్సు మీద చిన్ని పాటి గడ్డంతో నితిన్ కూర్చొని ఉన్నారు. ఆయనచేతిలో సుబ్రహ్మణ్యస్వామి ఆయుధమైన శూలం ఉంది. చూపులు కూడా తీక్షణంగా ఉన్నాయి. బస్సును ఓ మహిళ డ్రైవ్ చేస్తోంది.. బస్సులోసీనియర్ నటి లయ కన్పిస్తున్నారు. టైటిల్ లోగో, ఫస్ట్‌లుక్ ఆకట్టుకుంటున్నాయి.. గత చిత్రాలకంటే భిన్నంగా నితిన్ ఈచిత్రంతో మెప్పించబోతున్నారని తెలుస్తోంది. అజనీష్ లోక్‌నాధ్ సంగీతం అందిస్తున్నారు. ఈ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌తో రాబోతున్న ఈసినిమా కోసం అభిమానులు, సినీ ప్రేమికులు ఆసక్తిగాఎదురుచూస్తున్నారు.



బర్త్‌డే స్పెషల్

# రాబిన్‌హుడ్' స్పెషల్ పోస్టర్

హీరో నితిన్ తనకు బ్లాక్‌బస్టర్ 'భీష' అందించిన దర్శకుడు వెంకీ కుడు ముల దర్శకత్వంలో చేస్తున్న చిత్రం రాబిన్‌హుడ్... ఈచిత్రంతో మేకర్స్ ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ హ్యూమరస్ యాక్షన్ అడ్వెంచర్ టీజర్‌లో నితిన్ దొంగగా కన్పించారు. వెంకీ కుడుముల నితిన్ పాత్రను చాలా యూనిక్ ప్రజెంట్ చేశారు. నితిన్ పుట్టిన రోజు సందర్భంగా రాబిన్‌హుడ్ మేకర్స్ సరికొత్త పోస్టర్‌తో ముందుకు వచ్చారు. సినిమాలో ట్రెండీ లుక్‌లో కన్పించిన నితిన్ బర్త్‌డే స్పెషల్ పోస్టర్‌లో తన అన్ బిట బుల్ స్టైల్‌ను చూపించారు. బ్లూటూత్ డివైజ్‌లో మాట్లాడుతూ, గ్రేస్‌ఫుల్‌గా నడుస్తూ కన్పించారు.. నితిన్ ప్యాంట్ పాకెట్స్‌లో గన్స్ కూడ ఉన్నాయి. అతను ఏజెంట్ లాగా ఉన్నాడు.. టిషర్ట్‌పై ఏజెంట్ ఆర్‌హెచ్ (రాబిన్‌హుడ్) అని రాసుంది. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈచిత్రానికి అత్యున్నత సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. ఈచిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ కీలకపాత్రల్లోనటిస్తున్నారు.



# నాని 33 మూవీ అనౌన్స్‌మెంట్

'దసరా' మూవీ 2023లో బిగ్గెస్ట్ హిట్స్‌లో ఒకటి.. నానితో సహా ఈసినిమాలో భాగమైన ప్రతిఒక్కరికీ అత్యధిక వసూళ్లు తెచ్చిపెట్టింది.. దసరా త్రయం మరోసారి చేతులు కలిపింది. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ సుధాకర్ చెరుకూరి నిర్మించనున్న కొత్త చిత్రం నాని 33 కోసం దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో నాని మరోసారి చేతులుకలిపారు. శ్రీకాంత్ ఓదెల దసరాతో ఆకట్టుకునే అరంగేట్రంచేశారు. రచయితగా, దర్శకుడిగా తన సత్తా నిరూపించుకున్నారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఎరుపురంగులో పెయింట్ వేయబడింది. ఇది వైలెన్స్‌ను సూచిస్తోంది. నాని గడ్డం, మెలితిప్పిన మీసాలతో మ్యాసీవ్ అవతార్‌లో కన్పిస్తు న్నారు. స్టైలిష్ షేడ్స్ ధరించి, గ్రేస్‌ఫుల్‌గా సిగార్‌ను కాలుస్తూ కన్పించారు.. నానిని పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లోప్రజెంట్ చేయటానికి శ్రీకాంత్ మరో విన్నింగ్ స్క్రిప్టురెడీ చేశారు. ప్యాషనేట్ ప్రొడ్యూసర్ సుధాకర్ చెరుకూరి ఈ కొత్తసినిమాన భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. ఈచిత్రాన్ని 2025 వేసవిలో విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు.



# 'మంజుమ్మల్ బాయ్స్' విశేషాలు చెప్పిన దర్శకుడు

'మంజుమ్మల్ బాయ్స్' సినిమాను తెలుగులో మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేయటం గర్వంగా, సంతోషంగా ఉందని దర్శకుడు చిదంబరం ఎస్ పొదువల్ అన్నారు. బాక్సాఫీసు వద్ద రూ.200 కోట్లు కలెక్ట్ చేసిన తొలి మలయాళ సినిమా ఈచిత్రం చరిత్ర సృష్టిం చింది. ఇది యదార్థంగా గుణ కేవ్స్‌లో జరిగిన సంఘటన స్ఫూర్తితో కొచ్చికి చెందిన కొంద మంది స్నేహితలకథను అద్భుతంగా చూపించిన మలయాళ సర్వైవల్ థ్రిల్లర్‌గా తెలిపారు. ఈచిత్రంలో సౌబిన్ షాహిర్, గణపతి, ఖలీద్ రొహమాన్, శ్రీనాథ్ బాసి ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ఆయన మాటల్లోనే.. మలయాళ ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. అది మాట టీం అందరికీ ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. మేం మంచి సినిమా తీశాం. కంటెంట్ మీద మాకు నమ్మకం ఉంది. ఈసినిమా పెద్ద హిట్ అవుతుందని నమ్మకం ఉంది. అయితే రూ.200 కోట్ల కలెక్షన్స్ వస్తాయని ఊహించలేదు. కలెక్షన్స్ కోసం మేం సినిమా తీయలేదు. నేనుగానీ, నిర్మాతలు గానీ, ఎవ్వరం కలెక్షన్స్ గురించి ఆలోచించలేదు. నా మొదటి సినిమా జానెమన్.. 2021లో వచ్చింది.. ఆ తర్వాత కేరళలో కొందరు స్నేహితులు గుణ కేవ్స్‌కి వెళ్లారని, ఈ సంఘటన జరిగిందని నాకు తెలిసింది. ఆ స్నేహితుల కథ, వాళ్ల స్నేహం నన్ను ఎగ్జయిట్ చేసింది. అప్పట్నుంచి వర్క్ స్టార్ట్ చేశాను. రియల్‌గా మంజుమ్మెల్ బాయ్స్‌ను కలిశా. ఆల్‌రెడీ నేనొక సినిమా చేశానని చెప్పారు. అందరూ తమ జీవితాల్లో ఏం జరిగిందో వివరించారు. సినిమాకు కావాల్సిన మెటీరియల్ ఉందని అర్థమైంది. ఇది ప్రజలకు చెప్పాల్సిన కథ.. సినిమా తీయాలి అన్నాను. వాళ్ల కథను సినిమా తీస్తానని చెప్పే సరికి ఎగ్జయిట్ అయ్యారు. రియల్ ఇన్‌సిడెంట్స్ బేస్ చేసుకుని కథలు రాయటం, టఫ్ ప్రాసెస్.. ముంజుమ్మల్ బాయ్స్ స్క్రిప్టు రాయటానికి నాకు ఏడాది, ఏడాదిన్నర పట్టింది. ఆ తర్వాత ప్రీ ప్రొడక్షన్ వర్క్ క్సోం ఆరు నెలలు తీసుకున్నాం. పోస్ట్‌ప్రొడక్షన్ వర్క్ కోసం మరో ఆరు నెలలు పట్టింది. సినిమా తీసే ప్రతి ప్రాజెస్ నేను ఎంజాయ్ చేశా.మంజుమ్మెల్ బాయ్స్ గుణ కేవ్స్ వెళ్లే వరకు ఆ కొడైకెనాల్ ట్రిప్, కేవ్స్ అవుట్ సైడ్ సీన్స్ అన్నీ రియల్ లొకేషన్స్‌లో తీవాం. కేవ్స్‌లో పలు సీన్స్ కోసం సెట్స్ వేశాం. ఆ నెట్‌వర్క్ కోసం నాలుగు నెలలు పట్టింది. షూటింగ్ ప్రాసెస్ అంతా ఈజీగా ఉంది. మేమంతా కలిసి టూర్ వెళ్లినట్టు రియల్ లొకేషన్స్‌లోఆడుతూ, పాడుతూ సినిమా చేశాం. మా సినిమా టీం అంతా కమల్‌సార్ ఫ్యాన్స్. అయన్ని కవటం మాకొక మేజికల్ మూమెంట్. నాకు సినిమా బాగా నచ్చింది.. అని కమల్‌హాసన్‌గారు చెప్పటం ఇంకా ఇంకా సంతోషం. అది మాకు పెద్ద అవార్డుతో సమానం. మమ్మల్ని ఆహ్వానించి మాతో విలువైన సమయాన్ని గడిపిన కమల్‌సార్‌కు ఎంత థాంక్స్ చెప్పినా తక్కువ అవుతుంది. మైత్రీ మూవీ మేకర్స్ గురించి మలయాళంలోకూడా తెలుసు. పుష్ప చేశారు కదా.. మైత్రీ రవిగారితో నేను మాట్లాడాను.. తెలుగులో ఆ సంస్థ ద్వారా సినిమా విడుదల కావటం నాకు ఎంతో సంతోషంగా, గర్వంగా ఉంది. మా సినిమాకు మంచి సపోర్ట్ దొరికింది. కేరళలో ఏం తెలుగు సినిమాలు ఎక్కువ చూస్తాం. అల్లు అర్జున్‌గారికి కేరళలో పెద్ద ఫ్యాన్ బేస్‌ఉంది. మలయాళంలో మంజుమ్మెల్ బాయ్స్‌కు వచ్చిన స్పందన తెలుగులో కూడా వస్తుందని ఆశిస్తున్నాను



# హ్యాపీ ఈస్టర్



'దూత ఆ స్త్రీలను చూచి మీరు భయపడకుడి, సిలువ వేయబడిన యేసును మీరు వెదకుచున్నారని నాకు తెలియును, ఆయన ఇక్కడ లేడు, తాను చెప్పినట్టే ఆయన లేచి యున్నాడు, రండి ప్రభువు పండుకొనిన స్థలముచూచి, త్వరగా వెళ్లి, ఆయన మృతులలో నుండి లేచియున్నాడని ఆయన శిష్యులకు తెలియజేయుడి' (మత్తయి 28: 5,6,7). నేడు 'ఈస్టర్' అంటే 'గుడ్‌ఫ్రైడే' నాకు యేసుప్రభువు సిలువలో మరణించి, మూడవరోజున అనగా ఆదివారం ఆయన సమాధిలో సజీవుడిగా లేచివచ్చాడు. యేసుప్రభువువే స్వయంగా 'పునరుత్థానమును జీవమును నేనే, నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును' (యోహాను 11:25) చెప్పారు. ప్రభువు చెప్పినట్లుగానే ఆయన సమాధిలో నుంచి సజీవుడిగా లేచాడు. యేసుప్రభువు



ఈలోకానికి వచ్చిందే మనకోసం మరణించేందుకు. ఆయన జన్మించిన దినాన్నే 'క్రిస్మస్'గా మనం ఆచరిస్తున్నాం. ముప్ఫైమూడున్నర సంవత్సరాలు ఈ భూమ్మీద జీవించి, సిలువలో తన ప్రాణాల్ని మనకోసం త్యాగం చేశాడు. ప్రభువునందు విశ్వాసం ఉంచి, ఆయన పరిశుద్ధ రక్తంలో తమ పాపాలను శుద్ధి చేసుకున్నవారు రక్షించబడతారు. ప్రభువు మరణించడం మాత్రమే కాదు, మూడవరోజు సజీవుడిగా తిరిగి లేచాడు. ఇది సత్యం. ఈ సత్యాన్ని నమ్మేవారు మాత్రమే 'ఈస్టర్' సంతోషాన్ని అనుభవించగలరు. లేకపోతే ఇదొక సంప్రదాయ పండుగమాత్రమే అవుతుంది. ఎవరూ నశించడం దేవుడి చిత్తం కాదు. అందరూ అంతటా మారుమనసు పొంది, రక్షించబడి, ప్రభువు సేవించాలనే ఉద్దేశంతోనే సిలువలో మరణించాడు. మృత్యుంజయుడై లేచాడు. పరలోకానికి ఆరోహణమయ్యాడు. తిరిగి రానై యున్నాడు. తనయందు విశ్వాసం ఉంచినవారిని తన రాజ్యంలో తనను సేవించేందుకు కొనిపోయేందుకు వస్తాడు. ఆయనను రక్షకుడిగా అంగీకరించనివారికి తీర్పు తీర్చి, నిత్యనరకంలో పడవేస్తాడు. కాబట్టి ఈ గొప్ప భాగ్యాన్ని నిర్లక్ష్యపెడితే, దేవుడి ఉగ్రతనుంచి తప్పించుకోలేం. అందుకే ఆయన దీనమనసుతో చేతులను చాపి, తన సిలువ చెంతకు రమ్మని ఆహ్వానిస్తున్నాడు.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# బాలికల కలల సాధన కోసం..

**ఆశయాల లక్ష్యాలను వారి మెడలో హారంగా వేశారు. ఇందుకోసం సఫా అనే సంస్థను స్థాపించారు. బాలికలు తమ కలలను సాధించుకోవడానికి తగిన సాధన కోసం గ్రౌండ్‌ను వారి కోసం కేటాయిచేలా చేశారు. ఇస్లాం సంప్రదాయాల గౌరవానికి విఘాతం కలగని విధంగా దుస్తులు ధరించి ఫుట్‌బాల్ ప్రాక్టీస్ చేస్తారు. పదిహేనేళ్లుగా వ్యవస్థీకృతంగా సేవలందిస్తున్న రుబీనా నఫీస్ ఫాతిమా తన స్వచ్ఛంద సేవా ప్రస్థానాన్ని తెలుసుకుందాం..**



**..తాతగారి స్ఫూర్తితో..** మా నాన్న లెఫ్టినెంట్ కల్నల్ ఖాన్. అమ్మ మిలటరీ స్కూల్‌లో టీచర్. మా కుటుంబం అభ్యుదయ భావాలతో ఎదగడానికి కారణం మా తాత గారు సులేమాన్ ఆఫ్తాబ్ అలీ. మహిళలు చదువుకోవాలని, ఆర్థికంగా ఎవరి మీదా ఆధారపడకూడదని, అప్పుడే సమాజంలో మహిళలకు గౌరవం దక్కుతుందని చెప్పేవారు. ఆయన అమ్మను అలాగే పెంచారు. ఇక పేరెంట్స్ ఉద్యోగరీత్యా దేశంలోని అనేక ప్రాంతాల్లో పెరిగాను. సెక్యులర్ వాతావరణంలో పెరగడంతో పాటు అన్ని రకాల సంస్కృతులను గౌరవించడం నేర్చుకున్నాను. ఆడపిల్ల అనే కారణంగా ఇంట్లో నాకు ఎటువంటి ఆంక్షలూ లేవు. బాడ్మింటన్ ప్లేయర్‌గా జాతీయస్థాయిలో ఆడాను కూడా. ఇరవై ఏళ్లకే స్వచ్ఛంద సంస్థతో కలిసి పని చేశాను. పెళ్లి తర్వాత భర్తతో పాటు సౌదీ అరేబియాకు వెళ్లాను. అక్కడ మంత్రిత్వశాఖలో ఉద్యోగం చేసిన భారతీయ మహిళను. కొంతకాలానికి ఇండియాకి వచ్చేశాం. ఇక్కడకు వచ్చిన తర్వాత సొంతంగా బిజినెస్ మొదలుపెట్టి దారుణమైన నష్టాలను చూశాను. ఆ తర్వాత నాకు బాగా తెలిసిన పార్యటక రంగంలో శిక్షణ, ప్లేస్‌మెంట్స్ నన్ను విజేతగా నిలిపింది. నాకు సర్వీస్ మీదున్న ఆసక్తికొద్దీ కొంత సమయం మహిళల కోసం పని చేయడం మొదలుపెట్టాను. సేవలను మరింత సమగ్రంగా చేయడం కోసం సిఐఎస్‌ఐఎమ్ నుంచి సర్టిఫికెట్ కోర్సులు చేశాను. మా తాత, నాన్నగారి పేర్లు కూడా వచ్చేటట్లు నా సేవా సంస్థకు సఫా అనే పేరు ఖాయం చేసుకున్నాను. సఫా ద్వారా 2008 నుంచి ముస్లిమ్ మహిళల ఆర్థిక సామాజిక పురోగతి కోసం పని మొదలుపెట్టాను. అప్పటినుంచి కొత్త అనుభవాలు ఎదురయ్యాయి.

**ఈ గ్రౌండ్‌లో క్రీడాకారులు పుట్టారు !** సాధారణంగా మగపిల్లలను స్వేచ్ఛగా పెరగనిస్తారు. బాలికలకు కూడా ఆడుకోవాలని ఉంటుంది. వాళ్లు ఆడుకోవడానికి నేను అండగా నిలిచాను. ఒకరోజు ఓ వ్యక్తి బైక్‌తో నేరుగా గ్రౌండ్ మధ్యకు వచ్చేసి బాలికలు ఆడుకోవడాన్ని ప్రశ్నించారు. ఫుట్‌బాల్ ప్రాక్టీస్ చేస్తున్న ఆడపిల్లల మీద మగపిల్లలు రాళ్లు రువ్వారు. జిహెచ్‌ఎమ్‌సి అధికారులతో మాట్లాడి ఈ గ్రౌండ్‌ను రోజూ రెండు గంటలపాటు బాలికల కోసం రిజర్వ్ చేయించాను. ఆ సమయంలో మగవాళ్లు గ్రౌండ్‌లో అడుగుపెట్టడానికి వీల్లేకుండా అడ్డుకోగలిగాం. ఇప్పుడు రోజూ బాలికలు పెద్ద సంఖ్యలో వచ్చి ఆడుకుంటున్నారు. ఈ గ్రౌండ్ నుంచి ఇద్దరు బాలికలు డిస్ట్రిక్ట్ ఫుట్‌బాల్ ప్లేయర్‌లుగా ఎదిగారు. నగరంలో 542 గ్రౌండ్స్ ఉన్నాయి. ప్రతి గ్రౌండ్ లోనూ బాలికల కోసం రెండు గంటలు కేటాయించి ఆటలను ప్రోత్సహించాలి. క్రీడాకారులుగా ఎదుగుతారు.కనీసం సూర్యరశ్మి తగిలేలా మెలిగితే శారీరకంగా,మానసికంగా ఉల్లాసంగా ఉంటారు. గోల్స్ ఫర్ గాల్స్ సంస్థ బాలికల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి శిక్షణనిస్తుంది. ఆ శిక్షణ కోసం పాత బస్తీ నుంచి బాలికలు వెళ్లడం గొప్ప విజయం అనే చెప్పాలి. పేదమహిళల ఆర్థిక స్వావలంబన సాధన మాత్రమే కాదు, ఒక గొప్ప సామాజిక సంస్కరణ చేయగలిగానని గర్వంగా చెప్పగలను.

**ఇంటింటికీవెళ్లాను..** మహిళలను చైతన్యవంతం చేయడానికి గడపగడపకూ వెళ్లాను. వాళ్ల ఇళ్లలో కూర్చుని బయట ప్రపంచం గురించి చెప్పాను. మహిళ ఎలా ఎదగవచ్చో వివరించాను వాళ్లతో మాట్లాడిన తరవాత నాకు తెలిసినదేమిటంటే.. మహిళలకు ఆలోచనలున్నాయి, ఆశయాలున్నాయి, ఆకాంక్షలున్నాయి. వాటన్నింటినీ మొగ్గలోనే తుంచి వేస్తున్న ఆంక్షలు కూడా ఉన్నాయి. పెద్ద గౌరవానికి భంగం కలిగించకుండా, మనోభావాలకు



విఘాతం కలగకుండా ఎదగడం నేర్పించాను. బోలా నగర్‌లో చిన్నగదిలో రెండు సెకండ్ హ్యాండ్ టైలరింగ్ మెషీన్‌లతో మొదలైన నా సర్వీస్ ఇప్పుడు స్కిల్ ట్రైనింగ్, లైవ్లీహుడ్ క్లౌడ్ కిచెన్, ధనక్‌బజార్ వంటి పదిహేను ప్రాజెక్టులకు విస్తరించింది. ఆరువందల మందికి వండగలిగిన ఇండస్ట్రియల్ కిచెన్ ఉంది. లుక్మా బ్రాండ్‌తో మా మహిళలు తయారు చేసే ఆహార ఉత్పత్తులకు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా గుర్తింపు ఉంది. ఆర్టిజానియా పేరుతో టైలరింగ్ సెంటర్‌లు నడుస్తున్నాయి. ఉద్యోగం కోసం బయటకు వెళ్లడానికి ఇష్టపడని వాతావరణం ఇంకా ఉంది. అలాంటి కొంతమంది ఇళ్లలోనే హ్యాండీక్రాఫ్ట్స్, ఇతర వస్తువులు తయారు చేసి వారానికొకసారి మేము ఏర్పాటు చేసే ధనక్ బజార్‌లో స్టాల్ పెట్టుకుని విక్రయిస్తారు. చదువుకు నోచుకోక ఇంతవరకూ పెన్ను వాడని వాళ్లు కూడా పెన్ హోల్డర్‌లు తయారు చేస్తున్నారు. వీటనిననంటినీ స్ట్రీమ్‌లైన్ చేయడం ఒక ఎత్తుయితే బాలికలను క్రీడాకారులుగా తయారు చేయడం మాత్రం కత్తిమీద సాములా మారింది.

**శిక్షణనిచ్చాను పని చూపించాను !** నేను ఎవరికీ ఏదీ ఉచితంగా ఇవ్వలేదు. పని నేర్పిస్తాను, పని చేసుకునే వెసులుబాటు కల్పిస్తాను. వాళ్లు తమ కాళ్ల మీద తాము నిలబడాలి. ఒకరు సంపాదించి, ఐదుగురు తినాలంటే ఆ ఇల్లు ఆర్థికంగా ఎదిగేది ఎప్పటికి? ఇద్దరు సంపాదిస్తుంటే.. పిల్లలకు మంచి చదువు సాధ్యమవుతుంది. అందుకే మహిళల ఆర్థిక వృద్ధి మీద దృష్టి కేంద్రీకరించాను. స్వయం ఉపాధి మార్గాల కోసం జీహెచ్‌ఎంసితో అనుసంధానమయ్యాం. స్వయం సహాయక బృందాలుగా ఏర్పడి ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుంటూ మహిళలు సాధికారత సాధిస్తున్నారు.

# తల్లిదండ్రులుగా మనమే నేర్పాలి..

**పిల్లలు ఏదైనా తప్పు చేసినప్పుడు.. చాలాసార్లు స్కూల్లో ఇదే నేర్పుతున్నారా అనేస్తుంటాం. పాఠ్యపుస్తకాలు నేర్పలేని బోలెడు విషయాలు ఉంటాయి. తల్లిదండ్రులుగా వాటిని మనమే వాళ్లకి నేర్పాలి.**

♦ డబ్బులు పొదుపు చేయాలి. లేనివారికి సాయం చేయాలి వంటివి స్కూల్లో మాటల ద్వారా నేర్చుకుంటారు.



నిజ జీవితంలో మనమే అలవాటు చేయాలి. అవసరమైన సాధన వారితో చేయించాలి. ఉదాహరణకు మార్కెట్ నుంచి చిన్న చిన్న వస్తువులు తెమ్మని చెప్పండి. అలాగే డబ్బులు దాయడం, పేదవారికి వారి చేతే సాయ మందివ్వడం లాంటివి చేయండి. ఏదీ సులువుగా రాదన్న విషయం అర్థమవుతుంది. తోటివారికి తోడ్పడాలనే గుణమూ అలవాడుతుంది.

♦. పిల్లలన్నాక గొడవలుండవా? అలాగని వారి మధ్య దూరిపోవద్దు. వీలైనంత వరకూ వారి మధ్య వివాదాలను వాళ్లే పరిష్కరించుకోనివ్వండి. వీలైతే.. ఇద్దరూ కూర్చొని మాట్లాడుకుంటే సమస్యలు ఎలా తొలగిపోతాయో వివరిస్తే చాలు. పొరపాటు అని తెలిసినా కూడా కొందరు పిల్లలు సారీ చెప్పడం నామోషీగా భావిస్తుంటారు. స్నేహంలో భేషజాలకు తావుండదని వివరించగలిగే సరి. ఈ విధమైన తర్ఫీదు చిన్నతనంలోనే వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందడానికి సాయపడతాయి.

♦ చిన్నప్పుడు వాళ్లేం చేసినా ముద్దుగానే ఉంటుంది. బెదిరించినా, కొట్టినా, తెలిసీ తెలియక తప్పుగా మాట్లాడినా మురిసిపోతుంటాం. పెద్దల ప్రోత్సాహం ఉందనిపిస్తే పిల్లలు దాన్నే కొనసాగిస్తారు. నలుగురిలోనో, స్కూల్లోనో అలా ప్రవర్తించినప్పుడు పరువు పోయినట్లుగా భావిస్తాం. దండిస్తాం.

అసలు తాము చేసిన తప్పేంటో తెలియయక సతమతమవుతుంటాయి ఆ చిన్న మనసులు. తొలిసారే వారిని సరిచేస్తే తర్వాత ఈ సమస్యలుండవు. ఎదుటివారితో మర్యాదగా ప్రవర్తించడం, నవ్వుతూ పలకరించడం ముందు పరిచయం చేస్తే వాళ్లే కొనసాగిస్తారు.

♦ సందేహాలడిగి చంపేస్తున్నారనో.. ఇల్లంతా చిందర మందర చేయకుండా ఉంటారనో.. మరాం చేస్తున్నారనో చేతిలో ఫోన్ పెట్టి ఊరుకోవద్దు. మానవ సంబంధాల విలువ తెలియదు. పైగా మెదడుపై దుష్ప్రభావం కాబట్టి, ఓపికగా చెప్పండి. లేదా పుస్తకాలు అలవాటు చేయండి. ఇంకా ఆరు బయట ఆడుకునేలా చూడండి. దీనివల్ల వారు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతారు.

# ఎండల్లో బ్యూటీ రోటిన్ జాగ్రత్తలు

**ఎండాకాలం వచ్చేసింది. కాలాన్ని బట్టి చర్మ సంరక్షణ చేస్తేనే అందంగా, ఆరోగ్యంగా కనిపించొచ్చు. ఇందుకోసం బ్యూటీ రొటీన్‌లో ఈ జాగ్రత్తలు తీసుకుని చూడండి.**

★ వేసవిలో దుమ్మూధూళీ, చెమట వంటి వాటివల్ల చర్మంపై మురికి పేరుకుపోతుంది. వీటితో చర్మగ్రంథులు మూసుకుపోయి. మొటిమలకు దారితీస్తాయి. వాటిని పోటొట్టేందుకు చెంచా కీరదోస రసంలో కాస్త నిమ్మరసం, తేనె కలిపి ముఖాన్ని రోజూ క్లెన్స్ చేయడం తప్పనిసరి. ఆపై కప్పు సెనగపిండిలో కాస్త పంచదార, పావుకప్పు నువ్వుల నూనె కలిపి ఒంటికి స్క్రబ్ చేయండి. అరగంటయ్యాక కడిగేస్తే మోము కళగా మెరిసిపోతుంది.



★ మారిన కాలానికి తగ్గట్లు చర్మ సౌందర్య ఉత్పత్తులను ఎంచుకోవాలి. ముఖ్యంగా వాటిల్లో సెరమైడ్, ఆక్వా, గ్లిజరిన్ వంటివి ఉండేలా చూసుకుంటే సరి. ★ మారిన కాలానికి తగ్గట్లు చర్మ సౌందర్య ఉత్తపత్తులను ఎంచుకోవాలి. ముఖ్యంగా వాటిల్లో సెరమైడ్, ఆక్వా, గ్లిజరిన్ వంటివి ఉండేలా చూసుకుంటే సరి. ★ ఇప్పటివరకూ సన్‌స్క్రీన్‌ని రోజూ రెండు సార్లు రాసుకుంటుంటే.. వేసవిలో మూడు నుంచి నాలుగుసార్లు రాయాలి. లేదంటే ట్యాన్, పిగ్మెంటేషన్ వంటి సమస్యలు తప్పకపోవచ్చు. ఇందుకోసం ఎస్‌పిఎఫ్ 30కి పైన ఉన్న రకాల్ని ఎంచుకోవాలి.

★ ఎండాకాలంలో జుట్టు పొడిబారి, నిర్జీవంగా కనిపిస్తుంది. దుమ్మూధూళీ చేరి చుండ్రుకీ కారణం అవుతుంది. ఇలాకాకుండా ఉండాలంటే.. రోజు విడిచి రోజు తలస్నానం తపనపూక చేయాలి. జుట్టుని పూర్తిగా ఆరనివ్వాలి. ఇందుకోసం డ్రైయ్యర్లు, కర్లర్లు, స్ట్రెయిటనర్లు వినియోగించడం వంటివి మాత్రం చేయొద్దు. వారానికి రెండు సార్లైనా మృదుత్వాన్ని, పోషణనూ అందించే మందారం-మెంతి-పెరుగు కలిపిన ప్యాక్‌ను వేస్తే సరి జుట్టు ఆరోగ్యంగా, అందంగా కనిపిస్తుంది.

# రంజాన్‌లో అరబ్ రుచులు

**.రంజాన్ అంటే చాలు హలీమ్ సందడి మొదలవుతుంది. దీంతోపాటు షీర్ ఖుర్మా, షాహి టుక్డా, కద్దూకా ఖీర్, మటన్/చికెన్ బిర్యానీ, కీమా సమోసా.. అబ్బో బోలెడు వంటకాలు నోరూరిస్తాయి. ఈ పవిత్ర మాసంలో అరబ్ ప్రాంతాల్లో చేసే వంటల్లో కొన్ని ఈ సారి మీరూ ప్రయత్నించండి.**

## మాన్సాఫ్ (జోర్డాన్ బిర్యానీ)

**కావాల్సినవి :** నెయ్యి: పొట్టు తీసిన బాద, ఫైన్ నట్స్ (సూపర్ మార్కెట్‌లో దొరుకుతాయి)-పావు కప్పు చొప్పున, ఉల్లిపాయలు-రెండు, మటన్-750 గ్రా.. గడ్డ పెరుగు-అర కప్పు మీద అయిదు పెద్ద చెంచాలు, కార్న్‌ఫ్లోర్- మూడు చెంచాలు, ఉప్పు-తగినంత, గరంమసాలా-కొద్దిగా, బిర్యానీ ఆకులు-రెండు, ధనియాల పొడి-పావు చెంచా, మొక్కజొన్న పిండి/మైదా-రెండు చెంచాలు, మిరియాల పొడి-అర చెంచా, దాల్చిన చెక్క-పెద్ద ముక్క, రోమాలీ రోటీ - ఒకటి, రైస్ పలావ్ - కప్పు.

**తయారీ :** పొయ్యి వెలిగించి పాన్ పెట్టి నెయ్యి వేసుకోవాలి. ఇది వేడయ్యాక పొట్టు తీసిన బాదం వేసి వేయించాలి. ఇందులోనే ఫైన్ నట్స్‌ను జత చేసి మరికాసేపు వేయించి మరో గిన్నెలోకి వడకట్టుకోవాలి. గింజలను చిల్లుల జాలీ నుంచి వేరే గిన్నెలోకి వేసుకోవాలి. మిగిలిన నెయ్యిని అదే పాన్‌లో పోసి పొయ్యి వెలిగించాలి. నెయ్యి కాస్త కాగిన తర్వాత ఉల్లిపాయలు వేసి వేయించాలి. మరో గిన్నెలో ఎనిమిది కప్పుల నీళ్లు పోసి, బిర్యానీ ఆకు, ధనియాల పొడి, కాస్తంత ఉప్పు వేసి మాంసాన్ని ఉడికించాలి. ఆ తర్వాత వడబోసి నీళ్లు, మాంసం ముక్కలను వేర్వేరు గిన్నెల్లోకి తీసుకోవాలి. పెద్ద గిన్నెలో అయిదారు చెంచాల పెరుగు, చెంచా /మైదా/ మొక్కజొన్న పిండి, కొద్దిగా ఉప్పు వేసి బాగా కలపాలి. ఇందులో నాలుగైదు గరిటెల మాంసం ఉడికించిన నీళ్లు పోసి మరోసారి బాగా కలియబెట్టాలి. ఉల్లిపాయలు మగ్గి, రంగు మారిన తర్వాత మటన్ ముక్కలు వేసుకోవాలి. గరం, మసాలా, మిరియాల పొడి వేసి తయారుచేసి పెట్టుకున్న పెరుగును పోసి ఓసారి బాగా కలిపి బాగా ఉడికించాలి. ఇదే సమయంలో మరోసారి ఇంకో గిన్నెలో అర కప్పు పెరుగు, తగినంత ఉప్పు, రెండు చెంచాల కార్న్‌ఫ్లోర్, చిటికెడు గరంమసాలా వేయాలి. ఇందులో రెండు గరవిటెల మాంసం ఉడికించిన నీళ్లు పోసి బాగా గిలక్కొట్టి పక్కన పెట్టుకవోఆలి. ఇప్పుడు పొయ్యి మీద కడాయి పెట్టి పెద్ద చెంచా నెయ్యి వేసి దాల్చిన చెక్క వేసి వేయించాలి. ఇందులో తయారుచేసి పెట్టుకున్న పెరుగు మిశ్రమాన్ని వేసి కలపాలి. ఆ తర్వాత మిగిలిపోయిన మాంసం ఉడికించిన నీళ్లను పోసేయాలి. ఇప్పుడు పెద్ద పళ్లెంలో రుమాలీ రోటిని పరిచి దీంట్లో మటన్ కూరలోని పెరుగును అంతటా పరుచుకునేలా పోయాలి. దానిపై రైస్ పలావ్‌ని వేసుకోవాలి. ఆపై ఉడికించిన మాంసం ముక్కలు, బాదం, ఫైన్ నట్స్‌ను వేసుకోవాలి. మరో గిన్నెలో ఉడికించిన పెరుగు మిశ్రమాన్ని తీసుకోవాలి. ఈ రెండింటి సమ్మేళనంతో జోర్డాన్ సంప్రదాయ వంట మాన్సాఫ్ రుచి అదిరిపోతంఉది. ఇది మన బిర్యానీలానే ఉంటుంది.



## చికెన్ మజ్‌బూస్

**కావాల్సినవి :** చికెన్ ముక్కలు (పెద్దవి)-రెండు, బాస్మతి బియ్యం-400 గ్రా. నూనె-నాలుగు పెద్ద చెంచాలు, నెయ్యి-రెండు పెద్ద చెంచాలు, ఉల్లిపాయలు-200 గ్రా. బాదం, కిస్‌మిస్-ముప్పావు కప్పు, టొమాటో ప్యూరీ-రెండు కప్పులు, ఆకుపచ్చ యాలకుల పొడి-చెంచా, లవంగాల పొడి-పావు చెంచా, దాల్చిన చెక్క పొడి-అరచెంచా, కమలాపండు తొక్కలు, స్లైస్‌లు-కొన్ని, పుదీనా కాడలు-రెండు, నిమ్మకాయ-ఒకటి, ఉప్పు-తగినంత.

**తయారీ :** పొయ్యి వెలిగించి కడాయి పెట్టి నూనె, నెయ్యి వేయాలి. ఇవి కాసనత వేడయ్యాక బాదం వేసి నిమిషం లేదా చకనకటి వాసన వచ్చేవరకు వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే నూనెలో కిస్‌మిస్ వేయించాలి. మిగిలిపోయిన కాస్త నూనెలో ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి. ఇవి లేత బంగారు రంగులోకి మారిన తర్వాత చికెన్ ముక్కలను వేయాలి. ఇవి కాస్త నూనెలో వేగిన తర్వాత టొమాటో ప్యూరీ వేసుకోవాలి. ఇందులో యాలకుల పొడి, లవంగం, దాల్చిన చెక్క పొడి, నాలుగైదు కమలాపండు తొక్కలు, నిమ్మకాయ అన్నీ వేయాలి. ఉప్పునూ జత చేయాలి. తీసుకునే బియ్యానికి రెండింతల నీళ్లు పోసుకోవాలి. (కప్పు రైస్‌కు రెండు కప్పుల నీళ్లు) మూత పెట్టి పదిహేను నిమిషాలు ఉడికించాలి. దాదాపు మూడొంతులు ఉడికిపోయి ఉంటుంది. మరో పొయ్యి మీద ఇంకో పాన్ పెట్టి కాస్తంత నెయ్యి వేసుకుని ఇందులో చికెన్ ముక్కలను అందులోకి మార్చుకోవాలి. అలాగే నిమ్మకాయను కూడా తీసేయాలి. ఇప్పుడీ కూరలో కడిగి నానబెట్టుకున్న బియ్యాన్నీ వేసుకోవాలి. పెద్ద మంటపై పది నిమిషాలు ఉడికించాలి. అలాగే చికెన్ ముక్కలనూ వేయిస్తూనే ఉండాలి. అన్నంలో నీళ్లన్నీ దాదాపు ఇగిరిపోయాక మూతపెట్టి చిన్నమంటపై పావుగంట మగ్గించాలి. ఇప్పుడు రైస్‌ను పళ్లెంలోకి తీసుకుని దానిపైన వేయించిన చికెన్ ముక్కలు, కమలాపండు స్లైస్‌లు, బాదం, రెసిన్స్, తాజా పుదీనా ఆకులు వేసి గార్నిష్ చేసుకుంటే సరి. అంతే రుచికరమైన అరబిక్ సంప్రదాయ పలావ్ వంటకం చికెన్ మజ్‌బూస్ రెడీ.



## హరీరా (మొరాకో సూప్)



**కావాల్సినవి :** శనగలు, మటన్ పావుకిలో చొప్పున: బాస్మతి బియ్యం, కందిపప్పు-అరకప్పు, చొప్పున, పసుపు, మిరియాల పంఒడి, జీలకర్ర పొడి-అర చెంచా చొప్పున, కొత్తిమీర-ముప్పావు కప్పు, జీలకర్ర పొడి-చెంచా, ఉప్పు, నూనె-తగినంత, టొమాటోలు-అరకిలో, పుదీనా, కొత్తిమీర తురుము-రెండు చెంచాల చొప్పున, నిమ్మకాయ సగం ముక్క ఉల్లికాడ చిన్నముక్క, గోధుమ పిండి, టొమాటో పేస్ట్-రెండు చెంచాల చొప్పున, సేమ్యా-కప్పు.

**తయారీ :** శనగలను రాత్రంతా నానబెట్టాలి. ఆ తర్వాత మరుసటి రోజు నీళ్లు పారబోసి కడిగి శుభ్రం చేయాలి. సగం గింజలను మరో గిన్నెలోకి తీసుకోవాలి. పొయ్యి వెలిగించి గిన్నె పెట్టి నూనె వేసుకుని వేడయ్యాక మటన్ వేసి వేయించాలి. ఉల్లిపాయ తరుగు జత చేసి రెండు నిమిషాలు వేయించాలి. ఇందులో శనగలు, బాస్మతి బియనయం, పప్పు వేయాలి. పసుపు, ఉప్పు, మిరియాల పొడి, కొత్తిమీర, పుదీనా వేసి కలియబెట్టాలి. రెండు లీటర్ల నీళ్లు పోసి కుక్కర్ మూత పెట్టి 20 నిమిషాలు ఉడికించాలి. గిన్నెలో, అయితే 45 నిమిషాలు ఉడికించాలి. వేరొక గిన్నెలో నీళ్లు పోసి టొమాటోలు వేసి నిమిషం ఉడికించి పై పొట్టు తీసేయాలి. ఆ తర్వాత చిన్న ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. మిక్సీలో టొమాటో, నిమ్మకాయ, ఉల్లికాడ ముక్కలు వేసి, గ్లాసు నీళ్లు పోసి బ్లెండ్ చేసుకోవాలి. దీన్ని గ్లాసులోకి తీసుకుని రెండు చెంఆచల చొప్పున గోధుమ పిండి, టొమాటో పేస్ట్ వేసి మరోసారి బ్లెండ్ చేసుకోవాలి. అంతే టొమాటో మిక్సర్ రెడీ. కుక్కర్ మూత తీసి అన్నం, పప్పు ఉడికిందీ లేనిది చూసుకోవాలి. దీంట్లో సేమ్యా వేసి ఉడికించాలి. ఈ మిశ్రమంలోనే జీలకర్ర పొడి, టొమాటో మిక్సర్ వేసి కలపాలి. ఈ వంటకానినన 15 నిమిషాలు చిక్కగా అయ్యేవరకు ఉడికిస్తే సరి. రుచికరమైన హరీరా రెడీ.

## కునాఫా (టర్కిష్ స్వీట్)

**కావల్సినవి :** బటర్-కొద్దిగా, క్రీమ్ చీజ్-కప్పు, పేనీలు-200 గ్రా. చక్కెర-కప్పు, గులాబీ నీళ్లు-రెండు చెంచాలు, మొజరెల్లా చీజ్- కప్పు.

**తయారీ :** పళ్లానికి చీజ్ రాసి పేనీలను విడదీసి అంతటా పరవాలి. ఆ తర్వాత దానిపై చినసన మూతతో గట్టిగా నొక్కాలి. కరిగించిన చీజ్‌ను వాటి మీద పోయాలి. ఆ తర్వాత మరో గినెననలో చీజ్ వేసి బాగా గిలక్కొటాలి. దీంట్లో అర చెంచా గులాబీ నీళ్లు పోసి మరోసారి బాతా కలపాలి. దీనినన పేనీల మీద సమంగా పరవాలి. ఆపైన మొజరెల్లా చీజ్ వేసి పరవాలి. దాని మీద నుంచి పేనీ వేయాలి. మరోసారి బటర్ పోసి మూతతో అదమాలి. ఇప్పుడీ మూతను అవెన్‌లో పెట్టి 30 నుంచి 35 నిమిషాలు 180 డిగ్రీ సెల్సియస్‌ల వద్ద బేక్ చేయాలి. పొయ్యి మీద గిన్నె పెట్టి కప్పు చక్కెర వేసి అర కప్పు నీళ్లు పోసి తీగ పాకం తయారు చేసుకోవాలి. అవెన్‌లో నుంచి తీసిన ప్లేట్‌ను మరో మూతతో కప్పి తిరగేయకాలి. దీనిపై షుగర్ సిరప్‌ను పోయాలి. ఎండిన గులాబీ రేకలు, నాబెట్టిన పిస్తాతో గార్నిష్ చేసుకుంటేరి సరి. యమ్మీ యమ్మీ టేస్టీ కునాఫా రెడీ.



# తియ్యటి తేనె.. రుచీ, బలం !

పరగడుపున గ్లాసు నీళ్లలో చెంచా తేనె వేసుకుని తాగితే చాలా మంచిదం టారు. ఇంతకూ తేనెలో ఉన్న సుగుణాలేంటో చూద్దాం.

కాయల్షియం, మెగ్నీసియం, మాంగనీస్, భాస్వరం, పొటాసియం, సొడియం, రిబోఫ్లేవిన్, కాపర్, జింగ్, పీచు, ఫ్రక్టోజ్, గ్లూకోజ్, ప్రొటీన్లతో ఇది మంచి పోషకాహారం. తేనె చెడు కొలెస్ట్రాల్‌ను నిరోధిస్తుంది. జీర్ణప్రనరకియను మెరుగు పరుస్తుంది. డయేరియా, అల్సర్లు, శ్వాస ఇబ్బందుల నుత తగ్గిస్తుంది. రక్తపోటు, గుండెజబ్బులు, క్యాన్సర్లను నిరోధి స్తుంది. కంటిచూపును, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచడంలోనూ తోడ్పడుతుంది. వెంటనే శక్తి చేకూరేలా చేస్తుంది.

# సమ్‌థింగ్ ఈజ్ ముంబై ఇండియన్స్ ఫిషి



## కెప్టెన్సీ మార్పుతో జట్టు రెండు గ్రూప్‌లు

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అత్యంత విజయ వంతమైన జట్లలో ముంబాయి ఇండియన్స్ ఒకటి. పేరు ప్రఖ్యాతలు, ఫ్యాన్ బేస్, జట్టు విలువ పరంగా ఎటువంటి ఢోకా లేదు. మిగిలిన ఫ్రాంచైజీల కంటే ముందే ఐదు ట్రోఫీలు నెగ్గిన టీమ్‌గా మంచి గుర్తింపు ఉంది. అయితే ఇదంతా నిన్నటి వరకూ. కెప్టెన్సీ మార్పుతో ఇప్పుడు ఆ జట్టును మునిగిపోయే నావలా మార్చేసింది. అభిమానుల మద్దతు లేదు, ముఖ్యంగా జట్టులోని ఆటగాళ్ల మధ్య అసలే సఖ్యత, సమన్వయం లేదు. రెండు వర్గాలుగా విడిపోయిన ఆటగాళ్లతో ఇప్పుడు ముంబాయి ఇండియన్స్‌లో సమథింగ్ ఈజ్ ఫిషి అన్నట్లు తయారైంది. ముంబాయి ఇండియన్స్‌లో కెప్టెన్సీ మార్పు జట్టును రెండు గ్రూపులోగా విభజించినట్లయింది. తమ జట్టుకు 5 ట్రోఫీలను అందించిన మేటి సారథి రోహిత్ శర్మను ఈ సీజనుకు ముందు తప్పించి గుజరాత్ టైటాన్స్ నుండి అరువు తెచ్చుకున్న హార్ధిక్ పాండ్యను కెప్టెన్‌గా నియమించడంపై రెండు నెలల నుంచే అసహనం నెలకొంది. ముంబాయి కెప్టెన్‌గా ఊహించుకోవడానికి ఇష్టపడని ఆ జట్టు అభిమానులు ఎంఐ ఆడుతున్న మ్యాచ్‌లలో బహిరంగంగానే అతడిని హేళనచేస్తూ ఆగ్రహ జ్వాలలు వెళ్ల గక్కుతున్నారు. దీనికి కొనసాగింపుగా ముంబై డ్రెస్సింగ్ రూమ్‌లో టీమ్ రోహిత్ వర్సెస్ టీమ్ హార్ధిక్‌గా ఆటగాళ్లు విడిపోయినట్లు పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. కాగా మైదానంలో హార్ధిక్ తీసుకుంటున్న నిర్ణయాలు వివాదాస్పదమవుతున్నాయి.

స్టార్ పేసర్ బూమ్రాను పక్కనపెట్టి 3 లేదా 4 ఓవర్లో బౌలింగ్‌కు దించడం, సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో అసలు అనుభవం లేని దక్షిణాఫ్రికా పేసర్ క్వెనా మపాకాకు ఓపెనింగ్ ఓవర్ ఇవ్వడం, హైదరాబాద్ బ్యాటర్లు ఎడాపెడా పరుగులు రాబడుతున్నా కొయెట్జీతో వరుస ఓవర్లు వేయించడం వంటి నిర్ణయాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు ఎంఐ సారథి మైదానంలో వ్యవహరిస్తున్న తీరు కూడా చర్చనీయాంశమవుతోంది. రోహిత్‌ను బౌండరీ లైన్ వద్దకు ఫీల్డింగ్‌కు పంపడాన్ని ముంబాయి అభిమానులైతే అసలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇక హార్ధిక్ సారథ్యంపైఇదివరకే బూమ్రా, సూర్యకుమార్ యాదవ్ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు డ్రెస్సింగ్ రూమ్‌లోనూ బూమ్రా, తిలక్ వర్మ, ఆకాశ్ మధ్వాల్ వంటి పాత ముంబై ప్లేయర్లు ఒక వర్గంగా ఉండగా, రోహిత్‌కు విధేయుడిగా ఉన్న ఇషాన్ కిషన్ ఇప్పుడు పాండ్య గ్రూప్‌లో చేరినట్లు చర్చ జరుగుతోంది. హార్ధిక్ తన సొంత జట్టును నిర్మించుకునేందుకు గత సీజన్‌లో ఆడిన కీలక ప్లేయర్లను వదిలేసినట్లూ వార్తలు వస్తున్నాయి. కాగా కెప్టెన్సీ మార్పుపై రోహిత్ శర్మ ఇంత వరకూ బహిరంగంగా స్పందించక పోయినా, అతడు అసంతృప్తితోనే ఉన్నట్లు బహిరంగంగా వినిపిస్తోంది. హిట్ మ్యాన్ ముంబై క్యాంప్‌లో చేరగానే హార్ధిక్ వెళ్లి హగ్ చేసుకున్న ఫొటోలను ముంబై షేర్ చేసి అంతా బాగానే ఉంది అన్నట్లు చూపించే ప్రయత్నం చేయాలని చూసినా, ఇద్దరి మధ్య టీవీలలో సంభాషణలను చూస్తున్న వారికి అర్థమవక మానదు. ఇది ఇలాగే కొనసాగితే ముంబాయి ఇండియన్స్‌కు మరో సీజన్‌లోనూ నిరాశ తప్పదని క్రికెట్ ప్రముఖులు విశ్లేషిస్తున్నారు.



## జట్టును వదలి ఇంటికెళ్లిపోయిన హార్ధిక్

**న్యూఢిల్లీ:** ముంబాయి ఇండియన్స్ కెప్టెన్ హార్ధిక్ పాండ్య ప్రస్తుతం పెద్ద ఎత్తున విమర్శలను ఎదుర్కొంటున్నాయి. ఓ వైపు కెప్టెన్సీలోను, మరోవైపు ప్లేయర్‌గాను ఫెయిల్యూర్ అవుతూ తీవ్ర ఒత్తిడిలో పాండ్య సతమతమవుతున్నాడు. దీనికి తోడు వ్యక్తిగతంగా ఈ ముంబాయి ఇండియన్స్ కెప్టెన్ ఆటిట్యూడ్ ఎవరికీ నచ్చడం లేద. ఎన్నో అంచనాల మధ్య ముంబాయి జట్టులోకి రాయల్‌గా అడుగుపెట్టిన పాండ్యకు ప్రస్తుతం కష్టకాలం ఎదురైంది. ఇప్పటి వరకూ ఆడిన తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ ముంబాయి ఇండియన్స్ జట్టు పరాజయం పాలైంది. ఈ మ్యాచ్ తర్వాత జరిగే మ్యాచ్‌కు మూడు, నాలుగు రోజుల పాటు విరామం రావడంతో హార్ధిక్ ఒక కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఈ సమయంలోనే సన్ రైజర్స్‌తో ఓటమి చెందిన తర్వాత ముంబాయి జట్టు సొంత గడ్డపై అడుగు పెట్టింది. అయితే హార్ధిక్ విమానాశ్రయంలో దిగిన వెంటనే జట్టును వదలిపెట్టి ముంబైలోని తన ఇంటికి వెళ్లిపోవడం తాజాగా చర్చనీయాంశమైంది. ఆటకు నాలుగు రోజుల విరామం వచ్చిన సమయంలో ఆ సెలవులను ఎప్పుడూ జట్టుతో కలిసి గడిపే పాండ్య ఈ సారి జట్టును పక్కన పెట్టి తన కుటుంబంతో గడపాలని నిర్ణయం తీసుకున్నాడు. దీంతో హార్ధిక్ విమానం దిగిన వెంటనే జట్టు సభ్యులను వదలిపెట్టి కారులో తన ఇంటికి వెళ్లిపోయారు. కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 తొలి మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్ధిక్ పాండ్య సారథ్యంలోని ముంబాయి ఇండియన్స్ జట్టు ఓడిపోయింది. ఆ తర్వాత మ్యాచ్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్‌పై 31 పరుగుల తేడాతో ఘోరంగా పరాజయం పాలైంది. ఇక తాజాగా ముంబాయి ఇండియన్స్ తన తదుపరి మ్యాచ్ ఏప్రిల్ 1వ తేదీన రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది. సొంత గడ్డపై వాంఖడేలో ఈ మ్యాచ్ జరగనుంది. మరి హార్ధిక్ పాండ్య ముంబాయి జట్టును విజయాల బాట పట్టిస్తారా లేదా అనేది పెద్ద ప్రశ్నగా తయారయింది.

# లక్ష్యసేన్‌కు పారిస్ బెర్త్ ఖరారు

## 20 ఏళ్ల తర్వాత ఒలింపిక్స్‌లో ఇద్దరు ప్లేయర్లు



**న్యూఢిల్లీ:** ఇండియా యంగ్ షట్లర్ లక్ష్యసేన్ పారిస్ ఒలింపిక్స్ బెర్త్‌ను ఖరారు చేసుకున్నాడు. బాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (బీడబ్ల్యూఎఫ్) ర్యాంకింగ్స్‌లో ఇండియా నుండి హెచ్ ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్ వరుసగా 9, 13వ ర్యాంక్‌ల్లో కొనసాగుతున్నారు. ర్యాంకింగ్స్ ప్రకారం టాప్-16లో ఉన్న ప్లేయర్లకు ఒలింపిక్స్‌లో పోటీపడే అవకాశం దక్కుతుంది. దీంతో ఇండియా నుండి మెన్స్ సింగిల్స్‌లో ప్రణయ్, లక్ష్యసేన్ బరిలోకి దిగనున్నారు. ఇదే జరిగితే 20 ఏళ్ల తర్వాత మళ్లీ ఇండియా నుండి ఇద్దరు ప్లేయర్లు మెన్స్ సింగిల్స్‌లో బరిలో ఉంటారు. 2004 ఏథెన్స్ ఒలింపిక్స్‌లో అభిమన్ శ్యామ్ గుప్తా, నిఖిల్ నెట్కర్ ఒలింపిక్స్‌లో ఆడారు. ఫ్రెంచ్ ఓపెన్, ఆల్ ఇంగ్లండ్‌లో సెమీస్‌కు చేరుకోవడం ద్వారా లక్ష్యసేన్ తన ర్యాంక్‌ను గణనీయంగా మెరుగుపర్చుకున్నాడు. ఇక విమెన్స్ సింగిల్స్‌లో పివి సింధు, మెన్స్ డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్ రెండోసారి మెగా ఈవెంట్‌లో బరిలోకి దిగనున్నారు.



## లక్నో జట్టులోకి స్టార్ బౌలర్ మ్యాట్ హెన్రీ

**న్యూఢిల్లీ:** పంజాబ్ కింగ్స్‌తో ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌కు ముందు లక్నో సూపర్ జెయింట్స్ కీలక ప్రకటన చేసింది. డేవిడ్ విల్లే స్థానాన్ని న్యూజిలాండ్ సీమర్ మ్యాట్ హెన్రీతో భర్తీ చేయనున్నట్లు శనివారం ప్రకటించింది. కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 వేలంలో ఇంగ్లండ్ ఆల్ రౌండర్ డేవిడ్ విల్లేను లక్నో సూపర్ జెయింట్స్ 2 కోట్ల రూపాయల ధరకు కొనుగోలు చేసింది. అయితే వ్యక్తిగత కారణాల దృష్ట్యా డేవిడ్ విల్లే ఇండియన్ ప్రీమియర్ లీగ్ తాజా ఎడిషన్ మొత్తాన్ని దూరమయ్యాడు. ఈ నేపథ్యంలో లక్నో సూపర్ జెయింట్స్ న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ మ్యాట్ హెన్రీని జట్టులోకి తీసుకువచ్చింది. లక్నో సూపర్ జెయింట్స్ 1.25 కోట్ల రూపాయల కనీస ధరకు అతడిని సొంతం చేసుకుంది. కాగా న్యూజిలాండ్ తరపున 2014లో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన మ్యాచ్ హెన్రీ ఇప్పటి వరకూ 25 టెస్టులు, 82 వన్డేలు, 17 టీ 20లు ఆడి, ఆయా ఫార్మాట్లలో 95, 141, 20 వికెట్లు తీశాడు. 32 ఏళ్ల హెన్రీ రైటార్మ్ ఫాస్ట్ బౌలర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు.

## స్పెయిన్ మాస్టర్స్ టోర్నీలో పివి సింధు ఓటమి


### తట్టుకోలేక నేలకొసి కొట్టిన రాకెట్



**న్యూఢిల్లీ:** మాడ్‌రిడ్ స్పెయిన్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో క్వార్టర్స్ మ్యాచ్‌లో పివి సింధు ఓటమిపాలైంది. థాయిలాండ్‌కు చెందిన సుపనిద కేటితాంగ్ చేతిలో సింధు పరాజయం చవి చూసింది. ఆరో సీడ్ సుపనిద కేటితాంగ్ 24-26, 21-17, 22-20 స్కోరుతో పివి సింధుపై విజయం సాధించింది. తొలి గేమ్ 4-8 స్కోర్ తేడాతో కైవసం చేసుకుంది. టోర్నీ నుండి స్పెయిన్ క్రీడాకారిణి కరోలినా మారిన్ తప్పుకోవడంతో పివి సింధు టోర్నీ ఫెవరేట్‌గా నిలిచారు. ఆ ఓటమిని తట్టుకోలేక సింధు గేమ్ ముగిశాక తన చేతుల్లో ఉన్న రాకెట్‌ను నేలకేసి కొట్టింది. అయితే ఈ ఘటనను నిర్వాహకులు సీరియస్‌గా తీసుకున్నారు. ప్రవర్తిన సరిగా లేని కారణంగా సింధుకు ఎల్లో కార్డు జారీ చేశారు. చైర్ అంపైర్ ఆ కార్డును జారీ చేశాడు. టోర్నీల్లో ఆడే సమయంలో ఓటమి, విజయం తదితర సమయాల్లో మార్గదర్శకాలను అమలు చేయాల్సి ఉండగా, దాన్ని ఉల్లంఘించినందుకు గాను ప్రవర్తన సరిగా లేని షట్లర్లకు ఇచ్చే ఎల్లో కార్డును సింధుకు జారీ చేశారు.

# టిసిఎస్‌పై యుఎస్ ఉద్యోగుల తీవ్ర ఆరోపణలు

**వాషింగ్టన్, మార్చి 30:** ప్రముఖ ఐటి కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) కంపెనీపై అమెరికన్ ఉద్యోగులు సంచలన ఆరోపణలుచేశారు. ఖర్చు తగ్గించుకోవడానికి టిసిఎస్ అనైతిక చర్యలకు పాల్పడుతోందని, అమెరికన్ చట్టాలను అతిక్రమిస్తోందని ఆరోపించారు. తమను తొలగించి, తమ స్థానంలో ఇండియా నుంచి టెకీలను నియమించుకుంటోందని విమర్శించారు. హెచ్1బి వీసా ద్వారా తాత్కాలికంగా నియామకాలు చేపడుతోందని మండిపడ్డారు. అమెరికాలో ఈ కంపెనీ ఉద్యోగులు మొత్తం 22 మంది ఇవే ఆరోపణలు చేశారు. తమతో పోలిస్తే హెచ్1బి ద్వారా పిలిపించుకునే ఉద్యోగులు తక్కువ వేతనానికే పని చేస్తారనే దురాశతో కంపెనీ ఈ అనైతిక చర్యకు పాల్పడుతోందని అమెరికన్లు మండిపడుతున్నారు. ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు షార్ట్ నోటీస్ అందించి తమను ఇంటికి పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఈక్వల్ ఎంప్లాయ్‌మెంట్ ఆపర్చునిటీ కమిషన్ (ఇఇఒసి) వద్ద టిసిఎస్‌పై ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. దేశంలోని దాదాపు పన్నెండు రాష్ట్రాల్లో టిసిఎస్‌కు పనిచేస్తున్న ఉన్నత విద్యావంతులను, సీనియర్ ఉద్యోగులను ఇంటికి పంపించిందని ఆరోపించారు. ఇండియా నుంచి ఉద్యోగులను పిలిపించుకోవడంతోపాటు అమెరికాలోనే ఉంటున్న ఇతర హెచ్1బి వీసాహోల్డర్లనూ నియమించుకుంటోందని చెప్పారు. కాగా ఈ ఆరోపణలపై టిసిఎస్ కంపెనీ వివరణ ఇచ్చింది. టిసిఎస్ ఎన్నటికీ అనైతిక చర్యలకు పాల్పడదని, సమాన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని ఒప్రకటనలో తెలిపింది. కంపెనీ చరిత్రను పరిశీలిస్తే ఎవరికైనాసరే ఈ విషయం అర్థమవుతుందని పేర్కొంది.



## ఇన్వెస్టర్లకు లాభాలు పంచిన 'హీరో'

**ముంబై, మార్చి 30:** మన దేశంలో టాప్ ద్విచక్ర వాహనాలతయారీదారుల్లో హీరో మోటోకార్ప్ ఒకటి. ఈ సంస్థ షేర్లు పెట్టుబడిదారులకు ఊహించని రాబడిని అందించింది. యేడాది కాలంలో పైపైకి ఎగబాకి ఏకంగా 103 శాతం రాబడిని ఇచ్చింది. ఇప్పటికే గణనీయమైన లాభాలు పొందినప్పటికీ హీరో మోటోకార్ప్ స్టాక్‌లో వృద్ధికి ఇంకా గణనీయమైన సంభావ్యత ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. 2025 ఆర్థిక సంవత్సరానికి ద్విచక్ర వాహన పరిశ్రమలో రెండంకెల ఆదాయ వృద్ధిని అంచనా వేస్తోంది. ఈ ధోరణి నుంచి కంపెనీ గణనీయంగా ప్రయోజనం పొందుతుందని భావిస్తున్నారు. స్టాక్ అసాధారణ పనితీరును ప్రతిబింబిస్తూ, హీరోమోటోకార్ప్ పెట్టుబడిదారులకు గణనీయమైన రాబడిని అందించిందని స్పష్టంగా తెలుస్తుంది. స్టాక్ ధర మార్చి 27, 2023న రూ.2,308.60 నుంచి ప్రస్తుతం 4,698.15కి పెరగడంతో, పెట్టుబడిదారులు కేవలం ఒక సంవత్సరంతోనే తమ డబ్బును దాదాపు రెట్టింపు చేసుకున్నారు. ఇటీవలి నెలల్లో, హీరో కంపెనీ షేర్లు స్థిరంగా రాణిస్తున్నాయి. గత నెలలోనే నాలుగున్నర శాతం పెరుగుదలను నమోదు చేశాయి. గత ఆరు నెలల్లో 58శాతం పెరుగుదలను నమోదు చేసింది. 2024లో ఇప్పటి వరకు ఈ స్టాక్ పెట్టుబడి దారులకు ప్రశంసనీయమైన 14శాతం రాబడిని అందించింది. బిఎస్‌ఇ డేటాప్రకారం హీరో మోటో కార్ప్ ప్రమోటర్లు 34.76 శాతం వాటాను కలిగి ఉండగా, మిగిలిన 65.24శాతం ప్రజల సొంతం. బిఎస్‌ఇలో మార్కెట్ కేపిటలైజేషన్ రూ.93,600 కోట్లకు మించి ఉండడంతో స్టాక్ యేడాది గరిష్టస్థాయి రూ.4,979.95వద్దకు ఫిబ్రవరి 12, 2024న చేరుకుంది. ముఖ్యంగా బ్రోకరేజ్ సంస్థ షేర్‌ఖాన్, కంపెనీ సానుకూల దృక్పథాన్ని నొక్కి చెబుతూ స్టాక్‌పై 'బై' రేటింగ్‌ను పునుద్ఘాటించింది. హీరోమోటోకార్ప్ మేనేజ్‌మెంట్



## పిఎఫ్ ఖాతాదారులకు ఇ-కెవైసి తప్పనిసరి

**ముంబై, మార్చి 30:** ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ దేశవ్యాప్తంగా కోట్లాది ఖాతా దారులను కలిగి ఉంది. మీరు కూడా ఇపిఎఫ్ఒలో ఖాతా ఖాతాదారులతే ఈ వార్త మీకు ఉపయోగకరంగా ఉంటుంది. ఇపిఎఫ్ఒ చందాదారులకు ఇ-కెవైసిని తప్పనిసరి చేసింది. దీంతో పాటు కెవైసి ఇపిఎఫ్ఒకి సంబంధించిన క్లెయిమ్‌లు, సెటిల్‌మెంట్ కేసులను కూడా వేగవంతం చేస్తుంది. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కోట్లాది మంది ఖాతాదారులకు ఇంటి వద్ద కూర్చొని ఇ-కెవైసి చేసే సౌకర్యాన్ని అందిస్తుంది. కొన్ని సులభమైన దశలను అనుసరించడం ద్వారా మీరు కెవైసి ప్రక్రియను సులభంగా పూర్తి చేయవచ్చు. దీని కోసం ఆధార్ కార్డు, పాన్‌కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటరు గుర్తింపు కార్డు, రేషన్‌కార్డు పత్రాలు అవసరం. కెవైసిని అప్‌డేట్ చేయడానికి ముందుగా ఇపిఎఫ్ఒ అధికారిక వెబ్‌సైట్‌కు వెళ్లాలి. తర్వాత సర్వీస్ ట్యాబ్‌పై చేసి, ఫర్ ఎంప్లాయీస్ సెక్షన్‌పై క్లిక్ చేయాలి. తర్వాత మీ యుఎఎన్ మెంబర్ పోర్టల్‌పై క్లిక్ చేయాలి. దీని తర్వాత మీరు యుఎఎన్ నంబరు, పాస్‌వర్డ్‌ను నమోదు చేయాలి. తర్వాత హోమ్ పేజీలో నిర్వహించు ఎంపికను ఎంచుకోవాలి. తర్వాత మీరు కెవైసి ఎంపికను ఎంచుకునే అనేక ఎంపికలు కనిపిస్తాయి. దీని తర్వాత మీ ముందు ఒక పేజీ ఓపెన్ అవుతుంది. అందులో ఇచ్చిన పత్రాలను ఎంచుకోవాలి. పాన్, ఆధార్, సమాచారాన్ని నమోదు చేయడం తప్పనిసరి. వివరాలను పూరించిన తర్వాత అన్నివివరాలను తనిఖీ చేయాలి. దీని తర్వాత అప్లై బటన్‌పై క్లిక్ చేయాలి.



## హెచ్‌డిఎఫ్‌సి హోమ్ లోన్ వడ్డీరేట్ల పెంపు

**ముంబై, మార్చి 30:** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కస్టమర్లకు పెద్దషాక్ ఇచ్చింది. ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రెపో-లింక్డ్ హోమ్‌లోన్ వడ్డీరేట్లను 10-15బేసిస్ పాయింట్లు పెంచింది. ఈ పెంపుతో వడ్డీరేటు 8.70 శాతం నుంచి 9.8శాతానికి చేరుకుంది. జులై1, 2023న హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి విలీనం కారణంగా గృహ రుణ రేటులో మార్పు జరిగింది. ఇకపై రిటైల్ ప్రైమ్ లెండింగ్ రేట్‌కి లింక్ చేయబడదని బ్యాంకు తన వెబ్‌సైట్‌లో స్పష్టం చేసింది. కొత్త రెపో లింక్డ్ వడ్డీరేటు కొత్త కస్టమర్లకు వర్తిస్తుందని బ్యాంకు స్పష్టం చేసింది. అయితే పాత కస్టమర్లు ఆర్‌పిఎల్‌ఆర్‌తో కొనసాగవచ్చని తెలుస్తోంది. రిజర్వ్ బ్యాంకు ఆరుగురు సభ్యుల ద్రవ్య విధాన కమిటీ సమావేశం ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 5 వరకు జరగనున్న తరుణంలో వడ్డీరేట్ల పెంపు ప్రకటనను బ్యాంకు వెల్లడించింది. ఇది 2024-25 కొత్త ఆర్థిక సంవత్సరంలో మొదటి సమావేశం కావడంతో చాలా మంది వడ్డీరేట్ల తగ్గింపు ప్రకటన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దేశంలో మరో ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం అయిన ఐసిఐసిఐ బ్యాంకు ప్రస్తుత గృహ రుణ వడ్డీరేట్లు 9శాతం నుంచి 10.05శాతం మధ్య ఉన్నాయి. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా గృహరుణ రేట్లు 9.15శాతం నుంచి గరిష్టంగా 10.05 శాతం వరకు ఉన్నాయి. అలాగే యాక్సిస్ బ్యాంకు తన కస్టమర్లకు 8.75 నుంచి 9.65శాతం వరకు గృహ రుణాలపై తక్కువ వడ్డీ రేట్లను అందిస్తోంది. కోటాక్ మహీంద్రా బ్యాంకు హోమ్ లోన్ ప్రారంభ వడ్డీరేటు 8.70శాతంగా కొనసాగుతున్నాయి. 2024-25 కొత్త ఆర్థిక సంవత్సరానికి ద్రవ్య విధాన కమిటీ ద్వైమాసిక సమావేశాల షెడ్యూల్‌ను రిజర్వ్ బ్యాంకు ప్రకటించింది. తొలి సమావేశం ఏప్రిల్ 3 నుంచి 5 వరకు జరగనుంది. తదుపరి సమావేశం జూన్ 5న ప్రారంభం కాగా ద్రవ్య సమీక్ష జూన్ 7న ప్రకటించబడుతుంది. తదుపరి ఆగస్టు 6 నుంచి 8 వరకు, అక్టోబరు 7 నుంచి 9 వరకు, డిసెంబర్ 4 నుంచి 6వరకు చివరి సమావేశం ఫిబ్రవరిలో జరుగుతుంది. ఇది ఫిబ్రవరి 5 నుంచి 7 వరకు జరుగుతుంది.



# వాణిజ్యం

## గోధుమ నిల్వలపై నివేదికివ్వండి: కేంద్రం

**న్యూఢిల్లీ, మార్చి 30:** చైనా తర్వాత ప్రపంచంలో రెండవ అతిపెద్ద గోధుమ వినియోగదారు అయిన భారత్ దేశీయంగా గోధుమ నిల్వలను పెంచడానికి, అలాగే ధరలు అందుబాటులో ఉండేలా చూడడానికి కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని వ్యాపారులు, ప్రధాన రిటైలర్లు, ఫుడ్ ప్రాసెసర్‌లు ప్రతి శుక్రవారం తమ వద్ద ఉన్నటువంటి గోధుమ నిల్వల డేటాను అందించాలని ప్రభుత్వం పేర్కొంది. గత రెండు సంవత్సరాలుగా గరిష్ట ఉష్ణోగ్రతల కారణంగా గోధుమ ఉత్పత్తి తగ్గింది. ఈ నేపథ్యంలో స్థానికంగా గోధుమ సరఫరాను పెంచడానికి వ్యాపారులు తమ వద్ద ఎంత మేరకు గోధుమలు నిల్వ ఉంచవచ్చో ప్రభుత్వం పరిమితిని విధించింది. అయితే ఈ పరిమితి మార్చి 31తో ముగిస్తుంది. ఆ తర్వాత వ్యాపారులు తమ గోధుమ నిల్వలను తప్పనిసరిగా ప్రకటించాలని ప్రభుత్వం ఇక ప్రకటనలో తెలిపింది. ఈ చర్యల వల్ల దేశంలో గోధుమల నిల్వలు ఎంత వరకు ఉన్నాయనే విషయంలో స్పష్టత వస్తుంది. ఈ యేడాది గోధుమల సేకరణ పెంచాలని ప్రభుత్వం చూస్తోంది. ప్రైవేట్ కొనుగోళ్లను పర్యవేక్షించడంతో పాటు అవసరమైతే, సేకరణను సులభతరం చేయడానికి ప్రభుత్వం స్టాక్ పరిమితిని మళ్లీ విధించే అవకాశం ఉందని సమాచారం. ఈ నెల ప్రారంభంలో ప్రభుత్వ గోదాముల్లో ఉన్న గోధుమ నిల్వలు 9.7మిలియన్ మెట్రిక్ టన్నులకు తగ్గాయి. 2023లో ప్రభుత్వం స్థానిక రైతుల నుంచి 34.15 మిలియన్ టన్నుల గోధుమలు కొనుగోలు చేయాలనిలక్ష్యంగా పెట్టుకోగా, 26.2 మిలియన్ టన్నులు కొనుగోలు చేసింది.



## ఏప్రిల్ 1 నుంచి పెరగనున్న ఔషధాల ధరలు..

**న్యూఢిల్లీ, మార్చి 30:** ఏప్రిల్ 1 నుంచి అవసరమైన ఔషధాల ధరలు స్వల్పంగా పెరుగుతాయని నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పిపిఎ) పేర్కొంది. ఇందులో యాంటీబయాటిక్స్, పెయిన్ కిల్లర్స్ మందులు ఉండనున్నాయి. పారాసెటమాల్, అజిత్రోమైసిన్, విటమిన్లు, మినరల్స్, కొవిడ్-19ని ఎదుర్కోవడానికి కొన్ని మందులు, స్టెరాయిడ్స్ జాబితాలో ఉన్నాయి. ఇన్ఫెక్టివ్‌లతో సహా అవసరమైన మందుల ధరలు స్వల్పంగా పెరగనున్నాయి. టోకు ధరల సూచీలో వార్షిక మార్పుకు అనుగుణంగా నేషనల్ లిస్ట్ ఆఫ్ ఎసెన్షియల్ మెడిసిన్స్ (ఎన్‌ఎల్‌ఇఎం) కింద ఔషధాల కోసం 0.0055 శాతం మార్పు ఉంటుందని ఎన్‌పిపిఎ ప్రకటించింది. 'ఆర్థిక సలహాదారు కార్యాలయం, పరిశ్రమల శాఖ, వాణిజ్య, పరిశ్రమల అంతర్గత వాణిజ్య మంత్రిత్వ శాఖ అందించిన డబ్ల్యూపిఐ డేటా ఆధారంగా 2023 కేలండర్ ఇయర్‌లో సంబంధితకాలంలో 0.00551శాతంగా ఉంటుంది' అని ఎన్పీపీఏ తెలిపింది. ఔషధాల ధరలను గతేడాది 12శాతం, 2022లో 10శాతం పెంచిన తర్వాత ఈధరలు పెరిగాయి. కొత్త ధరల జాబితాలోని 800 కంటే ఎక్కువ ఔషధాలను కవర్‌చేస్తాయి. ఫార్మా పరిశ్రమను ఉత్సాహపరిచేందుకు ఇది ఏమీ లేదని పరిశ్రమలోని ఒక వ్యక్తి అన్నారు. ప్రత్యేకించి 2023, 2022లో ధరలు 12శాతం, 10శాతం చొప్పున రెండు భారీ పెంపుదలలు జరిగాయి. అయితే ఒక ఎన్‌జిఒతో అనుబంధించబడిన ఎగ్జిక్యూటివ్ మాట్లాడుతూ, ఇది ఫార్మా పరిశ్రమకు కలిసొచ్చే అంశమని పేర్కొన్నారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.